RNI No.: TELTEL2015/62825

# తెలంగాణ సేన

TELANGANA SENA TELUGU DAILY

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో

తెలంగాణ సేన దినపత్రికలో పనిచేయుటకు

విలేకరులు కావలెను

జిల్లా రిపోర్టర్ లు, నియోజకవర్గ రిపోర్టర్ లు, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ లు కావలెను.

9959236324 9951247932

PUBLISHED FROM : HYDERABAD | సంపుటి : 10 సంచిక : 316 బుధవారం 18 - 06 - 2025 ఎడిటర్ : బొమ్మరబోయిన వెంకన్న ముదిరాజ్ అసోసియేట్ ఎడిటర్ : కే రాజేంద్ర ప్రసాద్ పేజీలు : 08 వెల : 2 రూ/-

## రైతులకు జమవుతున్న రైతు భరోసా నిధులు




- మూడు ఎకరాల్లోపు వ్యవసాయ భూమి ఉన్న రైతులకు వారి ఖాతాల్లో నిధులు జమ
- ఇప్పటికే 44.25 లక్షల మంది రైతులకు రూ.2,349 కోట్లు జమ
- అర్హులైన రైతులకు నిధులుజమ చేయాలని ప్రణాళిక

## బనకచర్ల ప్రాజెక్టుపై ఎంపీలతో సమావేశం

- ముఖ్య అతిథిగా సీఎం రేవంత్‌రెడ్డి
- ప్రాజెక్టు కార్యాచరణ కోసం ఎంపీలు సలహాలు, సూచనలు తీసుకోవాలని నిర్ణయం
- గౌరవ అతిథులుగా రాష్ట్రానికి చెందిన కేంద్రమంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్‌లను ఆహ్వానించినట్లు పేర్కొన్నారు



గోదావరి- బనకచర్ల ప్రాజెక్టు విషయంలో తదుపరి అనుసరించాల్సిన కార్యాచరణ కోసం ఎంపీలతో రాష్ట్ర ప్రభుత్వం సమావేశం ఏర్పాటు చేసింది. సచివాలయంలో సమావేశం నిర్వహించనున్నట్లు నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా సీఎం రేవంత్ రెడ్డి హాజరవుతారని తెలిపారు. అలాగే రాష్ట్రానికి చెందిన కేంద్రమంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్‌ను గౌరవ అతిథులుగా ఆహ్వానించినట్లు పేర్కొన్నారు. కాంగ్రెస్‌తో పాటు బీజేపీ, బీజేపీ, మజ్లిస్ పార్టీలకు చెందిన లోక్‌సభ, రాజ్యసభ ఎంపీలకు లేఖలు రాయడంతోపాటు స్వయంగా ఫోన్ చేసిన ఆహ్వానించామని తెలిపారు.ట్రైబ్యునల్, చట్టాలకు విరుద్ధంగా ఏపీ ప్రభుత్వం చేపట్టిన గోదావరి- బనకచర్ల ప్రాజెక్టుపై కేంద్ర ప్రభుత్వానికి అభ్యంతరాలు ముఖ్యమంత్రి రేవంత్?రెడ్డి, తను లేఖలు రాసి వారికి తెలియజేశామని చెప్పారు. జలశక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్‌ను కూడా కలిశామని తెలిపారు. - మిగతా 2 లో

## కేటీఆర్ పై రేవంత్ కక్షసాధింపులకు పాల్పడుతున్నారు



- కేటీఆర్ అంటే ఒక వ్యక్తి కాదని... ఒక శక్తి అని అన్నారు
- ఎన్ని కేసులు పెట్టినా ద కేటీఆర్ తలవంచరని వ్యాఖ్య
- తెలంగాణ మొత్తం కేటీఆర్ వెనుక ఉందన్న హరీశ్

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు విమర్శలు గుప్పించారు. రేవంత్ రెడ్డి చేతకాని తనాన్ని కప్పిపుచ్చుకోవడానికే కేటీఆర్ పై కక్ష సాధింపులకు పాల్పడుతున్నారని మండిపడ్డారు. కేటీఆర్ అంటే ఒక వ్యక్తి కాదని... ఒక శక్తి అని అన్నారు. కక్షసాధింపుల్లో భాగంగానే కేటీఆర్ పై తప్పుడు కేసులు మోపి, విచారణ పేరుతో తిప్పుతున్నారని హరీశ్ రావు విమర్శించారు. రేవంత్ పాలనలో తాము దగ్గినా, తుమ్మినా కేసులు పెడుతున్నారని దుయ్యబట్టారు. ఎన్ని కేసులు పెట్టినా తలవంచే వ్యక్తి కేటీఆర్ కాదని... తెలంగాణ మొత్తం తన వెనుక నిలబడ్డ మహాశక్తి అని అన్నారు. కేటీఆర్ కు లక్షలాది మంది బీఆర్ఎస్ కార్యకర్తలు అండగా ఉన్నారని... కేటీఆర్ ను ముట్టుకున్నవారు భస్మమవుతారని హెచ్చరించారు.

## భాషల ఆధారంగా దేశం విడిపోవడాన్ని భరించలేం

### ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్

- జాతీయ విద్యా విధానం ఒక గేమ్ ఛేంజర్
- జాతీయ విద్యా విధానం అన్ని రాష్ట్రాలు దాన్ని అమలు చేయాలి
- ఎవరి పేరు చెప్పకుండా జగదీప్ ధన్‌ఖడ్ పరోక్ష విమర్శ
- కొంత మందికి ఇతర భాషలు అంటే వ్యతిరేకత ఉందని విచారం వ్యక్తం
- ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్ విజ్ఞప్తి



ప్రపంచంలోనే అత్యంత ఉత్కృష్టమైన భారతదేశాన్ని భాషల ఆధారంగా విడదీయడాన్ని భరించలేమని ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్?ఖడ్? అన్నారు. దేశ భవిష్యత్తు, శ్రేయస్సును పరిగణనలోకి తీసుకుని ఈ భయంకరమైన 'తుఫాన్?'ను అధిగమించాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు. భారతదేశంలోని అన్ని రాష్ట్రాలు జాతీయ విద్యా విధానం 2020ని అమలు చేయాలని ఉపరాష్ట్రపతి పిలుపునిచ్చారు. ఎందుకంటే ఇది - మిగతా 2 లో

## గాల్లో ఉండగానే విమానానికి బాంబు బెదిరింపు

- ఎమర్జెన్సీ ల్యాండింగ్
- మస్కట్- ఢిల్లీ వెళ్తున్న ఇండిగో విమానానికి బాంబు బెదిరింపు కాల్
- అప్రమత్తమైన సిబ్బంది విమానాన్ని నాగ్‌పూర్ విమానాశ్రయంలో అత్యవసర ల్యాండింగ్
- మరో ఎయిరిండియా విమానంలో సాంకేతిక లోపం , ఫ్లైట్ సర్వీసును రద్దు




మస్కట్- ఢిల్లీ వెళ్తున్న ఇండిగో విమానానికి బాంబు బెదిరింపు కాల్ వచ్చింది. వెంటనే అప్రమత్తమైన సిబ్బంది విమానాన్ని నాగ్‌పూర్ విమానాశ్రయంలో అత్యవసర ల్యాండింగ్ చేశారు. మరోవైపు మరో ఎయిరిండియా విమానంలో సాంకేతిక లోపం తలెత్తడం వల్ల సర్వీసును రద్దు చేశారు.

ఇండిగో విమానం 2706 మంగళవారం మస్కట్ నుంచి కొచ్చికి వచ్చింది. అక్కడి నుంచి ఢిల్లీకి వెళ్లేందుకు టేకాఫ్ అయ్యింది. కొద్దిసేపటికి ఈ విమానం నంబర్‌ను ప్రస్తావిస్తూ ఇండిగో అధికారిక మెయిల్ ఐడీకి బెదిరింపు వచ్చింది. దీంతో వెంటనే అప్రమత్తమైన సిబ్బంది విమానాన్ని నాగ్‌పూర్‌కు మళ్లించి సురక్షితంగా ల్యాండ్ చేశారు. అనంతరం విమానంలో ప్రయాణికులందరినీ కిందకి దించేశారు. బాంబు స్క్వాడ్ బృందం తనిఖీలు చేసింది. ఈ తనిఖీల్లో ఎలాంటి పేలుడు పదార్థాలు, అనుమానాస్పద వస్తువులు లభించలేదని అధికారులు వెల్లడించారు. ఈ విమానంలో ఆరుగురు సిబ్బంది సహా 157 మంది ప్రయాణికులు ఉన్నారు.

**మరో ఎయిరిండియా విమానంలో సాంకేతిక లోపం**

అహ్మదాబాద్ నుంచి లండన్ వెళ్లే మరో ఎయిరిండియా విమానంలో సాంకేతిక లోపం తలెత్తింది. దీంతో ఫ్లైట్ సర్వీసును రద్దు చేశారు. మధ్యాహ్నం 1.10 గంటలకు 159 బోయింగ్ 787-8 డ్రీమ్‌లైనర్ విమానం లండన్‌కు బయల్దేరాల్సి ఉంది. ఎయిర్‌పోర్ట్ వచ్చాకే విమానం రద్దు విషయం తెలిసిందని ఓ ప్రయాణికుడు తెలిపాడు. విమాన రద్దుకు కారణం లేదా ఛార్జీల వాపసు వివరాలను సిబ్బంది చెప్పడంలేదని అంటున్నాడు

## రాష్ట్రంలో 'సర్క్యులర్ ఎకానమీ పార్కులు'

- జీరో వేస్ట్ లక్ష్య సాధనకు కృషి
- సర్క్యులర్ ఎకానమీపై అధికారులతో సీఎం చంద్రబాబు సమీక్ష
- వ్యర్థాల నుంచి సంపద సృష్టి, వనరుల పునర్వినియోగంపై చర్చ
- 90 రోజుల్లోగా రీసైక్లింగ్, చెత్తను వేరు చేయడంపై కార్యాచరణ ప్రణాళిక ఇవ్వాలన్నారు
- సర్క్యులర్ ఎకానమీ కింద కేంద్ర ప్రభుత్వం గుర్తించిన 11 రంగాలపై దృష్టి
- అదనంగా గనులు, చేనేత, పశుసంవర్ధక శాఖలతో కార్యాచరణ సిద్ధం



రాష్ట్రంలో వ్యర్థాల నిర్వహణ వ్యవస్థను పటిష్టపరిచేలా 2 నెలల్లో సర్క్యులర్ ఎకానమీకి సంబంధించి తుది పాలసీని తీసుకురావాలని సీఎం చంద్రబాబు అధికారులను ఆదేశించారు. తొలిదశ కింద రాష్ట్రంలోని 3 ప్రాంతాల్లో సర్క్యులర్ ఎకానమీ పార్కులను ఏడాదిలోగా ఏర్పాటు చేయటంతో పాటు వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్లలో ఆధునిక యంత్రాలను వినియోగాన్ని పెంచాలని సూచించారు. సచివాలయంలో సీఎం చంద్రబాబు సర్క్యులర్ ఎకానమీపై ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు.రాష్ట్రంలో పేరుకుపోయిన చెత్తను వెంటనే తొలిగించాలని సీఎం ఆదేశించారు. 90 రోజుల్లోగా రీసైక్లింగ్, చెత్తను వేరు చేయడంపై కార్యాచరణ ప్రణాళిక ఇవ్వాలన్నారు. వ్యర్థాల నుంచి సంపద సృష్టి, వనరుల పునర్వినియోగంపై ప్రధానంగా చర్చించారు. 'సర్క్యులర్ ఎకానమీ పార్కులు' ఏర్పాటుపై - మిగతా 2 లో

## బనకచర్లతో వారికి నష్టం లేదు



- సీడబ్ల్యూసీ ఆమోదం తర్వాతే డీపీఆర్
- చంద్రబాబుకు రెండు తెలుగు రాష్ట్రాల ప్రయోజనాలు ముఖ్యం
- పోలవరం-బనకచర్ల అనుసంధాన ప్రాజెక్టుపై మంత్రి నిమ్మల పవర్ పాయింట్ ప్రజెంటేషన్
- తెలంగాణ ప్రాజెక్ట్‌లు అడ్డుకోవాలనే దురుద్దేశాలు చంద్రబాబుకు, ఏపీ ప్రభుత్వానికి ఎప్పుడూ లేవని తేల్చిచెప్పారు

తెలంగాణలో అంతర్గత రాజకీయ పోరు కోసమే పోలవరం-బనకచర్లపై అసత్య ఆరోపణలు చేస్తున్నారని జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు ఆరోపించారు. నికర జలాల్ని ఈ ప్రాజెక్టు కోసం ఎట్టి పరిస్థితుల్లోనూ వాడట్లేదనే విషయాన్ని ఎగువ రాష్ట్రాలు గ్రహించాలని కోరారు. తెలంగాణ ప్రాజెక్ట్‌లు అడ్డుకోవాలనే దురుద్దేశాలు చంద్రబాబుకు, ఏపీ

## ఇజ్రాయెల్ 'మొసాద్' కేంద్ర కార్యాలయంపై ఇరాన్ బాంబుల మోత!

- ఇరాన్-ఇజ్రాయెల్ మధ్య ముదురుతున్న ఘర్షణ
- ఇజ్రాయెల్ గూఢచార సంస్థ మొసాద్ ప్రధాన కార్యాలయంపై ఇరాన్ బాంబు దాడి
- గ్లిలాట్‌లోని ఇజ్రాయెల్ సైనిక ఇంటెలిజెన్స్ కాంప్లెక్స్‌పైనా క్షిపణి ప్రయోగం
- మధ్యవర్తుల ద్వారా చర్చలకు సిద్ధమంటూనే దాడులు కొనసాగిస్తున్న ఇరాన్



తెలంగాణ సేన
TELANGANA SENA TELUGU DAILY తెలుగు దినపత్రిక
బుధవారం 18 - 06 - 2025

## మొదటిపేజీ తరువాయి

# బనకచర్ల ప్రాజెక్టుపై ఎంపీలతో సమావేశం



ఈ ప్రాజెక్టు తెలంగాణ ప్రజల నీటిపై హక్కులపై ప్రభావం చూపుతుంది. అయితే ప్రస్తుతం జల సంఘం వద్ద ఉన్న గోదావరి బనకచర్ల ప్రీఫీజిబిలిటీ నివేదికను తిరస్కరించాలని కేంద్రాన్ని కోరామని తెలిపారు. వీటన్నింటిని దృష్టిలో పెట్టుకొని తదుపరి కార్యాచరణ తీసుకోవడానికి ఓ సమావేశం ఏర్పాటు చేసి, బనకచర్లపై ఎంపీలు సలహాలు, సూచనలు తీసుకోవాలని నిర్ణయించామని ఉత్తమ్? కుమార్? వెల్లడించారు.

# ఇజ్రాయెల్ 'మొసాద్' కేంద్ర కార్యాలయంపై ఇరాన్ బాంబుల మోత!




ఇరాన్, ఇజ్రాయెల్ దేశాల మధ్య ఉద్రిక్తతలు మరింత తీవ్రస్థాయికి చేరుకున్నాయి. ఇజ్రాయెల్ అణుకేంద్రాలను లక్ష్యంగా చేసుకుని దాడులు చేస్తుండగా, ఇరాన్ కూడా ఇజ్రాయెల్‌లోని కీలక ప్రాంతాలపై క్షిపణులతో విరుచుకుపడుతోంది. ఇజ్రాయెల్ గూఢచార సంస్థ మొసాద్ కేంద్ర కార్యాలయంపై ఇరాన్ బాంబులతో దాడి చేసినట్లు ఇరాన్ మీడియా వర్గాలు వెల్లడించాయి. అత్యంత కచ్చితత్వంతో ఈ దాడి జరిగిందని సదరు మీడియా పేర్కొంది. అంతేకాకుండా, గ్లిలాట్‌లోని ఇజ్రాయెల్ మిలటరీ ఇంటెలిజెన్స్ కాంప్లెక్స్‌ను కూడా క్షిపణితో లక్ష్యంగా చేసుకున్నట్లు తెలిపింది. ఇజ్రాయెల్ దాడుల వెనుక మొసాద్ సంస్థ కీలక పాత్ర పోషిస్తోందని ఇరాన్ ఆరోపిస్తోంది. ఇరాన్‌లోని అణు స్థావరాల వివరాలు, కీలక శాస్త్రవేత్తలు, అధికారుల నివాసాల సమాచారాన్ని మొసాద్ ఇజ్రాయెల్‌కు చేరవేసిందని చెబుతున్నారు. ఇరాన్‌లోకి భారీగా డ్రోన్లను తరలించి ఇజ్రాయెల్ చేపట్టిన కోవర్ట్ ఆపరేషన్ వెనుక కూడా మొసాద్ హస్తం ఉందని ఆరోపణలున్నాయి. ఈ నేపథ్యంలోనే మొసాద్ ప్రధాన కార్యాలయాన్ని లక్ష్యంగా చేసుకుని ఇరాన్ ఈ దాడికి పాల్పడింది. రాత్రి సమయాల్లోనే ఇరాన్ ఈ క్షిపణి దాడులు నిర్వహిస్తోంది. ఒకవైపు దాడులు కొనసాగిస్తూనే, మరోవైపు చర్చలకు సిద్ధంగా ఉన్నామంటూ ఇరాన్ మధ్యవర్తుల ద్వారా ఇజ్రాయెల్, అమెరికాలకు సంకేతాలు పంపుతోంది. అయితే, దాడులను మాత్రం ఆపడం లేదు. ఇరు దేశాల మధ్య నెలకొన్న ఈ యుద్ధ వాతావరణంపై ప్రపంచ దేశాలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. ఈ పరిణామాలు ఎక్కడికి దారితీస్తాయోనన్న భయాందోళనలు వ్యక్తమవుతున్నాయి.

# రైతులకు జమవుతున్న రైతు భరోసా నిధులు




మూడు ఎకరాల్లోపు వ్యవసాయ భూమి ఉన్న రైతులకు వారి ఖాతాల్లో రూ.1,551 కోట్లు రైతు భరోసా నిధులు జమవుతున్నాయి. మంగళవారం 10.45 లక్షల మంది రైతులకు రైతు భరోసా అందనుంది. సోమవారం సీఎం రేవంత్ రెడ్డి బటన్ నొక్కడంతో రెండు ఎకరాల్లోపు రైతులకు రైతుభరోసా నిధులు జమ అయ్యాయి. ఎకరానికి రూ.6 వేల చొప్పున అర్హులైన రైతన్నలకు ప్రభుత్వం ఈ పథకాన్ని అమలు చేస్తోంది.9 రోజుల్లో అర్హులైన వారికి : నిన్న(జూన్ 16) 44.25 లక్షల మంది రైతులకు రూ.2,349 కోట్లు జమ అయినట్లు అధికార వర్గాలు వెల్లడించాయి. 9 రోజుల్లో అర్హులైన రైతులకు రైతు భరోసా నిధులు జమ చేయాలని వ్యవసాయ శాఖ ప్రణాళికతో ముందుకెళుతోంది. రైతు భరోసా నిధుల జమ చేసే కార్యక్రమాన్ని సోమవారం ప్రొఫెసర్? జయశంకర్? యూనివర్సిటీలో సీఎం రేవంత్? రెడ్డి ప్రారంభించారు.ఎకరాలతో సంబంధం లేకుండా : ఇవాళ 2 ఎకరాల వరకు రైతు భరోసా నిధులు జమ పూర్తవుతుందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. ఎన్ని ఎకరాలనే సంబంధం లేకుండా 9 రోజుల్లో భూమి ఉన్న ప్రతి ఒక్కరికి రైతు భరోసా నిధుల జమ పూర్తవుతుందని తుమ్మల తెలిపారు.

# రాష్ట్రంలో 'సర్క్యులర్ ఎకానమీ పార్కులు'

## మొదటిపేజీ తరువాయి



'మెటీరియల్ రీసైక్లింగ్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా' ప్రతిపాదనలను పరిశీలించారు. మొదటిదశలో భాగంగా విశాఖపట్నంలో 400 ఎకరాల్లో ఏర్పాటు చేయనున్న 'సర్క్యులర్ ఎకానమీ పార్కు'ను అంతర్జాతీయ స్థాయిలో నిర్మించాలని, ఇందుకోసం వివిధ దేశాల్లోని పార్కులను పరిశీలించాలని సీఎం సూచించారు. వీటితో భారీగా పెట్టుబడులు వచ్చేలా చూడాలన్నారు.11 రంగాలపై దృష్టి: సర్క్యులర్ ఎకానమీ కింద కేంద్ర ప్రభుత్వం గుర్తించిన మున్సిపల్, వాహనాలు, లిథియం బ్యాటరీలు, జిప్సం, టైర్లు, రబ్బర్, ఎలక్ట్రానిక్, వ్యవసాయం, పారిశ్రామిక, ఆక్వా వ్యర్థాలు వంటి 11 రంగాలపై దృష్టి పెట్టడంతో పాటు అదనంగా గనులు, చేనేత, పశుసంవర్ధక శాఖలతో కార్యాచరణ సిద్ధం చేయాలని సీఎం నిర్దేశించారు. నగర పాలక సంస్థలు, పంచాయతీల్లో జీరో వేస్ట్ లక్ష్య సాధనకు కృషి చేయాలన్నారు. వ్యర్థాల నిర్వహణలో అత్యుత్తమ ప్రదర్శన కనబరిచిన వాళ్లకు ప్రోత్సాహకంగా 'స్వచ్ఛత' అవార్డులను వచ్చే ఏడాది అక్టోబర్ 2 నుంచి ఇవ్వాలని సీఎం సూచించారు. స్థానిక సంస్థలు, స్వయం సహాయక సంఘాలు, అంగన్వాడీలు, పాఠశాలలు-కళాశాలలు, బస్టాండ్లు, ఆస్పత్రులు, ఎన్జీవోలు, వివిధ ఆర్గనైజేషన్ల వారీగా అవార్డులు ఇవ్వాలన్నారు.అత్యధికంగా వ్యవసాయరంగం నుంచి: విశాఖపట్నం, విజయవాడ, తిరుపతి, రాజమహేంద్రవరం నగరాలతో పాటు మరో 17 కార్పొరేషన్లలో క్లాత్ బ్యాగులు వినియోగాన్ని పెంచాలని సీఎం సూచించారు. జిల్లాకు రెండు చొప్పున రాష్ట్రంలోని పట్టణాలు, పంచాయతీ ప్రాంతాల్లో మొత్తం 52 వేస్ట్ క్లస్టర్లు ఏర్పాటు చేసినట్టు అధికారులు సీఎంకి వివరించారు. రాష్ట్రం నుంచి ప్రతీ ఏటా బ్యాటరీలు, ఇతర ఆటోమోటివ్ వ్యర్థాలు 36,588 టన్నులు, ప్లాస్టిక్ పెట్ బాటిల్స్ వేస్ట్ 61,996 టన్నులు, ఇంజిన్ ఆయిల్స్ ఇతర హైడ్రాలిక్ చమురు వ్యర్థాలు 23,928 లీటర్లు, టైర్లు-రబ్బర్ 59,654 మెట్రిక్ టన్నుల వ్యర్థాలు వస్తున్నాయని అధికారులు తెలిపారు. అత్యధికంగా వ్యవసాయరంగం నుంచి 40 లక్షల మెట్రిక్ టన్నుల వ్యర్థాలు, పశువులు, ఆక్వా, పౌల్ట్రీ రంగాల నుంచి 347 లక్షల మెట్రిక్ టన్నుల వ్యర్థాలు వస్తున్నాయన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రతీ రోజూ 88 లక్షల గృహాల నుంచి 1,329 మెట్రిక్ టన్నుల వ్యర్థాలు వస్తున్నాయని తెలిపారు.10 లక్షల మందికి ఉపాధి: రాష్ట్రంలో సర్క్యులర్ ఎకానమీ సమర్థంగా అమలు చేయగలిగితే జీఎస్డీపీకి ఏడాదికి అదనంగా రూ.15,000 కోట్లు జత చేరుతుందని అంచనాకు వచ్చింది. మరో రూ.10,000 కోట్ల విలువైన మెటీరియల్‌ను ఉత్పత్తి రంగానికి సరఫరా చేసే అవకాశం ఉంటుందనే అభిప్రాయం వ్యక్తమైంది. ఈ విలువ జోడింపుతో రాష్ట్రం జీఎస్టీ రూపంలో రూ.3,000 కోట్ల ప్రతీ ఏటా ఆర్జించవచ్చని అంచనా వేశారు. ప్రత్యక్షంగా 1,00,000 మందికి ఉద్యోగావకాశాలు దక్కే అవకాశం ఉండటంతో పాటు 10000 మైక్రో ఎంట్రప్రెన్యూర్లకు ఉపాధి లభించి పరోక్షంగా 10 లక్షల మందికి ఉపాధి కలుగుతుందనే అభిప్రాయం సమీక్షలో వ్యక్తమైంది. పర్యావరణ పరిరక్షణ సాధ్యమవటంతో పాటు కర్బన్ వాయువుల విడుదల తగ్గి, భూ, జల, వాయ కాలుష్యాన్ని గణనీయంగా అరికట్టవచ్చని సమావేశంలో తేల్చారు.

# బనకచర్లతో వారికి నష్టం లేదు



## మొదటిపేజీ తరువాయి

దిగువ పరివాహక ప్రాంతానికి నదీ జలాల చట్టంలోనే ప్రత్యేక హక్కులున్నా తమ సీఎం చంద్రబాబు రెండు తెలుగు రాష్ట్రాలు సమానమేననే భావనతో వ్యవహరించారని గుర్తుచేశారు.పోలవరం-బనకచర్ల అనుసంధాన ప్రాజెక్టు వాస్తవాల పేరిట జలవనరుల శాఖ మంత్రి మంత్రి నిమ్మల రామానాయుడు అమరావతి సచివాలయంలో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. రాయలసీమ దాహార్తి తీర్చి ఆ ప్రాంత కరవు నివారణ కోసం సముద్రంలో కలిసే 200 టీఎంసీల వృథా నీటిని ఈ ప్రాజెక్టు కోసం వాడుకుంటున్నామని వివరించారు. దీనికి అభ్యంతరాలు పెడుతున్న వారికి తెలంగాణలో అనుమతులు లేకుండా చేపట్టిన ప్రాజెక్టులకు నిబంధనలు ఎందుకు వర్తించదో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.'ఎన్నో ప్రాజెక్టులు కేసీఆర్ ఎలాంటి అనుమతులు లేకుండా చేపట్టలేదా? దిగువ రాష్ట్రమైన ఏపీ ప్రయోజనాలు పట్టించుకోకుండా, ఎలాంటి అనుమతులు లేకుండా అనేక ప్రాజెక్టులు చేపట్టారు. కానీ ఇంకా ప్రాథమిక దశలోనే ఉన్న బనకచర్లపై అభ్యంతరాలు చెబుతున్నారు. చంద్రబాబుకు రెండు తెలుగు రాష్ట్రాల ప్రయోజనాలు ముఖ్యం. అందుకే అనుమతులు లేకుండా చేపట్టిన తెలంగాణ ప్రాజెక్టులకు అభ్యంతరం చెప్పలేదు' అని నిమ్మల వ్యాఖ్యానించారు.

**పోలవరం - బనకచర్ల వల్ల ఎగువ రాష్ట్రాలకు ఎలాంటి నష్టం లేదు**

"ప్రతీ ఏటా సముద్రంలో కలిసే 3000ల టీఎంసీల గోదావరి నీటిలో 200 టీఎంసీల నీరు సద్వినియోగం చేసుకోవటం కోసమే పోలవరం-బనకచర్ల అనుసంధాన ప్రాజెక్టు. దీని వల్ల ఎగువ రాష్ట్రాలకు ఎలాంటి నష్టం లేదు. పోలవరం-బనకచర్ల అనుసంధాన ప్రాజెక్టు వాస్తవాలు ఉభయ తెలుగు రాష్ట్రాల ప్రజలకు తెలియాలి. గోదావరి వరదల వల్ల వచ్చే నష్టం దిగువ రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్ మాత్రమే భరిస్తోందన్నారు. వరద నష్టం భరిస్తున్న ఏపీకి వరద జలాలను సద్వినియోగం చేసుకోవటం సహజ న్యాయ హక్కు."'పోలవరం వద్ద లభ్యమయ్యే వరద జలాలను మాత్రమే బనకచర్ల కోసం సద్వినియోగం చేసుకుంటున్నామనే విషయాన్ని తెలంగాణ ప్రజలు గ్రహించాలి. ఎక్కడా నికర జలాల్ని వాడకుండా వరద జలాల్ని మాత్రమే వాడుకుంటున్నాం. ప్రతీ ఏటా సగటున 100 రోజులు గోదావరికి వరద వస్తున్న చరిత్ర ఆధారంగా 200 టీఎంసీల వరద జలాల్ని మాత్రమే తీసుకుంటున్నాం. ప్రాజెక్టుపై ప్రాథమిక నివేదిక సీడబ్ల్యూసీకి అందచేయడంతో పాటు అన్నీ నిబంధనల ప్రకారమే చేపడుతున్నాం. సీడబ్ల్యూసీ ప్రాథమిక నివేదికకు ఆమోదం తెలిపాకే డీపీఆర్ రూపొందిస్తాం. పర్యావరణ అనుమతులు వచ్చాకే ఈ ప్రాజెక్టుపై ముందుకెళ్తామని' నిమ్మల స్పష్టంచేశారు."నాటి తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు జగన్-కేసీఆర్?లు మాట్లాడిన మాటలకు భిన్నంగా ఇప్పుడు బీఆర్ఎస్ నేతల వాదన ఉంది. రాయలసీమను కరువు నుంచి కాపాడాలంటే గోదావరి వరద జలాల తరలింపు ఒక్కటే మార్గం అని కేసీఆర్ చెప్పారు. ఇవాళ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు అభ్యంతరం చెప్పడం ఎంతవరకు సమంజసం. తాజా పరిణామాలపై రాయలసీమ బిడ్డనని చెప్పుకునే నాటి సీఎం జగన్ ఎందుకని నోరు మెదపడం లేదు? అధికారం ఉంటే ఒకలా లేకుంటే మరోలా ఉంటారనే ఇద్దరి నేతల ద్వంద్వ వైఖరికి ఇది నిదర్శనం." - నిమ్మల రామానాయుడు, జలవనరుల శాఖ మంత్రి తెలంగాణ ఏపీ రాష్ట్రాల ప్రజలు అన్నదమ్ములాంటి వారని నిమ్మల వివరించారు. తెలంగాణ ప్రాజెక్ట్?లు ఆపాలన్న దురుద్దేశం తమ ప్రభుత్వానికి కానీ చంద్రబాబుకు కానీ అసలే లేదని స్పష్టంచేశారు. 75 శాతం పనులు పూర్తయిన సీతారాంసాగర్ లిఫ్ట్?కు ఇటీవలే అనుమతులు రాలేదా అని ప్రశ్నించారు. దేవాదుల, భీమా ఎత్తిపోతల ఇలా అనేక ప్రాజెక్ట్?లకు చంద్రబాబు సహకరించారని గుర్తుచేశారు. దిగువ రాష్ట్రాలకు ఉన్న హక్కుల ప్రకారం చంద్రబాబు కొన్ని ప్రాజెక్టుల విషయంలో అభిప్రాయం చెప్పారే తప్ప ఎక్కడా అడ్డుకోలేదని మంత్రి చెప్పారు.

**ఏపీది సహేతుక వాదన :** ఈ మేరకు అపెక్స్?లో ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రుల మాటలు మినిట్స్ రూపంలో ఉన్నాయని నిమ్మల పేర్కొన్నారు. రెండు రాష్ట్రాలు ఇచ్చి పుచ్చుకునే ధోరణిలో ఉండాలన్నదే చంద్రబాబు అభిమతమని చెప్పారు. గోదావరి నదికి చిట్ట చివరి రాష్ట్రమైన ఏపీది సహేతుక వాదనని తెలిపారు. గోదావరి జలాలపై ద్వంద్వ వైఖరి అంటూ కేసీఆర్, జగన్ వివిధ సందర్భాల్లో మాట్లాడిన వీడియోలను ఈ సందర్భంగా ఆయన ప్రదర్శించారు.'మూడు దశల్లో చేపట్టే పోలవరం-బనకచర్ల అనుసంధాన ప్రాజెక్టులో మొదటి దశ పోలవరం నుంచి ప్రకాశం బ్యారేజీ వరకూ ఉంటుంది. రెండో దశలో ప్రకాశం బ్యారేజీ నుంచి 173 టీఎంసీల సామర్థ్యం ఉన్న బొల్లాపల్లి రిజర్వాయర్?ను 6 లిఫ్ట్?ల ద్వారా నింపనున్నాం. చివరిదైన మూడో దశ కింద బొల్లాపల్లి రిజర్వాయర్ నుంచి 3 లిఫ్ట్?లు, 2 టన్నెల్స్ ద్వారా బనకచర్లకు నీటిని తరలించనున్నాం' అని నిమ్మల రామానాయుడు వెల్లడించారు.

# భాషల ఆధారంగా దేశం విడిపోవడాన్ని భరించలేం

## మొదటిపేజీ తరువాయి



విద్యారంగంలో ఒకగేమ్ ఛేంజర్' అవుతుందని, దేశాభివృద్ధిని మరింతగా పెంచుతుందని ఆయన అభిప్రాయపడ్డారు.

**ఎందుకు ఇతర భాషలంటే వ్యతిరేకత?**

పుదుచ్చేరి విశ్వవిద్యాలయానికి ఛాన్సలర్‌గా ఉన్న జగదీప్ ధన్‌ఖడ్ ఎవరి పేరు చెప్పకుండా పరోక్ష విమర్శలు చేశారు. దేశంలో కొంత మందికి ఇతర భాషలు అంటే వ్యతిరేకత ఉందని విచారం వ్యక్తం చేశారు."గత దశాబ్ధకాలంలో జరిగిన అసాధారణ అభివృద్ధి ఫలితంగా భారత్ ప్రపంచంలోనే అత్యంత ఆకాంక్షాత్మక దేశంగా మారింది. ఇలాంటి పరిస్థితుల్లో మన దేశాన్ని భాష పేరిట ఎలా విభజించగలుగుతాం?" అని ఆయన ప్రశ్నించారు.

**ఇండియా గ్రేట్**

ప్రపంచంలో ఏ దేశంలో కూడా భారత్?లో ఉన్నన్ని భాషలు లేవు. సంస్కృతానికి ప్రపంచ ప్రాముఖ్యత ఉంది. మన దేశంలో పాలీ, ప్రాకృతం, తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం, ఒడియా, మరాఠీ, బెంగాలీ, అస్సామీ అనే 11 శాస్త్రీయ భాషలు ఉన్నాయి."పార్లమెంట్‌లో సభ్యులు 22 భాషల్లో ప్రసంగించడానికి అనుమతిస్తారు. మన భాషలు దేశ సమగ్రతను సూచిస్తాయి. సనాతన ధర్మం ఒకే ఉన్నత లక్ష్యం కోసం కలిసి పనిచేయడానికి బోధిస్తుంది" అని జగదీప్? ధన్?ఖడ్ అన్నారు. 'మన దేశ గమ్యస్థానాన్ని చూడండి. భవిష్యత్?ను పరిగణనలోకి తీసుకోండి. భాషల పేరిట దేశాన్ని విడదీయాలనే వాదనను అధిగమించండి' అని ఆయన కోరారు.నేషనల్ ఎడ్యుకేషన్ పాలసీని అన్ని రాష్ట్రాలు అమలు చేయాలని, ఇది ఒక గేమ్ ఛేంజర్ అవుతుందని ఉపరాష్ట్రపతి అన్నారు."జాతీయ విద్యా విధానంలో ఏమి ఉందో గ్రహించాలి. దీనిని అన్ని రాష్ట్రాలు అమలు చేయాలని నేను విజ్ఞప్తి చేస్తున్నాను. మన అబ్బాయిలు, అమ్మాయిలు వర్క్?షాప్?ల ద్వారా ఈ జాతీయ విద్యా విధానం వల్ల కలిగే ప్రయోజనాల గురించి పూర్తిగా తెలుసుకోవాలి.'జాతీయ విద్యావిధానం ప్రపంచంలోనే అత్యుత్తమ విధానం. ఇది విద్యార్థులు తమ ప్రతిభను, సామర్థ్యాన్ని పూర్తిగా ఉపయోగించుకోవడానికి, ఒకటి కంటే ఎక్కువ కోర్సులు నేర్చుకోవడానికి, సమయాన్ని సద్వినియోగం చేసుకోవడానికి అవకాశాన్ని అందిస్తుంది' అని ఆయన అన్నారు.రాజ్యాంగ నిర్మాతలు భాషల విషయంలో రాజకీయ ఘర్షణలు అవసరం లేకుండా విధానాన్ని రూపొందించారు. ఇందులో ఎలాంటి గందరగోళం లేదని అందరూ గుర్తుంచుకోవాలని ఆయన సూచించారు.

# రేణిగుంట ఎయిర్‌పోర్టుకు శ్రీవారి పేరు

**టీటీడీ బోర్డు సమావేశంలో కీలక నిర్ణయాలు**

**టీటీడీ ధర్మకర్తల మండలి అత్యవసర భేటీ**

**బెంగుళూరులో శ్రీవారి ఆలయం నిర్మించాలని ప్రతిపాదన**



రేణిగుంట విమానాశ్రయానికి ఆధ్యాత్మిక శోభ తెచ్చేలా చర్యలు తీసుకుంటామని టీటీడీ ఛైర్మన్ బీఆర్? నాయుడు పేర్కొన్నారు. తిరుమల అన్నమయ్య భవనంలో జరిగిన ధర్మకర్తల మండలి సమావేశ తీర్మానాలను ఆయన మీడియాకు వివరించారు. రేణిగుంట విమానాశ్రయానికి శ్రీవేంకటేశ్వర అంతర్జాతీయ విమానాశ్రయంగా పేరు మార్చాలని కేంద్ర విమానయాన శాఖకు లేఖ రాసినట్లు తెలిపారు. తిరుపతిలో సీఎస్ఆర్ ల్యాబ్ ఏర్పాటు చేసేందుకు స్థలాన్ని లీజు పద్ధతిలో కేటాయించాలని నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు.బెంగుళూరులో శ్రీవారి ఆలయం నిర్మించాలని కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ తమను కోరారని బీఆర్ నాయుడు వివరించారు. ప్రస్తుతం అక్కడ వయ్యాలికావాలిలో ఉన్న టీటీడీ దేవాలయం చిన్నదిగా ఉండటంతో పెద్ద ఆలయం నిర్మించాలని ఆయన కోరినట్లు చెప్పారు. అక్కడ స్థలం కేటాయించగానే శ్రీవారి ఆలయం నిర్మించాలని సమావేశంలో నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. టీటీడీకి 100 ఎలక్ట్రిక్ బస్సులు అందజేస్తామని కేంద్ర మంత్రి కుమారస్వామి హామీ ఇచ్చినట్లు పేర్కొన్నారు. వీటి వల్ల తిరుమల్లో భక్తులకు ఉచిత రవాణా సౌకర్యం అందుబాటులోకి వస్తుందన్నారు. తద్వారా శ్రీవారి మెట్టు ఇతర ప్రాంతాల్లో ప్రైవేట్ వాహనాదారుల నిలువు దోపిడీ నుంచి భక్తులకు విముక్తి లభిస్తుందని వెల్లడించారు.మానవీయ విలువలు, వ్యక్తిత్వ వికాసంపై శిక్షణ : తిరుపతిలో ఏర్పాటు చేయనున్న సీఎస్ఆర్ ల్యాబ్ ద్వారా నెయ్యి, పప్పు ధాన్యాలు నాణ్యత పరిశీలన సులభతరమవుతుందని బీఆర్ నాయుడు పేర్కొన్నారు. సమరసత ఫౌండేషన్ సహకారంతో అర్చక శిక్షణా కార్యక్రమాలు నిర్వహించాలని నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. టీటీడీకి చెందిన ఏడు పాఠశాలల్లోని విద్యార్థులకు మానవీయ విలువలు, వ్యక్తిత్వ వికాసంపై శిక్షణ ఇవ్వనున్నామని చెప్పారు.టీటీడీ విద్యాసంస్థల్లో విద్యార్థులకు సనాతన ధర్మం, తెలుగు సాంస్కృతిక వైభవంపై శిక్షణ ఇవ్వడానికి మన వారసత్వం కార్యక్రమం చేపడుతున్నట్లు వివరించారు. వరలక్ష్మీ వ్రతం పర్వదినాన సౌభాగ్యం పేరుతో తిరుచానూరు పద్మావతి అమ్మవారి ఆలయంలో ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టనున్నట్లు వెల్లడించారు. ఈ నెల 21న యోగా డే సందర్భంగా టీటీడీ పరిపాలనా భవన మైదానంలో యోగా కార్యక్రమం చేపడుతున్నామని బీఆర్ నాయుడు తెలియజేశారు."టీటీడీకి 100 విద్యుత్ బస్సులకు కేంద్రమంత్రి కుమారస్వామి హామీ ఇచ్చారు. ఎలక్ట్రిక్ బస్సులతో తిరుమలలో భక్తుల ఉచిత రవాణాకు వీలుంటుంది. తిరుపతిలో సీఎస్ఐఆర్ ల్యాబ్ ఏర్పాటవుతుంది. ల్యాబ్ ద్వారా నెయ్యి, పప్పు ధాన్యాల నాణ్యత పరిశీలించవచ్చు. లీజు పద్ధతిలో ల్యాబ్‌కు స్థలం కేటాయించాలని నిర్ణయించాం. తిరుపతి విమానాశ్రయానికి ఆధ్యాత్మిక శోభ తెచ్చేలా చర్యలు తీసుకుంటాం. సమరసతా ఫౌండేషన్ సహకారంతో అర్చక శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తాం"

# కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి ఇవ్వకుంటే ఆమరణ నిరాహార దీక్షకు సిద్ధం

కావలి ఆంజనేయులు



**చండూరు, తెలంగాణ సేన :** పేదల పెన్నిధి, మానవతావాది, అభివృద్ధే ధ్యేయంగా పనిచేసే మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి ఇవ్వాలని లేకుంటే తాను ఆమరణ నిరాహార దీక్షకు సిద్ధంగా ఉన్నానని చండూరు మండలానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నేత కావలి ఆంజనేయులు మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. సామాజిక సమీకరణాల కోణంలో కాకుండా వెనుకబాటకు గురైన మునుగోడును ఒక్కసారి దృష్టిలో పెట్టుకొని ఈ ప్రాంతం అన్ని విధాల అభివృద్ధి చెందాలంటే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి లాంటి వ్యక్తికి మంత్రి పదవి ఉండాలనే విషయాన్ని పార్టీ అధిష్టానం గుర్తించాలని విజ్ఞప్తి చేశారు. ప్రపంచంలోనే అత్యధిక ఫ్లోరోసిస్ కలిగిన ప్రాంతంగా గుర్తింపు పొందిన మునుగోడు నియోజవర్గంలో తాగు, సాగు నీరు ఇతర అభివృద్ధి కార్యక్రమాల్లో ముందుకు వెళ్లాలంటే ఈ ప్రాంతానికి మంత్రి పదవి అవసరం అనే విషయాన్ని పరిగణలోకి తీసుకోవాలని ఆయన కోరారు. కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఎమ్మెల్యేగానే కాకుండా పేదల పక్షపాతిగా ఉంటూ మానవతావాదిగా అనేకమందిని ఆదుకుంటూ గొప్ప సామాజిక సేవ కలిగిన వ్యక్తిగా గుర్తింపు పొందారన్నారు. ఆయనకు మంత్రి పదవి ఇస్తే వెనుక బాటుకు గురైన మునుగోడు తో పాటు ఇతర ప్రాంతాలకు తగిన న్యాయం జరుగుతుందని అన్నారు. ఆమరణ నిరాహార దీక్షకు సంబంధించి ఒకటి రెండు రోజుల్లో వివరాలు వెల్లడిస్తామని ఆయన తెలిపారు.

# వికసిత్ భారత్ అమృత్ కాల్

## మోదీ పాలన 11 సంవత్సరాలు పూర్తి సందర్భంగా మొక్కల నాటింపు



**సికింద్రాబాద్, తెలంగాణ సేన జూన్ 17 :** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 11 సుదీర్ఘ ప్రజాసేవ, సేవా సుపరిపాలన, పేదల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని, వికసిత్ భారత్ అమృత్ కాల్ కార్యక్రమంలో భాగంగా శ్రీనివాస్ నగర్ కాలనీ పార్క్‌లో మొక్కలు నాటే కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో కంటెస్టెడ్ కార్పొరేటర్ మేకల కీర్తి హర్షకిరణ్, అంబాల రాజేశ్వర్, డివిజన్ ప్రెసిడెంట్ ఈ.వి. నరేష్, హనుమంతు ముదిరాజ్, రాజు సాగర్, యాదవ్, శారద, నాగవేణి, దేవేందర్ తదితరులు పాల్గొన్నారు. మొక్కలు నాటే కార్యక్రమం ద్వారా పర్యావరణ పరిరక్షణకు అందరూ కృషి చేయాలని వారు పిలుపునిచ్చారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 11 ఏళ్ల పాలనకు ఇదే ఒక జ్ఞాపికగా నిలుస్తుందని వారు తెలిపారు.

# సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన మంత్రి వివేక్ ఎంపీ వంశీకృష్ణ





**హైదరాబాద్ ,తెలంగాణ సేన న్యూస్ ,జూన్ 17 :** ఇటీవల మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన గడ్డం వివేక్ వెంకటస్వామి కుటుంబ సమేతంగా , తనయుడు ఎంపీ గడ్డం వంశీకృష్ణ లు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు . మంగళవారం హైదరాబాద్ జూబ్లీహిల్స్ లోని రేవంత్ రెడ్డి ని కుటుంబ సమేతంగా మర్యాదపూర్వకంగా కలిసిన కార్మిక, మైనింగ్,మంత్రివర్యులు డా.జి.వివేక్ వెంకటస్వామి, పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ లు ఉన్నారు.

# విద్యా వ్యాపారం అరికట్టాలి

## ప్రైవేట్ విద్యాసంస్థల పై చర్యలు తీసుకోవాలి



**భువనగిరి ప్రతినిధి ,తెలంగాణ సేన న్యూస్, జూన్ 17:** విద్య వ్యాపారాన్ని అరికట్టాలని డిమాండ్ చేస్తూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. మంగళవారం జిల్లా కేంద్రంలో మాంటో సోరి హై స్కూల్ ముందు నిరసన ధర్నా చేపట్టారు. అనుమతి లేకుండా అడ్మిషన్ చేస్తున్న కాకతీయ ప్రైవేటు విద్యా సంస్థలపై చర్యలు తీసుకోవాలని, అధిక ఫీజులు వసూలు చేస్తున్న మాంటిస్సోరి ప్రైవేట్ విద్యా.సంస్థలపై, విద్యా వ్యాపారం అరికట్టాలని డిమాండ్ చేశారు. భువనగిరి జిల్లా కేంద్రంలో ఉన్న ప్రైవేటు విద్యాసంస్థలను సర్వే నిర్వహించి, అనంతరం ప్రైవేటు స్కూల్ ముందు ధర్నా నిర్వహించారు.

# మాజీ మంత్రి డాక్టర్ గీతారెడ్డి తేనేటి విందుకు రాష్ట్ర మంత్రి డాక్టర్ వివేక్ వెంకటస్వామి





**హైదరాబాద్ ,తెలంగాణ సేన న్యూస్ ,జూన్ 17.** : రాష్ట్ర మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ గడ్డం వీక్ వెంకటస్వామి కుటుంబ సభ్యులను మాజీ మంత్రి డాక్టర్ జె గీతారెడ్డి తేనేటి విందుకు ఆహ్వానించారు. మంగళవారం గీతారెడ్డి ఆహ్వానం మేరకు తేనేటి విందులో మంత్రి వివేక్ వెంకటస్వామి దంపతులు తనయుడు ఎంపీ వంశీకృష్ణ లు పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్ర కార్మిక, మైనింగ్ శాఖ మంత్రి డా. గడ్డం వివేక్ వెంకటస్వామి ఆయన సతీమణి సరోజ పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ హైదరాబాద్ లోని డా. గీతారెడ్డి నివాసంలో నిర్వహించిన తేనేటి విందు కార్యక్రమంలో అనంతరం సన్మానించారు. సందర్భంగా పలువురు నాయకులు, ప్రజాప్రతినిధులతో కలిసి ముఖ్య అంశాలపై ఆత్మీయంగా చర్చించినట్లు సమాచారం.

# అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లు



**ముధోల్: జూన్ 17 ( తెలంగాణ సేన న్యూస్):** అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్లను అందించడం జరుగుతుందని బిజెపి నాయ కులు అన్నారు. మండల కేంద్ర మైన ముధోల్ లోని ఇండ్ల ని ర్మాణానికి ముగ్గు వేసిన ఇండ్లు సకాలంలో పూర్తి చేసుకోవాలి సూచించారు. వర్షాకాలంలో ఇండ్ల పనులు ప్రారంభించడం వలన సామాన్య కుటుంబాల కు ఇసుక కొనడం చాలా ఇబ్బంది అవుతుంది. వెయ్యి రూపాయలకు టన్ను ఇసుక వర్షాకాలంలో మూడు నుంచి నాలుగు వేలకు టన్ను కు లభిస్తుందన్నారు. ఇంద్రమ్మ ఇల్లు నిర్మించే వాళ్లకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఇసుక దొరకాలని అధికారులు పూర్తి బాధ్యత చేపట్టాలని కోరారు. ఎంత దూరం నుంచి ఇసుక వచ్చినా ఇందిరమ్మ ఇల్లు కట్టుకునే వారికి సర్టిఫికెట్ ద్వారా ఇసుక లారీలు ఎక్కడ ఆగకుండా ఫ్రీగా రావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీగా కార్యదర్శి అన్వర్ అలీ, మాజీ ఎంపిటిసి దేవోజి భూమేష్, బిజెపి నాయకులు మోహన్ యాదవ్, తాటివార్ రమేష్, బత్తినోళ్ళ సాయినాథ్, మారుతి, లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.

# స్వర్ణ గిరిలో నయన మనోహరంగా తోమాల సేవ



**భువనగిరి ప్రతినిధి ,తెలంగాణ సైన న్యూస్ ,జూన్ 17 :** అలంకార ప్రియుడైన స్వర్ణగిరి వేంకటేశ్వర స్వామికి నయన మనోహరంగా, తోమాల సేవలు నిర్వహించారు. మంగళవారం స్వామికి అర్చక స్వాములు మేళ తాళ మృదంగం, మంగళ వాయిద్య, ధ్వనుల మధ్య సుగంధ భరితమైన పుష్పమాలతో అలంకరించారు. తిరు వీధి ఉత్సవ సేవ నిర్వహించారు. అనంతరం దేదీప్యమానంగా వెలుగొందుతున్న సహస్ర దీప కాంతుల మధ్య ఉయ్యాలలో ఆసీనులై భక్త జనుల కు దర్శనమిచ్చారు. అర్చక స్వాములు వేద పండితుల మంత్రోచ్చరణముల తో స్వామి వారిని అర్చించి కర్పూర మంగళహారతులు సమర్పించారు. భక్త జనులకు నయనానందకరంగా స్వామివారిని దర్శించుకున్నారు. ఆది మద్యాంతరైతుడైన స్వర్ణగిరి వెంకటేశ్వర స్వామిని మాడవీధులలో శోభాయమానంగా ఊరేగిస్తూ భక్తజనుల గోవింద నామ స్మరణంల తో మారుమరోగింది. జగదేక చక్రవర్తి అయిన పద్మావతి గోదాదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి పట్టు పీతాంబరాలు ధరింపజేసి, సువర్ణ భరిత వజ్రా భరణాలతో సుగంధ భరిత పుష్ప మాలలతో అలంకరించి అర్చక స్వాములు స్వామి వారిని విశిష్ట కళ్యాణ మహోత్సవాన్ని వైభవ్ మండలంలో వేదమంత్రాలు మధ్య అంగరంగ వైభవంగా నిర్వహించారు.

# మావోయిస్టు పార్టీతో శాంతి చర్చలు జరపాలి

## ఆపరేషన్ కగార్ వెంటనే నిలిపివేయాలి

## శాంతి చర్చల కమిటీ ఆధ్వర్యంలో మహాధర్నా

**హైదరాబాద్, తెలంగాణ సేన :** హైదరాబాద్లోని ధర్నా చౌక్ లో జరిగిన మహా ధర్నా తీర్మానం ఆపరేషన్ కగార్ పేరిట సాగిస్తున్న హత్యకాండను వెంటనే ఆపాలి అని,మోడీ ప్రభుత్వం కాల్పుల విరమణ ప్రకటించి, మావోయిస్టు పార్టీతో బేషరతుగా శాంతి చర్చలు జరపాలని శాంతి చర్చల కమిటీ ఆధ్వర్యంలో ఇందిరా పార్కు వద్ద నిర్వహించిన మహా ధర్నాలో వక్తలు చెప్పారు. శాంతి చర్చల కమిటీ రాష్ట్ర అధ్యక్షులు జస్టిస్ చంద్రకుమార్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కూనంనేని సంబశివా రావు, సిపిఐ నారాయణ, సినీ నటులు ఆర్ నారాయణ మూర్తి, పౌర హక్కుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు గడ్డం లక్ష్మణ్, పి ఓ డబ్ల్యు సంధ్యక్క, అరుణోదయ విమలక్క,ఎంపీ మల్లు రవి, ప్రొఫెసర్ అన్వర్ ఖాన్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రియాజ్, సాంస్కృతిక సారధి చైర్మన్ వెన్నెల గద్దర్, గద్దర్ కుమారులు సూర్యం, న్యూ డెమోక్రసీ గోవర్ధన్, హాలో పార్టీల ప్రజాసంఘాల నాయకులు పాల్గొని మాట్లాడారు. వారు మాట్లాడుతూ ఆపరేషన్ కగార్ పేరిట 2024 జనవరి నుండి మావోయిస్టులను అణిచివేసే పేరిట ప్రారంభించిన యుద్ధం-దండకారణ్యంలో ఆదివాసులతో పాటు మావోయిస్టు పార్టీ నాయకులు, కార్యకర్తల హత్యకాండను కొనసాగిస్తోంది.. గత 17 నెలల్లో చంపివేసిన దాదాపు 540 మందిలో మూడో వంతుకు పైగా ఆదివాసులే వున్నారు. 'అభివృద్ధి' పేరల రాజ్యాంగం, చట్టాలలో పేర్కొన్న ఆదివాసుల హక్కులను కాలరాసివేయుట జరుగుతోందని మండిపడ్డారు. అక్కడి ప్రకృతి వనరులు, ఖనిజ సంపదను స్వదేశీ, విదేశీ కార్పొరేట్లకు దారాదత్తం చేయుట లక్ష్యంగానే యీ హత్యాకాండ సాగుతోంది. మావోయిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి సహా



28 మందిని మే 21న చంపిన తర్వాత, రెండవ రోజునే లాయిడ్ లోహాలు, ఖనిజాల కంపెనీకి 2,057 ఎకరాలు అప్పగిస్తూ, ఒక లక్ష 23 వేల చెట్లను నరకడానికి కేంద్ర పర్యావరణ శాఖ అనుమతి యివ్వటం యాదృచ్ఛికం కాదు. ఆదివాసులను అక్కడి నుండి తరిమివేయటానికి అన్ని విధాల ప్రయత్నాల దాడిలో భాగంగానే యీ యుద్ధం సాగుతోంది. అన్ని తరగతుల ప్రజల హక్కులపై మోదీ ప్రభుత్వం సాగిస్తున్న ఫాసిస్టు దాడిలో యిది భాగం అని పేర్కొన్నారు.సమాజంలో శాంతిని కాపాడి, ప్రజలను అభివృద్ధి చేయాల్సిన బాధ్యత,ప్రజల రాజ్యాంగపరమైన హక్కులను రక్షించవలసిన బాధ్యత ప్రభుత్వానిదే. అన్ని విషయాలలో రాజ్యాంగం, చట్టాలు ప్రభుత్వానికి మార్గదర్శకంగా వుండాలి. కానీ, వచ్చే ఏడాది మార్చి 31 వరకు గడువు విధించి, నక్సలైట్లను నిర్మూలిస్తానని ప్రకటించడం,శాంతి చర్చలకు ముందుకు వచ్చిన మావోయిస్టు పార్టీతో చర్చించకుండా,భౌతిక నిర్మూలనను కొనసాగించడం రాజ్యాంగం,చట్టాలకు వ్యతిరేకం, ఈశాన్య రాష్ట్రాలు, కాశ్మీర్లలో సాయుధులతో చర్చలు జరపటం జరిగింది. ఇటీవలే, టెరర్రిజాన్ని, పహల్గాం టెర్రరిస్టులను ప్రోత్సహించిన పాకిస్తాన్లో శాంతి చర్చలు జరిపిన మోడీ ప్రభుత్వం, ప్రజల కొరకు పనిచేస్తున్న మావోయిస్టులతో చర్చలు జరిపి, సమాజంలో శాంతి కొరకు కృషి చేయకపోవడం ఏ విధంగానూ సరియైనది కాదు. శాంతి చర్చల ద్వారా ప్రజాస్వామిక, శాంతియుత వాతావరణం కొరకు కృషి చేయకపోవడం రాజ్యాంగానికి వ్యతిరేకం. మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానం సమస్య పరిష్కారానికీ, శాంతికి తోడ్పడదు అని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు. ఆపరేషన్ కగార్ ఆపి, మోడీ ప్రభుత్వం కాల్పుల విరమణ ప్రకటించి మావోయిస్టు పార్టీతో శాంతి చర్చలు జరపాలని పేర్కొన్నారు.

శాంతి చర్చల కమిటీ ప్రధాన ఉద్దేశం ప్రాణ నష్టం జరగకుండా చూడడం.. ఇరు పక్షాల సాయుధ ఘర్షణలో అనేక సందర్భాలలో అమాయకులు బలౌతున్నారు. ప్రాణం పోతే మళ్ళీ రాదు, ఈ విధంగా ఎవరు చనిపోయినా బాధాకరమే. సాయుధ ఘర్షణలో ఏ ఒక్కరూ చనిపోకుండా చూడాలని, అందుకు శాంతి చర్చలు ఒక్కటే మార్గమనీ, ప్రభుత్వం శాంతి చర్చలకు ముందుకు వస్తే సాయుధ ఘర్షణ నివారించి ప్రాణం నష్టం నివారించవచ్చని మేము భావిస్తున్నాము. ప్రభుత్వం మావోయిస్టుల డిమాండ్లను సాను కూలంగా పరిశీలిస్తే, శాశ్వత శాంతి సాధ్యమని నమ్ముతున్నాము. కేంద్ర ప్రభుత్వ తప్పుడు నిర్ణయాల వలన అనేకమంది చనిపోవుట కొనసాగుతూనే వుంది. అంతేకాక, రాజ్యాంగం, చట్టాలకు వ్యతిరేకంగా ఆపరేషన్ కగార్ పేరిట జరుగుతున్న హత్యాకాండను ఆపనట్లైతే, యిది దేశంలో యితర ప్రాంతాలకూ, ఇతర ప్రజా సమూహాలకూ విస్తరించే ప్రమాదం వుంది. అందువలన, రానున్న ముప్పును గుర్తించి దీనిని అడ్డుకోవలసిన బాధ్యత, కర్తవ్యం ప్రజల పైనా, సమాజం పైనా వున్నది. అందువలన, రానున్న ముప్పును గుర్తించి దీనిని అడ్డుకోవలసిన తెలిపారు. మోడీ ప్రభుత్వం కాల్పుల విరమణ జరిపి మావోయిస్టు పార్టీతో శాంతి చర్చలు జరపాలని కోరారు.

# తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలి

## ప్రొగ్రెస్సివ్ స్టూడెంట్స్ యూనియన్

**హైదరాబాద్, తెలంగాణ సేన:** హైదరాబాద్ లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రం హాల్ లో ప్రొగ్రెస్సివ్ స్టూడెంట్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశం అనంతరం పి.ఎస్.యూ రాష్ట్ర అధ్యక్షులు ఆవుల నాగరాజు...రాష్ట్ర ప్రధానకార్యదర్శి కోట ఆనందరావు, రాష్ట్ర ఉపాధ్యక్షులు యన్.రాజశేఖర్, రాష్ట్ర నాయకులు పి.ప్రశాంత్, శ్రీధర్ యాదవ్ లతో కలిసి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగ సమస్యలు పరిష్కరించకుండానే కొత్త విద్యా సంవత్సరం ప్రారంభించింది.ప్రభుత్వ విద్యా సంస్థలు సమస్యలకు నిలయాలుగా మారాయి.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి యంగ్ ఇండియా బ్రాండ్ పేరుతో ఆర్భాటం చేస్తూ..మరొకవైపు ప్రభుత్వ పాఠశాలలను, యూనివర్సిటీలను, కాలేజిలను, రెసిడెన్షియల్ పాఠశాలను నిర్లక్ష్యం చేస్తున్నారు.ఈ ఏడాది ప్రభుత్వ విద్యా సంస్థలు,హాస్టళ్లలో మౌళిక సదుపాయాల కల్పన, మరమ్మత్తులు చేయలేదు. యూనివర్శిటీలలో ప్రొఫెసర్ల భర్తీ చేయలేదు. పాఠశాలలలో విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా ఉపాధ్యాయుల భర్తీ చేయలేదు.ప్రభుత్వ పాఠశాలలను గురుకులాను,సంక్షేమ హాస్టళ్లను మూసివేస్తున్నారు.శిథిలావస్థలో వున్న సంక్షేమ హాస్టళ్లకు, గురుకులాలకు పక్కా బిల్డింగులు నిర్మించడం లేదు.మెజారిటీ గురు కులాలు, సంక్షేమ హాస్టళ్ల ప్రైవేటు అద్దె బిల్డింగులలో కొనసాగుతున్నాయి. ప్రభుత్వం గత ఏడాదిగా కనీసం వాటి అద్దె కూడా చెల్లించలేదు. దీంతో బిల్డింగుల యాజమానులు హాస్టళ్లకు తాలాలు పెట్టినారు. పెండింగ్ ఫీజు రియంబర్స్ మెంట్, స్కాలర్ షిప్ లు విడుదల చేయలేదు.విద్యార్థులు అనేక ఇబ్బందులు పడు తున్నారు. విద్యార్థుల సంక్షేమం దృష్ట్యా ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ విద్యా సంస్థలలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలిని డిమాండ్ చేస్తున్నాము.

రాష్ట్ర ప్రభుత్వం ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల దోపిడిని అరికట్టడంలో విఫలమైంది. ఫీజుల నియంత్రణ చట్టం రూపొందించకుండా ప్రైవేటు, కార్పొరేట్ విద్యా సంస్థల ఫీజు దోపడీని ప్రోత్సాహించడం సరికాదు. ప్రభుత్వం ప్రైవేటు,కార్పొరేట్ అనుకూల విధానాలు మానుకొని రానున్న అసెంబ్లీ సమావేశాలలో ఫీజు నియంత్రణ చట్టం రూపొందించాలి. శ్రీచైతన్య, నారాయణ,ఆల్ఫోర్స్, భాష్యం,ఆకాశ్, అనురాగ్, ఎస్ఆర్,అరోరా, మల్లారెడ్డి వంటి ప్రైవేటు,కార్పోరేట్ సంస్థలు చేస్తున్న విద్యా వ్యాపారాన్ని, ఫీజు దోపిడీని అరికట్టాలి. లేని యెడల విద్యార్థులతో కలిసి రాష్ట్ర



వ్యాప్తంగా ఆందోళనలు నిర్వహిస్తాము అని హెచ్చరించారు. పాఠశాలలు, కళాశాలలు, యూనివర్సిటీలలో,హాస్టళ్లలో మౌలిక సదుపాయాలు కల్పించాలి. పెండింగ్ ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్ షిప్ లు విడుదల చేయాలి.సంక్షేమ హాస్టళ్లు గురుకులాలు పక్కా బిల్డింగులు నిర్మించాలి. అంతకు ముందు ప్రైవేటు బిల్డింగుల అద్దె చెల్లించాలి.యూనివర్సిటీలలో ప్రొపెసర్ల నియామకాలు చేపట్టాలి. ఫీజుల నియంత్రణ చట్టం రూపొందించాలి. రాష్ట్రంలో ఇంజనీరింగ్ కోర్సు ఫీజుల పెంపును నిలిపివేయాలి అని పేర్కొన్నారు.

# అడ్రస్ లేని జిల్లా స్థాయి ఫీజు నియంత్రణ కమిటీ

## విద్యా హక్కు చట్టం ప్రకారం రాజ్యాంగంలో పేదలకు ఉచిత విద్య అందించాలని

## ప్రైవేట్ కార్పొరేట్ స్కూళ్లల లో అమలు చేయరా ?

**భువనగిరి ప్రతినిధి ,తెలంగాణయు సేన న్యూస్, జూన్ 17 :** జిల్లా స్థాయి ఫీజు నియంత్రణ కమిటీ ఏర్పాటు చేయాలని చట్టం సూచించిన పట్టించుకునే వారు లేరని ఆవేదనలు వ్యక్తం అవుతున్నాయి. విద్యా హక్కు చట్టం 12(1) ప్రకారం ప్రైవేట్, కార్పొరేట్ స్కూళ్లల లో 25 శాతం పేదలకు చెందిన పిల్లలకు ఉచితంగా విద్యను అందించాలని రాజ్యాంగంలో ఉంది. అయినప్పటికీ నేటి వరకు అమలు ఏది అని ప్రశ్నిస్తున్నారు గ్రామీణ ప్రాంతాలలో కాషన్ డిపాజిట్ రూ.5 వేలు మించరాదని, అర్బన్ ఏరియాలో ఉన్న ప్రైవేటు స్కూళ్లలో ఎంత హైటెక్ హంగులతో ఉన్న




స్కూల్ అయినా ఐదవ తరగతి ఫీజు రూ. 24వేలు, 10వ తరగతి వరకు రూ.30వేలు మించ రాదని కమిటీ స్పష్టం చేసింది అని పేర్కొన్నారు. అదే తరహాలో రూరల్ ఏరియాలో 10వ తరగతి వరకు రూ. 15 వేలు మించరాదని స్పష్టంగా తన నివేదిక ద్వారా ప్రభుత్వానికి ప్రతిపాదించింది. అది కూడా ఆయా స్కూళ్ల ఖర్చుల ఆధారంగా ఫీజులను నిర్ధారించాలని కమిటీ సూచించింది. జిల్లా స్థాయి ఫీజు నియం త్రణ కమిటీ (డిఎస్ఆర్సీ)ని ఏర్పాటు చేయాలని సూచించినప్పటికీ ఇప్పటివరకు అతిగతి లేకుండా పోయింది అంటున్నారు. అంతేకాకుండా ప్రైవేటు స్కూళ్లకు ఫ్యాన్సీ పేర్లు అంటే.. టెక్నో, హైటెక్, మోడరన్, స్మార్ట్, తదితర పేర్లు పెట్టకూడదని చెప్పింది సూచించినప్పటికీ . నేటి కాలంలో ఎక్కడ చూసినా ఈ పేర్లే ట్రెండ్ అవుతున్నాయి అనేది ప్రధాన అంశం. అయినా సరే ప్రభుత్వాలు పట్టించుకోవు ప్రజలు వ్యక్తపరిస్తున్న నిరసన.

# రెండు తులాల బంగారు చైన్ అపహరణ

**కుంటాల/జూన్ 17/తెలంగాణ సేన న్యూస్ :** రెవెన్యూ డివిజన్ కేంద్రమైన భైంసాలో కుంటాల మండలంలోని అంబకంటి గ్రామానికి చెందిన వృద్ధ దంపతులు రాజవ్వ, గోవింద్ లకు ముగ్గురు ఆగంతకులు బురిడి కొట్టించి రెండు తులాల బంగారు చైన్ ను అపహరించుకపోయిన సంఘటన చోటు చేసుకుంది. వృద్ధ దంపతులు తమ సమీప బంధువు ఇంట్లో జరుగుతున్న శుభ కార్యక్రమంలో పాల్గోనేందుకు గాను మంగళవారం మధ్యాహ్నం వేళలో బస్సులో భైంసాకు వచ్చారు. స్థానిక పిప్రి కాలనీ బస్టాండ్ వద్ద బస్సు దిగి కాలనీ వైపు నడుచుకుంటూ వెలుతుండగా అక్కడి మార్గంలో ద్విచక్ర వాహనంపై కాపు కాచి ఉన్న ముగ్గురు ఆగంతకులు వృద్ధ జంటను ఆపి తాము అధికారులమంటూ మాట్లాడారు. చోరిలు అధికమైన దృష్ట్యా బంగారు చైన్ ను మెడలో నుంచి తీసివేసి లోపల పెట్టుకోవాలంటూ సూచించారు. అగంతకులలో ఒకరు ముందుగా వేసుకున్న ప్లాన్ ప్రకారం తాను ధరించిన బంగారు చైన్, రెండు ఉంగరాలను తీసి ఇవ్వగా మిగతా ఇద్దరు అగంతకులు వాటిని పేపర్ పొట్లంలో వేసి ఇచ్చారు. వాటిని తీసుకొని వృద్ధ దంపతుల ముందు నుంచి మూడవ ఆగంతకుడు అక్కడి నుంచి నడుచుకుంటూ ముందుకు వెళ్లిపోయాయి. ఇది చూసిన వృద్ధ దంపతులు నిజమని నమ్మి అగంతకులు చెప్పినట్టే చేసారు. వృద్ధురాలు రాజవ్వ తాను ధరించిన బంగారు చైన్ ను మెడలో నుంచి తీసివేయగా ఆగంతడొకరు తాను పేపర్ పోట్లంలో పెట్టి ఇస్తానని నమ్మించి వృద్ధురాలి నుంచి బంగారు చైను ను తీసుకున్నారు. మరో అగంతకుడు వృద్ధ దం పతులను మాటల్లో పెట్టగా మిగతా అగంతకుడు బంగారు చైన్ ను దాచిపెట్టి ముందుగాను తాను సిద్ధం చేసి ఉంచుకున్న మట్టి పెట్టి చుట్టిన పేపర్ కవర్ ను అందించి సంచిలో వేసుకో వాల్సిగా సూచించారు. దీంతో వృద్ధురాలు అగంతకులు అందించిన మట్టి పేపర్ కవరును సంచిలో వేసుకొని నడుచుకుంటూ బంధువుల ఇంటి వైపు వెళ్లింది. ఇదే సమయంలో ఆ గంతకులు బైక్ పై అక్కడి నుంచి ఉడాయించారు. కొద్ది మేర దూరం వెళ్లిన అనంతరం వృద్ధుడు గోవింద్ పేపర్ పోట్లం తీసి బంగారు చైన్ వేసుకోవాల్సిందిగా భార్య రాజవ్వకు సూ చించారు. వెంటనే వృద్ధురాలి పొట్లం విప్పి చూడగా అందులో బంగారు చైన్ కు బదులుగా మట్టి, చిన్నపాటి కంకర కనిపించడంతో ఖంగుతిని తాము మోసపోయినట్లుగు గుర్తించి లబోదిబోమన్నారు.




రోదిస్తూ తాము మోసపోయిన వైనాన్ని బంధువులకు సమాచారం అందించారు. సంబంధిత సమాచారం అందుకున్న పట్టణ పోలీసులు ఘటన స్థలికి చేరుకొని వృద్ధ దంపతుల నుంచి వివరాలు సేకరించారు. అగంతకుల అచూకి కోసం గాలింపు చర్యలను చేపట్టారు.

# విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

## – ముధోల్ ఎస్సై బిట్ల పెర్సిస్



**ముధోల్: 17జూన్(తెలంగాణ సేన న్యూస్) :** విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ము ధోల్ ఎస్సై బిట్ల పెర్సిస్ అన్నా రు. మంగళవారం మండల కేం ద్రమైన ముధోల్ లోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం లో నూతన విద్యా సంవత్సర టె క్స్ బుక్స్ , యూనిఫాం, నో ట్ పుస్తకాలను విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎస్సై మాట్లాడు తూ.. విద్యా ర్థులు చదువును కష్టపడి చ దివినట్లయితే మంచి ఉ ద్యోగా లు పొందుతారన్నారు. తల్లిదం డ్రులు కన్న కలలను వమ్ము చేయకుండా అనుకున్న లక్ష్యా లను సాధించాలని సూ చించా రు. విద్యార్థులు గుడ్ టచ్ బ్యాడ్ టచ్ పై అవగాహన కలిగి ఉండాలన్నారు అనంతరం కస్తూర్బా గాంధీ పాఠశాల స్పెషల్ ఆఫీ సర్ ఫరత్ బేగం ఎస్సై, మహి ళ కానిస్టేబుల్ రాజమణి లను శాలువాతో ఘనంగా సన్మా నించారు.

# ఇందిరమ్మ ఇళ్ల కు శంకుస్థాపన

## ఎంపీడీవో శివకుమార్



**ముధోల్ జూన్ 17(తెలంగాణ సేన న్యూస్ ) :** రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్లు లబ్ధిదారుల ఇళ్ల స్థలాలలో సోమవారం ముధోల్ మండలంలోని విట్టోలి తాండ, విట్టొలి గ్రామాల్లో ఎంపీడీవో శివకుమార్ ముగ్గు పోసి కొబ్బరికాయకొట్టి పూజా చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో శివ కుమార్ మాట్లాడుతూ...ప్రతి ఇంట్లో ఆర్ సీ సీ పైకప్పు, వంటగది మరియు టైలెట్, సహా దాదాపు 400 నుండి 600 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకోవడానికి అర్హత కలిగిన లబ్దిదారునికి రూ.5 లక్షలు లభిస్తుందన్నారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి అనూష మాట్లాడుతూ గ్రామాల్లో ప్రతీ ఇంటికి తిరిగి ఎలాంటి రాజకీయ ప్రలోభాలు లేకుండా సరైన లబ్దిదారులకు మాత్రమే ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేశామన్నారు. ఎక్కడ కూడా అవకతవకలు జరగకుండా చూసుకున్నామన్నారు. లబ్ధిదారులు సైతం ప్రభుత్వ నిబంధనల ప్రకారమే ఇళ్లు నిర్మించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఏఈ శ్రీకాంత్, పంచాయతీ కార్యదర్శి అనూష, నాయకులు కాలేవర్ దిగంబర్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, లబ్ధిదారులు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ సేన
TELANGANA SENA TELUGU DAILY
తెలుగు దినపత్రిక

బుధవారం 18 -06 - 2025

# ఘనంగా లయన్స్ క్లబ్ ఆఫ్ రామయంపేట్ ప్రమాణ స్వీకారం మహోత్సవం




**తెలంగాణ సేన :** లయన్స్ క్లబ్ ఆఫ్ రామయంపేట్ నూతన కమిటీ ప్రమాణ స్వీకార మహోత్సవం మంగళవారం మెదక్ జిల్లా రామాయంపేట మండల కేంద్రంలో లయన్స్ క్లబ్ ఆఫ్ రామాయంపెట్ అధ్యక్షులు యాదగిరి అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు/. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాస్ట్ డిస్టిక్ గవర్నర్ లయన్ జనార్ధన్ రెడ్డి, ఆధ్వర్యంలో నూతన లయన్స్ క్లబ్ సభ్యుల ప్రమాణస్వీకారం మహోత్సవం నిర్వహించారు ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ ఆఫ్ రామయంపెట్ అధ్యక్షుడు యాదగిరి మాట్లాడుతూ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సేవలను విస్తృత పరుస్తామని, సేవకు ప్రతిరూపం లయన్స్ క్లబ్ అని అన్నారు, నూతనంగా లయన్స్ క్లబ్ లో చేరిన లయన్స్ క్లబ్ సభ్యులకు అభినందనలు తెలిపారు ఈ కార్యక్రమంలో లయన్ చారి,లయన్ నరసింహ రాజు,రీజియన్ చైర్మన్ సంజయ్ గుప్తా, లయన్ నేతి శ్రీనివాస్,లయన్ శ్రీనివాస్ రెడ్డి,లయన్ మద్రి ప్రవీణ్ లయన్ పద్మావతి, పెద్ద ఎత్తున లయన్స్ క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# భూత్కూర్ గ్రామంలో మురికి కాలువలు శుభ్రం చేయించిన పంచాయతీ కార్యదర్శి.



**తెలంగాణ సేన న్యూస్: ప్రతినిధి సంగారెడ్డి జిల్లా**,ఆందోల్ నియోజకవర్గం.వట్ పల్లి మండల్ భూత్కూర్ గ్రామంలో వర్షకాలం రావడంతో దోమలు ముురుగువాసన దాంతో ప్రజలకు తీవ్ర ఇబ్బంది కలుగుతాయని ముందు జాగ్రత్తగా మురికి కాలువలు శుభ్రపరచిన గ్రమ పంచాయతీ కార్యదర్శి. బీరప్ప గ్రామంలోని అన్ని మురికి కాల్వలు శుభ్రపరిచినందుకు గ్రామప్రజలు పంచాయతీ కార్యదర్శికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రైవేటు పాఠశాలలో నర్సరీ ఎల్కేజీ యూకేజీ ల నుంచే దారుణంగా ఫీజులు

### విద్యా వ్యాపారాన్ని అరికట్టాలి

### ప్రైవేటు విద్యా సంస్థల లో ఫీజులు తగ్గించాలి

### ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి పేరబోయిన మహేందర్




**భువనగిరి ప్రతినిధి ,తెలంగాణ సేన న్యూస్ ,జూన్ 17** : ప్రైవేట్ విద్యాసంస్థలలో నర్సరీ, ఎల్కేజీ ,యూకేజీ ల నుంచే దారుణంగా ఫీజులు వసూలు చేస్తున్నారని, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి పేరబోయిన మహేందర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం యాదగిరిగుట్ట మండలం లో ప్రైవేట్ విద్యాసంస్థలలో ఫీజులను తగ్గించాలని, గుర్తింపు లేని పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని కోరుతూ ఎంఈఓ కు వినతిపత్రం సమర్పించారు. ప్రారంభ దశలో ఉన్న చిన్న పిల్లలకే విద్యా సంవత్సరానికి దాదాపు,రూ .20 వేల ఫీజులు తీసుకోవడం పై చర్యలు తీసుకోవాలని కోరారు .సందర్భంగా మహేందర్ మాట్లాడుతూ విద్యాసంస్థలలో పాఠ్యపుస్తకాలు విక్రయించ కూడదని నిబంధనలు ఉన్నా పట్టించుకోకుండా, పాఠ్యపుస్తకాలు అధిక రేట్లకు అమ్ముతున్నారు అని విమర్శించారు .విద్యార్థులు వేసుకునే డ్రెస్సులను సైతం విక్రయిస్తున్నారు, పాఠశాలకు సంబంధించిన ఐడీ కార్డులను ఇతర సామాగ్రి సైతం అత్యధిక రేట్లకు అమ్మడం తో విద్యార్థుల తల్లిదండ్రులకు ఆర్థిక భారం మోయలేకపోతున్నారని. ప్రైవేట్ విద్యా సంస్థలు చేస్తున్నటు వంటి విద్యా వ్యాపారాన్ని అరికట్టాలని డిమాండ్ చేశారు. గుర్తింపు లేని పాఠశాలలపై వెంటనే చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి కంబాల వెంకటేష్ ,నాయకులు అనంతుల నరసింహ,పాకలపాటి రాజు, రావుల శీను,సంగీ అరవింద్, కంబాల రాజు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ వైద్యులను విస్మరించడం తగదు

### డివిజన్ అధ్యక్షులు మోహన్



**బైంసా/జూన్ 17/తెలంగాణ సేన న్యూస్** : గ్రామీణ ఆరోగ్య పరిరక్షణలో ముఖ్యపాత్ర పోషిస్తున్న ఆర్ఎంపి పిపిలను విస్మరించడం తగదని బైంసా డివిజన్ అధ్యక్షులు మోహన్ అన్నారు, మంగళవారం నిర్వహించిన ఆర్ఎంపీల సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడారు, రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో హామీ ఇచ్చిన మేరకు తక్షణమే గ్రామీణ ఆర్ఎంపీ శిక్షణను అందించి ఉపాధి మార్గాలు కల్పించాలని విజ్ఞప్తి చేశారు, శిక్షణను ఉపాధిని అందించకపోవడానికి తోడు టీఎంసీ దాడులు గ్రామీణ ప్రాంతాల్లోని ఆర్ఎంపీలకు తీవ్ర ఆందోళన కలిగిస్తుంది అన్నారు, టీఎంసీ దాడులు నిలిపివేసి తక్షణమే శిక్షణ ప్రక్రియ ప్రారంభించాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు, ఈ సందర్భంగా నిజామాబాద్ జిల్లా డిచ్ పల్లి కి చెందిన ఆర్ఎంపి అశోక్ రాజు పై జరిగిన దాడిని తీవ్రంగా ఖండించారు,ఈ కార్యక్రమంలో బైంసా మండలం ఆర్ఎంపీ అసోసియేషన్ కార్యదర్శి సునీల్, కపిల్, అశోక్, పోశెట్టి, సీనియర్ ఆర్ఎంపీలు పాల్గొన్నారు,

# చెల్పూరు గ్రామంలో రెవిన్యూ సదస్సు

### -387 భూ భారతి ( ఆర్ ఓ ఆర్ ) దరఖాస్తుల స్వీకరణ



తెలంగాణ సేన, హుజురాబాద్ ప్రతినిధి జూన్ 17 : హుజురాబాద్ మండలంలోని ఛెల్పూర్ గ్రామంలో మంగళవారం రెవిన్యూ సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భూ భారతి (ఆర్ ఓ ఆర్)కు సంబంధించి గ్రామస్థుల నుండి మొత్తం 387 అప్లికేషన్లు స్వీకరించారు. ఈ సందర్భంగా హుజురాబాద్ తహశీల్దార్ కనకయ్య పాల్గొని, రైతులు మరియు గ్రామ ప్రజల సమస్యలు, భూముల రికార్డులపై నేరుగా స్పందించారు. రికార్డుల పరిశీలన, పరిష్కార చర్యలు వేగవంతంగా కొనసాగనున్నట్లు తెలిపారు.ప్రజలకు మరింత సౌకర్యంగా సేవలందించేందుకు రెవిన్యూ శాఖ తరఫున ఇలాంటి సదస్సులను గ్రామాల్లో నిర్వహించడం జరుగుతుందని తహశీల్దార్ వెల్లడించారు.

# మంత్రి పొన్నం ప్రభాకర్ ను కలిసిన నర్సంపేట ఆర్టీసీ డిఎం ప్రసూన లక్ష్మి



**నర్సంపేట తెలంగాణ సేన :** నర్సంపేట క్యాంప్ కార్యాలయానికి విచ్చేసిన రవాణా శాఖ మాత్యులు పొన్నం ప్రభాకర్ ని ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి తో మర్యాదపూర్వంగా కలిసి పండ్ల ఫలాలను అందించిన ఆర్టీసీ డీఎం ప్రసూన లక్ష్మి

# జాతీయ స్థాయిలో జిల్లాలోని గ్రామాలు ముందంజలో ఉండేలా చర్యలు

### మండల అభివృద్ధి , పంచాయతీ అధికారులకు ప్రత్యేక శిక్షణ

### 9 ప్రధాన అంశాలపై అవగాహన

### స్థానిక సంస్థలు అదనపు కలెక్టర్ భాస్కరరావు





**భువనగిరి ప్రతినిధి ,తెలంగాణ సేన న్యూస్ ,జూన్ 17 :** జాతీయస్థాయిలో జిల్లాలోని గ్రామాలు ముందంజలో ఉండేలా చర్యలు తీసుకోవాలని, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కరరావు సూచించారు. మంగళవారం కలెక్టరేట్ లో మండల పరిషత్ అభివృద్ధి అధికారులు ,మండల పంచాయతీ అధికారులకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. పంచాయతీ రాజ్ కమిషనర్ , జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు పంచాయతీ అభివృద్ధి సూచిక ( పి ఎ ఐ 2.0)లో పేర్కొన్న అంశాలపై మాట్లాడారు. శిక్షణలో గ్రామీణాభివృద్ధికి సంబంధించి క్రింది తొమ్మిది ప్రధాన అంశాలపై వివరంగా అవగాహన కల్పించబడింది అని పేర్కొన్నారు.

1. పేదరికరహిత జీవనోపాధి కలిగిన
2. ఆరోగ్యకర
3. టీబీ ముక్త
4. త్రాగునీటి సరఫరాలో స్వయం సమృద్ధి
5. శుభ్రమైన హరిత హారం
6. స్వయం సమృద్ధి గల మౌలిక సదుపాయాలు
7. సామాజికంగా న్యాయంగా రక్షణ పొందిన
8. మంచి పాలన కలిగిన
9. మహిళలకు అనుకూలమైన గ్రామపంచాయతీ గా తీర్చిదిద్దేందుకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.

గ్రామ స్థాయిలో మొత్తం 147 సూచికలు (బైనరీ- 65, న్యుమెరిక్ - 82) పై శిక్షణ ఇవ్వబడింది. ఈ శిక్షణ ద్వారా అధికారులకు పంచాయతీ అభివృద్ధి సూచిక అమలు విధానాలపై అవగాహన కల్పించడం జరిగింది. కార్యక్రమంలో జిల్లా పరిషత్ సీఈఓ . శోభారాణి , జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి నాగిరెడ్డి , జిల్లా పంచాయతీ అధికారి సునంద , మిషన్ భగీరథ ఈఈ పి. కరుణాకర్ జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా. మనోహర్ , జిల్లా సంక్షేమ అధికారి నర్సింహారావు , జిల్లా సివిల్ సప్లై అధికారి డి. హరికృష్ణ , డి ఎల్ పి ఓ బి. శ్రీకాంత్ రెడ్డి జిల్లాలోని అన్ని మండలాల ఎంపీడీవోలు , ఎంపీ ఓ లు పాల్గొన్నారు.

## జై గోమాత గోరక్ష జగద్రక్ష ధర్మ రక్ష

# గోమాతను కాపాడాలి సనాతనధర్మాన్ని ప్రేమించాలి...




**తెలంగాణ సేన న్యూస్/హైదరాబాద్ లక్డికాపూల్** వెంకటేశ్వర హొటల్ లో గో సంతతిని రక్షించేందుకు రాజ్యాంగబద్ధమైన ఆర్టికల్ 318 సెక్షన్ 3 లో పొందుపరిచిన గో సేవ అయోగ్ సాధించుటలో ప్రభుత్వాలు కానీ,గో ప్రేమికులు గాని విఫలం చెందినారు భారతదేశంలో అనేక రాష్ట్రాలలో గో సంతతిని రక్షించేందుకు గో సేవ ఆయోగ్ కమిషన్ రేట్ అమల్లో ఉంది.. గోవుల రక్షణ భారాన్ని రాష్ట్ర ప్రభుత్వాలు నిర్వహిస్తున్నాయి. హర్యానా ,ఉత్తరప్రదేశ్, మహారాష్ట్ర, ఝార?ండ్, ఉత్తరాఖండ్, పంజాబ్ మొదలైన రాష్ట్రాల్లో గో సేవ ఆయోగ్ ప్రభుత్వం ద్వారా గో సంరక్షణ కార్యక్రమాలకు శ్రీకారం చుట్టింది. మన ఉభయ తెలుగు రాష్ట్రాల్లో గో సేవ ఆయోగ్ ఆవశ్యకత ఎంతైనా ఉంది.దీని ద్వారా గో రక్షణ, పోషణ, వైద్యము, గో రక్షణకు కావలసిన స్థలము ప్రభుత్వ గుర్తింపు కలుగును. వార్షిక బడ్జెట్లో గో రక్షణ కోసం కేటాయింపులు జరుపబడును. కమిషనర్ మరియు కౌన్సిల్ ఆఫ్ మెంబర్స్ అందరూ కలసి గో రక్షణలో పాల్గొనే అవకాశం కలదు.గోమాతను కాపాడాలి అనే ధార్మిక సంస్థలు గాని, సనాతన ధర్మ ప్రేమికులు గాని, ప్రకృతి ప్రేమికులు గాని మనమందరం కలిసి ప్రభుత్వం మీద ఒత్తిడి తీసుకొచ్చి తెలంగాణ రాష్ట్రంలో గో సేవ ఆయోగ్ సాధించడానికి సహకరిస్తారని ఆశిస్తున్నాము గో రక్షకులు గో సంరక్షకులు గోమాత సంతతి రక్షించే పనిలో ఉన్నారు.గో చట్టాలని మరియు గో సంతతిని కాపాడవలసిన బాధ్యత ప్రభుత్వానిది.గో సేవ ఆయోగ్ చట్టబద్ధం అయితే ప్రభుత్వం బడ్జెట్లో నిధులు సమకూర్చాల్సి ఉంటుంది. గ్రాంట్లు ఇవ్వవలసి ఉంటుంది. రాష్ట్రంలో గోశాలలు ప్రభుత్వం దృష్టిలో రిజిస్టర్ చేయబడతాయి.లోన్ తీసుకునే అవకాశం ఉంటాయి.గో రక్షణ చట్టాలని అమలు చేయవలసిన బాధ్యత గో సేవ అయోగ్ నిర్వహిస్తుంది. చట్ట పరిధిలో రక్షణ చేయగలం కానీ చట్ట వ్యతిరేక చర్యలతో గో సంతతిని కాపాడ లేము.17వ తారీకు గో సంస్మరణ సభలో మనమందరం ఈ విషయాన్ని చర్చించి కార్యాచరణకు నాంది వాక్యం పలుకుదాం. చేయి చేయి కలుపుదాం గోమాతను రక్షించుకుందాం..హిందూ సమాజం అందరం ఐకమత్యంతో పోరాడుదాం. గోమాతకు చట్టబద్ధత కల్పించాలి..

# ప్రణాళికలు రూపొందించుకొని సీజనల్ వ్యాధుల నివారణ కు చర్యలు

### అప్రమత్తతతో ముందస్తు జాగ్రత్త చేపట్టండి

### పారిశుద్ధ్య పనులు నీటిలో క్లోరినేషన్ దోమల నివారణకు ఫాగింగ్

### వైద్య ఆరోగ్యశాఖ పంచాయతీ అధికారులు సమన్వయంతో వ్యాధుల పట్ల అవగాహన సమీక్షా సమావేశంలో

### స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కరరావు

**భువనగిరి ప్రతినిధి, తెలంగాణ సేన న్యూస్, జూన్ 17.** :కాలానుగుణంగా సంక్రమించే వ్యాధుల నివారణకు, ప్రణాళిక రూపొందించుకొని చర్యలు చేపట్టాలని, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కరరావు ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ లో వైద్య ఆరోగ్యశాఖ, మండల పంచాయతీ అధికారులు, మిషన్ భగీరథ ,రెసిడెన్షియల్ పాఠశాలల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. సందర్భంగా మాట్లాడుతూ, వర్షాకాలం సమీపిస్తున్నందున సీజనల్ వ్యాధులు ప్రబలకుండా వచ్చే మూడు నెలలు జాగ్రత్తగా ఉంటూ, ముందస్తు చర్యలు , అవగాహన పెంపొందించాలని సూచించారు. గ్రామాలలో మండల పంచాయతీ అధికారులు, గ్రామ కార్యదర్శులు ప్రజలకు అందుబాటులో ఉంటూ, పరిసరాలలోని పిచ్చి మొక్కలను తొలగించాలని, వాటర్ ఓవర్ హెడ్ ట్యాంకులను ఎప్పటికపుడు శుభ్ర పర్చాలన్నారు. ఎస్సీ, ఎస్టీ , బి.సి మైనారిటీ, కె.జి.బి.వి హాస్టల్ ల లో మంచి నీటి ట్యాంకులను క్లోరినేషన్ చేసి శుభ్రపరచాలన్నారు.ప్రతి శుక్రవారం రోజు ఫ్రై డే-డ్రై డే గా పాటించాలన్నారు . ప్రతి గ్రామాలలో దోమల నివారణ కోసం ఫాగింగ్ స్ప్రే చేయాలన్నారు. ముందస్తుగా ఆయిల్ బాల్స్ ను తయారు చేసి అందుబాటులో ఉంచాలన్నారు. మురుగు నీటి నిల్వ ఉన్న చోట ఆయిల్ బాల్స్ వేయడం ద్వారా దోమల నివారణ అరికట్ట వచ్చన్నారు. వాటర్ ట్యాంకుల పై కప్పు ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు.మెడికల్ సిబ్బంది, మండల పంచాయతీ అధికారులు సమన్వయంతో గ్రామంలో ఎలాంటి సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తగిన చర్యలు చేపట్టాలని తెలిపారు. గ్రామాలలో మంచినీటి సహాయకులు అందుబాటులో ఉండి మంచి నీటిని క్లోరినేషన్ చేసి, ట్యాంకుల లో స్వచ్ఛమైన మంచి నీరును నింపాలన్నారు. ప్రతి గ్రామంలో ఆర్. ఓ ప్లాంట్ ఉన్నందున మంచినీటి కోసం ఆర్. ఓ ప్లాంట్ వాటర్ ను ఉపయోగించు కోవాలన్నారు. రెసిడెన్షియల్ హాస్టల్స్ ఆవరణ పరిధిలో ఉన్న చెత్త , చెదారం ఎప్పటికపుడు శుభ్రపరచలన్నారు. గ్రామాలలో డ్రైనేజ్ పైప్ లీకేజీలు లేకుండా చూడాలన్నారు. వైద్య సిబ్బంది రానున్న మూడు నెలలు సీజనల్ వ్యాధులు ప్రభల కుండా ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. త్రాగు నీటి పరిశుభ్రత , క్లోరినేషన్, పారిశుధ్య నివారణ వంటి అంశాలలో పంచాయతీ అధికారులు, గ్రామ నీటి అధికారులు చురుకుగా వ్యవహరించాలన్నారు. నీటి శాంపిల్ లను పరీక్షించి క్లోరిన్ స్థాయి చూడాలన్నారు. ప్రతి గ్రామంలో అంగన్వాడీ కేంద్రాలలో, ప్రభుత్వ హాస్టల్స్, ప్రాధమిక ఆరోగ్య కేంద్రాల ఆవరణలో పరిశుభ్రత పాటించాలన్నారు. కార్యక్రమంలో జెడ్ పి ,సి.ఈ.ఓ శోభా రాణి , జిల్లా పంచాయతీ అధికారి సునంద , జిల్లా వైద్య శాఖ అధికారి మనోహర్, మిషన్ భగీరథ అధికారి కరుణాకర్, జిల్లా వైద్య అధికారులు, మున్సిపల్ కమిషనర్ లు , ఎం.పి. ఓ లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.




# ఎకరాలతో సంబంధం లేకుండా రైతు భరోసా వేయడం హర్షణియం

### కాంగ్రెస్ పార్టీ నాయకుడు నిమ్మల మధు గౌడ్



**శాలిగౌరారం, జూన్ 16:తెలంగాణ సేన:** ఎకరాలతో సంబంధం లేకుండా భూమి ఉన్న ప్రతి రైతుకు రైతు భరోసా డబ్బులను రైతు ఖాతాలో జమ చేయడం హర్షణీయమని కాంగ్రెస్ పార్టీ మండల నాయకుడు నిమ్మల మధు గౌడ్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ రైతు సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, తుంగతుర్తి నియోజకవర్గంలో ఎమ్మెల్యే మందుల సామే ల్ చేస్తున్న అభివృద్ధి సంక్షేపథకాలే రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు గెలుపొందడం ఖాయం అని ధీమా వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే మందుల సామేల్ ఎదుగుదలను చూసి ప్రతిపక్షాలు జీర్ణించుకోలేకపోతున్నాయన్నారు.

# మెట్ట వరి సాగుతో ఖర్చు తక్కువ దిగుబడి ఎక్కువ




**శాలిగౌరారం,తెలంగాణ సేన: :** మెట్ట వరి సాగుతో ఖర్చు తక్కువ దిగుబడి ఎక్కువ అని డాక్టర్ రెడ్డీస్ ఫౌండేషన్ నల్గొండ ఏరియా మేనేజర్ రుద్రాక్షి సతీష్ అన్నారు. మంగళవారం ఊట్కూరు గ్రామంలో దొంగరి సైదులు వ్యవసాయ క్షేత్రంలో తను నూతనంగా కొనుగోలు చేసిన మల్టీ క్రాప్ ప్లానేటర్ సీడ్ డ్రిల్ సాయంతో వరి విత్తనాలను ఎద పెట్టడం జరిగింది.ఈ సందర్భంగా మేనేజర్ సతీష్ మాట్లాడుతూ మెట్ట వరి సాగుతో పొలాన్ని బురద చేసి గొర్రు కొట్టనవసరం లేదని,కేవలం 3 నుండి 4 సార్లు దుక్కి దునితే సరిపోతుందని అన్నారు. నారుమడిలో నారును పెంచడం అవసరం లేదని,నాటు వేయడానికి కూలీలు కూడా అవసరం లేదని అన్నారు. ఈ పద్ధతిలో దొడ్డు రకాలు అయితే 15 నుంచి 20 కిలోలు, సన్న రకాల అయితే 12 నుండి 15 కిలోలు సరిపోతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఫీల్డ్ ఆఫీసర్ సుల్తాన్ వెంకన్న, జూనియర్ ఫీల్డ్ ఆఫీసర్స్ సాలం నరేష్, బందెల ఉదయ్, రైతులు మొదాల సాంబయ్య,దేవనబోయిన సైదులు,రావుల భాస్కర్,కప్పల సైదులు,కుర్ర రమణమ్మ, కుర్ర లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

# భూ భారతి చట్ట ప్రకారం రైతులకు మేలు

### భూ సమస్య ఉన్న ప్రతి రైతుకు న్యాయం జరుగుతుందని

### రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి



**భువనగిరి ప్రతినిధి, తెలంగాణ న్యూస్, జూన్ 17.** భూ సమస్యల పరిష్కారంలో భాగంగా చట్టప్రకారం రైతులకు మేలు జరుగుతుందని రెవెన్యూ అదన కలెక్టర్ వీరారెడ్డి సూచించారు. మంగళవారం రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సదస్సు లో బాగంగా బీబీనగర్ మండలంలోని గుర్రాలదండి , వలిగొండ మండలంలోని పహిల్వాన్ పురం గ్రామాలలో అదనపు కలెక్టర్ హాజరై , రైతులు ఇచ్చిన దరఖాస్తులను సందర్భంగా రెవెన్యూ అదనపు కలెక్టర్ సదస్సులో హాజరై రైతులతో మాట్లాడి భూ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. భూ సమస్యలు పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. సమస్యలపై రైతులు దరఖాస్తు చేసుకోవాలని, నేరుగా మీ గ్రామాలలో మీ ఇంటి వద్దనే రెవెన్యూ అధికారులు దరఖాస్తులు పరిశీలించి, పరిష్కరిస్తారన్నారు. రైతులు పెండింగ్ లో ఉన్న భూ సమస్యల పై తగిన ఆధారాలతో ప్రభుత్వం నిర్దేశించిన నమూనాలో దరఖాస్తులు సమర్పించాలని రైతులకు సూచించారు. రైతులు ఇచ్చిన దరఖాస్తులను రెవెన్యూ అధికారులు పూర్తిస్థాయిలో విచారణ చేసి తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ప్రతి రైతుకు న్యాయం చేయడానికి రెవెన్యూ అధికారులు చిత్తశుద్ధితో మీ గ్రామాల వద్దనే భూ సమస్యలు పరిష్కరిస్తారన్నారు. భూభారతిలో దరఖాస్తు పెట్టుకుంటే రైతులు అర్జీతోపాటు పాసుపుస్తకం సమస్యలకు సంబంధించిన ఆధారాలను అధికారులకు అందజేయాలని అందజేసిన రోజే రెవెన్యూ అధికారులు మీ గ్రామంలోని పరిశీలించి కోర్టు పరిధిలో ఉన్న అర్జీల మినహా మిగతా వాటిని పరిష్కరిస్తారన్నారు.సదస్సులో సంబంధిత అధికారులు, గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి దామోదర రాజనర్సింహ ను కలిసిన గజ్వేల్ కాంగ్రెస్ నాయకులు



**తెలంగాణ సేన :** రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహను మంగళవారం హైదరాబాద్ లో మర్యాదపూర్వకంగా కలిసిన గజ్వేల్ కాంగ్రెస్ నాయకులు ఈ సందర్భంగా టిపిసిసి రాష్ట్ర కార్యదర్శి నాయిని యాదగిరి మాట్లాడుతూ గజ్వేల్ నియోజకవర్గం అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు మైనంపల్లి హనుమంతరావుతో కలిసి మంత్రి దామోదర రాజనర్సింహ ను కలవడం జరిగిందని గజ్వేల్ ఆర్ అండ్ ఆర్ కాలనీలో సమస్యలు గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ మరియు గజ్వేల్ నియోజకవర్గం లో అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని మంత్రి దామోదర రాజనర్సింహ కు విన్నవించడం జరిగిందని అన్నారు, వారితో పాటు కాంగ్రెస్ పార్టీ మెదక్ జిల్లా అధ్యక్షుడు ఆంజనేయులు గౌడ్, రాష్ట్ర నాయకులు మహిపాల్ రెడ్డి, రఘు వర్ధన్ రెడ్డి, నాగులపల్లి వెంకట్ రెడ్డి, తూప్రాన్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, తూప్రాన్ మండల అధ్యక్షుడు భాస్కర్ రెడ్డి, మహేందర్ రెడ్డి, ములుగు మండల అధ్యక్షుడు శ్రీనివాస్ గుప్తా, మాజీ ఎంపీపీ వెంకట్రామిరెడ్డి, వర్గల్ నరేందర్ రెడ్డి సిద్దిపేట జిల్లా యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు అనిల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# దేశంలోనే 4వ స్థానంలో నిలిచాం : దక్షిణ మధ్య రైల్వే జీఎం అరుణ్ కుమార్ జైన్




**బన్సీలాల్ పేట్, తెలంగాణసేన జూన్ 17 :** రైల్వే ఉద్యోగులు, కార్మికులు అంకితభావంతో పనిచేయడం వల్ల దక్షిణ మధ్య రైల్వే దేశంలోనే నాలుగో స్థానంలో నిలిచి, ఉత్తమ ఫలితాలు సాధించిందని జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్ అన్నారు. దక్షిణ మధ్య రైల్వే ఎంప్లాయిస్ సంఘ్ 113వ జనరల్ కౌన్సిల్ సమావేశం సికింద్రాబాద్ లోని రైల్ కళారంగ్ ఆడిటోరియంలో జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన జిఎం మాట్లాడుతూ భవిష్యత్తులో కూడా ఉద్యోగులు మరింత కష్టపడి పని చేయాలని ఆయన సూచించారు. ఎన్ ఎఫ్ ఐ ఆర్ జాతీయ కార్యదర్శి, దక్షిణ మధ్య రైల్వే ఎంప్లాయిస్ సంఘ్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ మర్రి రాఘవయ్య మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఏకీకృత పెన్షన్ విధానం, కొత్త పెన్షన్ విధానాలను తాము వ్యతిరేకిస్తున్నామని అన్నారు. పాత పెన్షన్ పద్ధతి అమలు చేసే వరకు తాము న్యాయ పోరాటం చేస్తామని అన్నారు. 8వ పే కమిషన్ ప్రకటించిన కేంద్రం ఇప్పటివరకు దానికి చైర్మన్ ను ఎందుకు నియమించలేదని ప్రశ్నించారు. రైల్వేలో కార్మికులకు కనీస వేతనం 60 వేల రూపాయలు ఉండాలని, రైల్వేలో ఖాళీలను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా జూన్ నెలాఖరున పదవీ విరమణ చేయబోతున్న జిఎం అరుణ్ కుమార్ ను ఎంప్లాయిస్ సంఘ్ తరఫున ఘనంగా సన్మానించారు. ఈ సమావేశంలో ప్రిన్సిపల్ చీఫ్ పర్సనల్ ఆఫీసర్ సిద్ధార్థ్ కటి, సంఘ్ సంయుక్త కార్యదర్శి భరణి భాను ప్రసాద్, జోనల్ అధ్యక్షుడు ప్రభాకర్ ఆంద్రుస్, ఎజీఎస్ లు రుద్రారెడ్డి, రవూఫ్, దక్షిణమధ్య రైల్వే లోని అన్ని డివిజన్ల నుండి పెద్ద ఎత్తున ప్రతినిధులు హాజరయ్యారు.

# రేణుకా ఎల్లమ్మ దేవాలయం లో ప్రత్యేక పూజలు



**తెలంగాణసేన :** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజక వర్గం కాచారం (కైలాసపురం)శ్రీ రేణుకా ఎల్లమ్మ ఆలయ ప్రాంగణంలో జేష్ఠమాసం మంగళవారం పురస్కరించుకొని ఆలయ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ వంగపల్లి అంజయ్య స్వామి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు . ఈ కార్యక్రమంలో రాజా మార్కండేయ సినిమా ప్రొడ్యూసర్ సామ శ్రీధర్ దంపతులు, కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలోఅమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు . కార్యక్రమానికి హాజరైన మోటకొండూర్ మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ భాస్కరుని రఘునాథ రాజు దంపతులు అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసిన అనంతరం వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ రంగపల్లి అంజయ్య స్వామి చేతుల మీదుగా సత్కరించబడ్డారు. పూజా కార్యక్రమాలకు హాజరైన భక్తులకు ప్రముఖ మిల్క్ సెంటర్ వ్యాపారి హైదరాబాద్ చంపాపేట వాస్తవ్యులు గార్లపాటి శంకర్ గుప్తా శోభారాణి దంపతుల ఆధ్వర్యంలో అన్నప్రసాధ వితరణ కార్యక్రమం చేశారు. కార్యక్రమంలో శ్రీనివాస్ సత్యవతి దంపతులు, నల్గొండ జిల్లా రజక సంఘం నాయకులు రెడ్డిపల్లి సైదులు దంపతులు, వర్ధమాన నటి దేవి ప్రియ, మార్కండేయ కమిటీ సభ్యులు పార్వతీ సోమరాజులు, ఉప్పల్ ఆర్యవైశ్య సంఘంకిష్టయ్యఉప్పలరాజు, మరియు రఘునాథ పుర వాస్తవ్యులు బెజ్జాల విశ్వనాథం గుప్తా, మార్కండేయ భక్తుడు శ్యామల కిష్టయ్య , ఎల్లారెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు అశోక్ , చంద్రశేఖర్, గిరిపల్లి వాస్తవ్యులు అడగండి శ్రీనివాస్ కుమారుడు ప్రేమ్ కుమార్ , రాజా మార్కండేయ సినిమా మేనేజర్ కాసం రాము దంపతులు, మోట కొండూరు గ్రామపంచాయతీ కార్యదర్శి బుగ్గ శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

# కెవిపిఎస్ వరంగల్ జిల్లా సామాజిక శిక్షణ తరగతులను జయప్రదం చేయండి!

## కరపత్రాల ఆవిష్కరణ

## అరూరి కుమార్ కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి



**నర్సంపేట తెలంగాణ సేన :** కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం వరంగల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఈనెల 22 23 తేదీలలో వరంగల్ లో జిల్లాస్థాయి సామాజిక శిక్షణ తరగతులు జరగబోతున్నాయని ఈ శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి అరూరి కుమార్ పిలుపునిచ్చారు. కెవిపిఎస్ నర్సంపేట డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో,సామాజిక శిక్షణ తరగతుల కరపత్రాలు కార్యాలయంలో ఆవిష్కరణ చేయడం జరిగింది, ఈ సందర్భంగా కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి అరూరి కుమార్ పాల్గొని మాట్లాడుతూ కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం 1998 అక్టోబర్ 2న ఆత్మగౌరవం సమానత్వం కుల నిర్మూలన అనే లక్ష్యాల సాధన కోసం ఒక చారిత్రక అవసరం కా ఏర్పడిందని 27 ఏళ్ల ఉద్యమ ప్రస్థానంలో అనేక సమరశీల పోరాటాలు నిర్వహించింది 2004 నుండి 2013 వరకు సుదీర్ఘంగా ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ చట్టం సాధన కోసం రాష్ట్రంలో 102 సామాజిక ప్రజా సంఘాల ఐక్యం చేసే విషయాల ఐక్య ఉద్యమాన్ని నిర్వహించింది ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ చట్టాన్ని సాధించిందని అన్నారు. నేడు కేంద్రంలో బిజెపి అధికారం వచ్చిన తర్వాత దళితులపై దాడులు రోజురోజు పెరుగుతున్నాయని అదేవిధంగా భారత రాజ్యాంగం బడుగు బలహీన వర్గాల,భావి భారత భవిష్యత్తుఅని, రాజ్యాంగం యొక్క ప్రాధాన్యతని హక్కులని నిర్వీర్యం చేసే కుట్రలు చేస్తున్నారని, రాజ్యాంగ హక్కుల్ని ఉల్లంఘించే విధంగా అనేకమైన విధానాల తో ముందుకొస్తున్నారని భారత రాజ్యాంగాన్ని రక్షించుకునే బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉందని దానికి అనుగుణమైన చైతన్యవంతమైన,ఉద్యమాలు పోరాటాలు చేయడం ఎంతైనా అవసరం ఉందని అన్నారు. దళితులపై బడుగు బలహీన వర్గాలపై కుల దురాహంకార హత్యలు దాడులు కొనసాగుతూనే ఉన్నాయని కులవ్యక్ష అంటరానితనం ఆధునిక పోకడ లతో రోజురోజుకు కొత్త పుంతలు తొక్కుతున్నదని వీటిని అరికట్టేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని అన్నారు ఈ నేపథ్యంలో కెవిపిఎస్ సామాజిక చైతన్య శిక్షణ తరగతులను నిర్వహిస్తుందని ఈ శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ నాయకులు ధార మహేందర్, గణేష్, నర్సింహా రాములు, యాకుబ్ తదితరులు పాల్గొన్నారు.

# "" ఓటు విలువెంత""

నేత గారి రాకకై నడిరోడ్డున
ఎదురు చూసి ఆసుపత్రి బండి లో
అలిసి ఆగిన ప్రాణమంత

జరగమంటూ జాగా కోసం
జగడమాడి జరుపుకున్న
రణంలాంటి రైలు పెట్టెలో
జన జాగారాల యాత్రంత

భరత భూమి స్తన్యమంటి వెలకొనని ఖనిజాలను
కారుచౌకగ కట్టబెడితే
అడగలేక ఆర్పేసిన నా కడుపులో నిప్పు కణికంత

బాధితుడిగా బరితెగించి
న్యాయ దేవత చెంతజేరితే
బంకలాగా ఏళ్ళు సాగిన దొరకలేని న్యాయమంత

ఓటు రోజు సెలవనుకుని
సొల్లు కబుర్లు చెప్పుకుంటూ
సల్లగా నిద్రించిన నా ఒక్కరోజు సుఖమంత

ఎదురొడ్డి ఎలాగోలా ఎన్నుకున్న
ప్రభుత్వాన్నిజి
పదోరోజు పడదోసే
ప్రజాస్వామ్య హంతకుల
నల్లధనపు మూటల్లో చెద పట్టిన నోటంత

కక్కేసిన వాంతిలా అదే
పాత పరిపాలన
మార్చి మార్చి మళ్ళీ తినే కుక్కలాంటి నా బ్రతుకంత.



**నేపా సంతోష్ అచ్యుత్ కుమార్,**
అసిస్టెంట్ ప్రొఫెసర్,
కాళోజి ప్రతిభ పురస్కార గ్రహీత. 8639442397.

# అంబేద్కర్ నగర్ గరీబ్బస్తి ఇందిరమ్మ ఇల్లు అమలు చేస్తాం

## దొంతి హామీ



**నర్సంపేట తెలంగాణ సేన : నర్సంపేట. టౌన్.** సిటిజన్ క్లబ్ ఆవరణలో జరిగిన. 27/6/2025 . మంగళవారం రోజున. ఇందిరమ్మ ఇండ్లునర్సంపేట నియోజకవర్గం.మ్మెల్యే ప్రజాశక్తి యోధుడు దొంతి మాధవరెడ్డి జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో జరుగుతున్న సమావేశం అనంతరం. ఎమ్మెల్యే. ప్రజాశక్తి యోధుడు దొంతి మాధవరెడ్డి. వరంగల్ జిల్లా కలెక్టర్. సత్య శారద . మీటింగ్ అనంతరం. 150 మందికి పైగా అంబేద్కర్ నగర్.గరీబస్తి గుడిసె వాసులు గత ఐదు సంవత్సరాలుగా డిబిడిపిడి ఆధ్వర్యంలో మహిళలతో మేమురాండంఇవ్వడం జరిగింది. దాని అనంతరం ఎమ్మెల్యే స్వయంగా జిల్లా కలెక్టర్ తో. ఎమ్మెల్యే స్వయంగా. జిల్లా కలెక్టర్ గారికి వివరించడం జరిగింది. వరంగల్ రోడ్డు . అయ్యప్ప టెంపుల్.దగ్గర . . అంబేద్కర్ నగర్ . గరీబ్.బస్తి పేరుతో ఐదు సంవత్సరాలు. గుడిసెలు వేసుకుని అనేక ఆటుపోట్లు ఎదుర్కొంటూ జీవనం కొనసాగిస్తున్నారు . వారికి ఇందిరమ్మ ఇండ్లు కేటాయించాలని కలెక్టర్ గారికి ఎమ్మెల్యే వివరించడం జరిగింది కార్యక్రమంలో పాల్గొన్న ఎంఎస్పి, డిబిడిపిఎస్ ఉద్యమ ప్రతినిధులు దళిత రత్న కళ్ళే పెల్లి ప్రణయ్ దీప్ మహాజన సోషలిస్టు పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు అందే రవి%ణదీణూణ% జాతీయ అధ్యక్షులు అందే రవి జలగం బోయిన్ నారాయణ జలగం రమేష్ మునిగయాకోకు దామెర సుధాకర్. బాబు రాజు యాదవ్. రాజ్ కుమార్. రామోజీ వీరేశం నరేష్, ఉప్పన్నయాకయ్యసమ్మక్క సరోజ నసారమ్మ. మమత. సుమలత భద్రమ్మ తదితరులు పాల్గొన్నారు.

# గంగారం మండల కేంద్రంలో యూత్ కాంగ్రెస్ ముఖ్య సమావేశం ఏర్పాటు

**తెలంగాణసేన :** ఈ సమావేశం తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ అభివృద్ధి శిశు సంక్షేమ శాఖ మంత్రివర్యులు శ్రీమతి డాక్టర్ దానసరి అనసూయ సీతక్క గారి ఆదేశాల మేరకు ములుగు జిల్లా యూత్ అధ్యక్షులు ఇస్లార్ ఖాన్ నియోజకవర్గ యుత్ అధ్యక్షులు సుమన్ రెడ్డి ఆదేశాల మేరకు ఈ సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశాన్ని ఉద్దేశించి గంగారం మండలం కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు మాట్లాడుతూ తేదీ 19, 6 ,2025 నా భవిత భారత కాబోయే కేంద్ర ప్రధానమంత్రి అగ్ర నేత రాహుల్ గాంధీ గారి జన్మదిన సందర్భంగా ఈ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ములుగు నియోజకవర్గంలో ఘట్టమ్మ టెంపుల్ నుండి ఇచ్చెర్ల ఫంక్షన్ హాల్ వరకు భారీ ఎత్తున ర్యాలీ నిర్వహించడం జరుగుతుంది. ఈ కార్యక్రమానికి ఏసి రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మరియు రాష్ట్ర యూత్ అధ్యక్షులు రాష్ట్ర యుత్ ప్రధాన కార్యదర్శి ఈ కార్యక్రమంలో పాల్గొంటారు. కనుక గంగారం మండల కాంగ్రెస్ పార్టీ యూత్ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరని మాట్లాడడం జరిగింది. యూత్ కాంగ్రెస్ ముఖ్య సమావేశానికి గంగారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జాడి వెంకటేశ్వర్లు గారు మాజీ జెడ్పిటిసి రమా సురేష్ గారు ఎంపీపీ సువర్ణపాక సరోజన వీరభద్ర పోతయ్య యుత్ ప్రధాన కార్యదర్శి ఈసం అశోక్ గ్రామ పార్టీ యూత్ అధ్యక్షులు ఈసం సురేష్ ఈసం నరేష్ సోలం నాగేంద్రబాబు తాటి వెంకటేశ్వర్లు ప్రశాంత్ రాజేష్ సురేష్ రవి రాహుల్ కృష్ణస్వామి సతీష్ సేవాలాల్ దీపక్ సతీష్ ఆదినారాయణ సుధాకర్ యూత్ నాయకులు పాల్గొన్నారు.

# నూతన ఏసిపి ని కలిసిన స్వచ్ఛంద సంస్థ సమాఖ్య ప్రతినిధులు



**నర్సంపేట తెలంగాణ సేన:** ఈ రోజు నర్సంపేట పట్టణం లోని ఏసిపి కార్యాలయం లో నూతనంగా ఏసిపి గా బాధ్యతలు చేపట్టిన "ఏసిపి పున్నం రవీందర్ రెడ్డి" ని స్థానిక స్వచ్ఛంధ సంస్థల సమాఖ్య ఆధ్వర్యంలో మర్యాద పూర్వకంగా కలిసి శాలువా తో సత్కరించారు.ఈ సందర్భంగా "ఏసిపి పున్నం రవీందర్ రెడ్డి" మాట్లాడుచు స్థానిక స్వచ్ఛంధ సంస్థలు చేపట్టే సేవా కార్యక్రమాలకు తన వంతు పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని తెలియజేశారు. నేటి యువత డ్రగ్స్ మహమ్మారి బారిన పడకుండా, మహిళలు, ఆడపిల్లలు అక్రమ రవాణా బారిన పడకుండా నిరంతర ప్రజా చైతన్య కార్యక్రమాలు స్వచ్ఛంధ సంస్థలు రూపొంది నిర్వహించాలని కోరినారు. మహిళల, ఆడపిల్లల, యువత రక్షణ కొరకు తాను ఎల్లవేళలా అండగా ఉండి చేయూతను అందిస్తానని తెలిపారు.బాల్య వివాహాల నిర్మూలన, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన కొరకు సహకారం అందించి అలాంటి చర్యలకు పాల్పడిన వారి పైన చట్ట పరమైన చర్యలు ఉంటాయని కూడా హెచ్చరించినారు. ఈ కార్యక్రమం లో స్వచ్ఛంధ సంస్థల సమాఖ్య అధ్యక్షులు, ప్రతిభ సంస్థ నిర్వాహకులు, స్వయంకృషి సంస్థ నిర్వాహకులు బెజ్జంకి ప్రభాకర్, ఛాయా సంస్థ నిర్వాహకులు కోట డేవిడ్, స్వచ్ఛంధ వాలంటీర్స్ కాసుల వెంకటాచారి, మొగిలిచర్ల రాము, గన్ మెన్ రమేష్, ఏసిపి ఆఫీస్ సిబ్బంది వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఎనిమిది వేల లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు చిక్కిన పంచాయతీ కార్యదర్శి..



**తెలంగాణ సేన న్యూస్** సంగారెడ్డి జిల్లా బుధేరా గ్రామ పంచాయతీ, మునిపల్లి మండల్ పట్లోళ్ల నాగలక్ష్మి, పంచాయతీ కార్యదర్శి,దవాటర్ సర్వీసింగ్ సెంటర్ షెడ్ను ఏర్పాటు చేయడానికి మరియు ఫిర్యాదుదారుడి ఓపెన్ ప్లాట్కు కొత్త ఇంటి నంబర్ను కేటాయిం చడానికి అనుమతి ఇచ్చినందుకు" ఫిర్యాదుదారుడి నుండి రూ. 8,000/-లంచం డిమాండ్ చేసి స్వీకరించినప్పుడు రెడ్ హ్యాండెడ్గా పట్టుకున్నారు.

# ఇందిరమ్మ లబ్ధిదారులకు, కమిటీ సభ్యులకు, మేస్త్రీలకు అవగాహన సదస్సు...

## ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి కలెక్టర్ సత్యశారద



**నర్సంపేట తెలంగాణ సేన :** వరంగల్ జిల్లా నర్సంపేట నియోజకవర్గ కేంద్రంలో ఇందిరమ్మ లబ్ధిదారులకు , కమిటీ సభ్యులకు, మేస్త్రిలకు నిర్వహించిన అవగాహన సదస్సులో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి , కలెక్టర్ సత్యశారద పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలో నేటికి 3176 ఇండ్లకు మంజూరు పత్రాలు ఇచ్చామని తెలిపారు. మరో 3,000 ఇండ్లు త్వరలో ఇవ్వనున్నట్లు తెలిపారు. ఇండ్ల నిర్మాణానికి మొరం(మట్టి) సమస్య లేకుండా లబ్దిదారులు తహసీల్దార్లకు దరఖాస్తు పెట్టి అనుమతి తీసుకొని మొరం ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. మేస్త్రిలకు అధిక మొత్తంలో ఉపాధి దొరుకుతుందని, వారు కూడా లబ్ధిదారులకు ఇబ్బందులకు గురి చేయకుండా లబ్ధిదారులకు, ప్రభుత్వానికి సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా పలువురు లబ్ధిదారులు మాట్లాడుతూ వెంట వెంటనే విడతల వారీగా బిల్లులు మంజూరు అవుతున్నాయని సంతోషం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి, ఎమ్మెల్యే కి వారు కృతజ్ఞతలు తెలిపారు.

# నూతన కలెక్టర్ ను కలిసిన వర్కింగ్ జర్నలిస్ట్ మీడియా కౌన్సెలింగ్ సభ్యులు



**తెలంగాణ సేన న్యూస్ ప్రతినిధి:** సంగారెడ్డి జిల్లా: నూతన కలెక్టర్ గా నియామకమైన పి ప్రవీణ్య ను వర్కింగ్ జర్నలిస్ట్ వీడియో కౌన్సిలింగ్ ఇస్టేట్ ఇన్చార్జ్ షేక్ మహబూబ్ ఆధ్వర్యంలో ఉదయం సంగారెడ్డి కలెక్టర్ ఛాంబర్ లో మర్యాదపూర్వకంగా కలెక్టర్ ను కలసి పూల బోకే అందజేశారు. బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా కలెక్టర్ కి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్టేట్ ఎగ్జిక్యూటివ్ నెంబర్ తాటికొండ వెంకటేశం ఈశ్వర్ సంగారెడ్డి ప్రెసిడెంట్ లక్ష్మణ్ వర్కింగ్ ప్రెసిడెంట్ జగత్ కృష్ణ వైస్ ప్రెసిడెంట్ శేఖర్ జనరల్ సెక్రెటరీ ఆకాష్ జర్నలిస్టులు సిద్ధ శ్రీనివాస్ మల్లేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# తేనెలో ఉసిరికాయలను నానబెట్టి తింటే కలిగే అద్భుతమైన ప్రయోజనాలు ఇవే..!



శీతాకాలంలో ఉసిరికాయలు అధికంగా లభిస్తాయన్న సంగతి అందరికీ తెలిసిందే. అందుకనే చాలా మంది ఆ సీజన్లో ఉసిరికాయలను కొని వివిధ రకాలుగా నిల్వ చేస్తుంటారు. కొందరు పచ్చడి పెడితే, కొందరు ఉసిరి మురబ్బా వంటివి చేసి నిల్వ చేస్తారు. ఇంకా కొందరు ఉసిరికాయలను తేనెలో నానబెట్టి నిల్వ చేస్తారు. ఇలాంటి ఉసిరికాయలు మనకు బయట మార్కెట్లోనూ లభిస్తాయి. అయితే ఉసిరికాయలను నేరుగా తినడం కన్నా ఇలా తేనెలో నానబెట్టి తింటే ఇంకా ఎక్కువ లాభాలు ఉంటాయని ఆయుర్వేదం చెబుతోంది. తేనెలో నానబెట్టిన ఉసిరికాయలను తింటే అనేక పోషకాలు లభిస్తాయి. పలు వ్యాధుల నుంచి బయట పడవచ్చు. ఇన్ఫెక్షన్లు తగ్గుతాయి. ఈ మిశ్రమాన్ని తీసుకోవడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉంటాయని ఆయుర్వేద వైద్యులు చెబుతున్నారు.

### జీర్ణ వ్యవస్థ పనితీరుకు..

తేనె, ఉసిరికాయ మిశ్రమంలో శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. విటమిన్ సి అధికంగా లభిస్తుంది. ఇది తెల్ల రక్త కణాలను తయారు అయ్యేలా చేస్తుంది. దీంతో శరీర రోగ నిరోధక వ్యవస్థ పటిష్టంగా మారుతుంది. ఈ మిశ్రమంలో యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ వైరల్, యాంటీ మైక్రోబియల్ గుణాలు ఉంటాయి. అందువల్ల ఈ మిశ్రమాన్ని తింటే సీజనల్ వ్యాధుల నుంచి ఉపశమనం లభిస్తుంది. దగ్గు, జలుబు, జ్వరం నుంచి ఉపశమనం లభిస్తుంది. ఇన్ఫెక్షన్లను తగ్గించుకోవచ్చు. వాతావరణం మారినప్పుడు ఈ సమస్యలు రాకుండా నివారించవచ్చు. ఈ మిశ్రమాన్ని తీసుకుంటే జీర్ణాశయ ఎంజైమ్లు ఉత్పత్తి అవుతాయి. ఇవి జీర్ణ వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతాయి. దీంతో అసిడిటీ, కడుపు ఉబ్బరం, మలబద్దకం వంటి జీర్ణ సమస్యలు తగ్గుతాయి. ఫైబర్ అధికంగా ఉంటుంది కనుక జీర్ణ వ్యవస్థ పనితీరు మెరుగు పడుతుంది.

### గుండె ఆరోగ్యానికి..

ఈ మిశ్రమంలో ఫ్లేవనాయిడ్స్, పాలిఫినాల్స్, ఫినోలిక్ సమ్మేళనాలు అధికంగా ఉంటాయి. ఇవి శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్ల మాదిరిగా పనిచేస్తాయి. దీని వల్ల ఫ్రీ ర్యాడికల్స్ నిర్మూలించబడతాయి. ఆక్సీకరణ ఒత్తిడి, వాపులు తగ్గిపోతాయి. ప్రాణాంతక వ్యాధుల నుంచి రక్షణ లభిస్తుంది. ఈ మిశ్రమాన్ని తింటే కణాలకు జరిగే నష్టం నివారించబడుతుంది. దీంతో చర్మం కాంతివంతంగా మారి మృదువుగా ఉంటుంది. ఎల్లప్పుడూ యవ్వనంగా కనిపిస్తారు. ఈ మిశ్రమాన్ని తీసుకోవడం వల్ల శరీరంలోని కొలెస్ట్రాల్ స్థాయిలు నియంత్రణలో ఉంటాయి. రక్త నాళాల్లో ఉండే అడ్డంకులు తొలగిపోతాయి. దీంతో గుండె ఆరోగ్యంగా ఉంటుంది. హార్ట్ ఎటాక్ రాకుండా అడ్డుకోవచ్చు. రక్త సరఫరా మెరుగు పడుతుంది. బీపీ తగ్గుతుంది. హైబీపీ ఉన్నవారికి ఈ మిశ్రమం ఎంతగానో మేలు చేస్తుంది.

### బరువు తగ్గేందుకు..

తేనె, ఉసిరి మిశ్రమాన్ని తింటుంటే విటమిన్ సి సమృద్ధిగా లభించి శిరోజాలు, చర్మం ఆరోగ్యంగా ఉంటాయి. చర్మం ఎల్లప్పుడూ యవ్వనంగా కనిపిస్తుంది. కాంతివంతంగా మారుతుంది. అలాగే శిరోజాలు ఒత్తుగా, దృఢంగా పెరిగి ఆరోగ్యంగా ఉంటాయి. జుట్టు రాలడం తగ్గిపోతుంది. తలలో ఉండే ఇన్ఫెక్షన్తోపాటు చుండ్రు నుంచి ఉపశమనం లభిస్తుంది. అధిక బరువు ఉన్నవారు ఈ మిశ్రమాన్ని తింటుంటే బరువును తగ్గించుకోవచ్చు. ఇది చాలా తక్కువ క్యాలరీలు ఉండే మిశ్రమం. దీన్ని తింటే ఎక్కువ సేపు ఉన్నా ఆకలి వేయదు. కడుపు నిండిన భావనతో ఉంటారు. దీంతో ఆహారం తక్కువగా తింటారు. ఇది బరువు తగ్గేందుకు సహాయం చేస్తుంది. ఈ మిశ్రమాన్ని ఉదయం తింటే రోజంతా శరీరం శక్తి స్థాయిలు అలాగే ఉంటాయి. ఉత్సాహంగా ఉంటారు. యాక్టివ్గా పనిచేస్తారు. ఇలా తేనె, ఉసిరికాయ మిశ్రమం మనకు అనేక అద్భుతమైన ప్రయోజనాలను అందిస్తుంది.

## లక్ష్మణఫలం.. ఇలాంటి ఎన్నో రోగాలను నయం చేసే రామబాణం..!



బాగా అలసిపోయినవారు లక్ష్మణ ఫలం తింటే వెంటనే శక్తిని పుంజుకుంటారు. ఈ పండులో బి విటమిన్లు ఉంటాయి. ఇవి శక్తి ఉత్పత్తిని పెంచుతాయి. దీంతో యాక్టివ్‌గా మారుతారు. లక్ష్మణ ఫలంలో కాల్షియం, ఫాస్ఫరస్ అధికంగా ఉంటాయి. ఇవి ఎముకలను దృఢంగా మారుస్తాయి. దీంతో ఆసీతాఫలం, రామాఫలం లాగే లక్ష్మణ ఫలం కూడా ఉంటుంది. దీనిని ఇంగ్లీష్‌లో ఆనోనా మ్యూరికాటా అని అంటారు. లక్ష్మణ ఫలంలో 12 రకాల క్యాన్సర్ కారక కణాలను నిర్మూలించే ఔషధగుణాలు ఉన్నట్లు పలువురు ఆయుర్వేద వైద్యులు చెబుతున్నారు. లక్ష్మణఫల చెట్టు బెరడు, ఆకులు, విత్తనాలను ఆయుర్వేద వైద్య తయారీలో వాడుతున్నారు. ఈ పండు తరచూ తినటం వల్ల కడుపులో పురుగులను హరిస్తుంది. విష జ్వరాలను తగ్గించుటకు లక్ష్మణ ఫలాలు బాగా ఉపయోగపడతాయి. లక్ష్మణ ఫలం ఆకులతో తలలో పేలను నివారించేందుకు కూడా ఉపయోగిస్తారు. ఇందుకోస లక్షణ ఫలం ఆకులను ముద్దగా చేసి తలకు పట్టించుకుని బాగా మర్దన చేసుకోవడం జరుగుతోంది. పార్శ్వపు నొప్పి, మధుమేహం, మూత్రకోశ వ్యాధుల చికిత్సలో కూడా లక్ష్మణఫలాన్ని వాడుతున్నారు. బాలింతల్లో పాలు వృద్ధి చెందడానికి కూడా లక్ష్మణఫలం తగిన ఫలితాన్ని ఇస్తుందని ఆయుర్వేద వైద్యులు చెబుతున్నారు. ఈ పండ్ల గింజలను పొడిచేసి నీళ్ళలో కలిపి రాసుకుంటే కండరాల నొప్పులు తగ్గుతాయని వినికిడి. విటమిన్ సి, విటమిన్ బీ1, విటమిన్ బీ2 పుష్కలంగా ఈ ఫలాల్లో లభిస్తుందని పలువురి వైద్యుల అభిప్రాయం. ఇంకా.. ఈ పండులో విటమిన్ సీ, విటమిన్ బీ1, విటమిన్ బీ2.. పుష్కలంగా లభిస్తాయట. కండరాల నొప్పి తగ్గడానికి, బాలింతల్లో పాల వృద్ధికి, పార్శ్వపు నొప్పి, షుగర్, మూత్రకోశ వ్యాధుల చికిత్సలోనూ లక్ష్మణఫలాన్ని ఉపయోగిస్తారట. విటమిన్ సి, విటమిన్ బీ1, విటమిన్ బీ2 పుష్కలంగా ఈ ఫలాల్లో లభిస్తుందని పలువురి వైద్యుల అభిప్రాయం.

### నేరేడు పండ్లు, గింజలు తింటే..

## దెబ్బకు షుగర్ కంట్రోల్!



ఆపిల్, నారింజ, అరటి పండ్లు తప్ప మరే ఇతర పండ్లను ఏడాదంతా దొరకవు. ముఖ్యంగా మన దేశంలో పండే సీజనల్ పండ్లలో పోషకాలు పుష్కలంగా ఉంటాయి. అటువంటి వాటిల్లో నేరేడు పండ్లు ముఖ్యమైనవి. వీటిల్లో విటమిన్లు సమృద్ధిగా ఉంటాయి. ఆయుర్వేద నిపుణుల అభిప్రాయం ప్రకారం.. ప్రతి సీజన్‌లో ఆయా కాలాల్లో వచ్చే సీజనల్ పండ్లు మార్కెట్లో దర్శనమిస్తూ ఉంటాయి. అవి ఆయా ప్రత్యేక సీజన్‌లోనే దొరకుతాయి. అంతేగానీ మానకు కావలసినప్పుడు అవి దొరకవు. కాబట్టి ఏడాది పొడవునా దొరకని సీజనల్ పండ్లను ఎక్కువగా తినడం వల్ల పలు ఆరోగ్య సమస్యల నుంచి దూరంగా ఉండొచ్చని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. ఆపిల్, నారింజ, అరటి పండ్లు తప్ప మరే ఇతర పండ్లను ఏడాదంతా దొరకవు. ముఖ్యంగా మన దేశంలో పండే సీజనల్ పండ్లలో పోషకాలు పుష్కలంగా ఉంటాయి. అటువంటి వాటిల్లో నేరేడు పండ్లు ముఖ్యమైనవి. వీటిల్లో విటమిన్లు సమృద్ధిగా ఉంటాయి. ఆయుర్వేద నిపుణుల అభిప్రాయం ప్రకారం.. నేరేడు పండు తినడం ఆరోగ్యానికి చాలా మంచిది. ఇది శరీరాన్ని చల్లగా ఉంచడంలో సహాయపడుతుంది. నేరేడు పండులో విటమిన్ సి, బి12, ఐరన్, యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉన్నాయి. ఖనిజాలు, ఫైబర్‌కు ఇవి మూలం. అందువల్ల ఆహారంలో క్రమం తప్పకుండా చేర్చుకోవడం వల్ల మొత్తం ఆరోగ్యానికి మేలు చేస్తుందని నిపుణులు చెబతున్నారు.

**నేరేడు పండ్లు తినడం వల్ల కలిగే ప్రయోజనాలు ఇవే..**

నేరేడు పండ్లు శరీరానికి చల్లదనాన్ని అందిస్తుంది. ఈ పండును క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు తగ్గుతాయి. నేరేడు పండ్లలో తక్కువ గ్లైసెమిక్ ఇండెక్స్ ఉంటుంది. నేరేడు పండ్లు జీర్ణక్రియను మెరుగుపరుస్తాయి. ఈ పండ్లలో ఆంథోసైనిన్లు ఉంటాయి. ఇవి శరీరంలోని కణాలకు చాలా మంచివని నిపుణులు అంటున్నారు. ఈ పండ్లలో ఐరన్ పుష్కలంగా ఉంటుంది. ఇది రక్త పరిమాణాన్ని పెంచడంలో సహాయపడుతుంది. తద్వారా రక్తహీనతను తొలగిస్తుంది. నేరేడు పండ్లలో కేలరీలు చాలా తక్కువగా ఉండటం వల్ల, బరువు తగ్గాలనుకునే వారికి కూడా ఇవి సహాయపడతాయి. ఎందుకంటే ఇందులో అధిక మొత్తంలో ఫైబర్ ఉంటుంది. ఫలితంగా, దీనిని తిన్న తర్వాత కడుపు నిండినట్లు అనిపిస్తుంది. ఇది అతిగా తినే అలవాటును నియంత్రించడంలో సహాయపడుతుంది. కాబట్టి బరువు తగ్గడంలో సహాయపడుతుంది. ఇందులో యాంటీఆక్సిడెంట్లు, విటమిన్ సి ఉంటాయి. ఇవి చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడతాయి. ఆరోగ్యకరమైన వ్యక్తి రోజులో దాదాపు 200 గ్రాముల వరకు నేరేడు పండ్లు తినవచ్చని నిపుణులు చెబుతున్నారు.

## పట్టు చీర కొనే ఆలోచనలో ఉన్నారా..? అయితే ఈ విషయాలు తప్పక తెలుసుకోండి..!



పట్టు చీర కొనే ఆలోచనలో ఉన్నారా..? అయితే ఈ 5 విషయాలు తప్పక గమనించండి..! బెనారస్ లేదా కాంచీపురం.. ఏ పట్టు చీర కొనేటప్పుడైనా కొన్ని ముఖ్యమైన విషయాలు గమనించకపోతే మోసపోవచ్చు. మంచి నాణ్యమైన చీర ఎంచుకోవాలంటే ముందుగా వాటికి సంబంధించి పూర్తి వివరాలను తెలుసుకోవాలి. ఒక పట్టు చీర నాణ్యత అది నేసిన పట్టు నూలుపై ఆధారపడి ఉంటుంది. అసలైన బెనారస్ చీరలు మల్బెర్రీ సిల్క్ అనే స్వచ్ఛమైన పట్టు నూలుతో చేస్తారు. ఈ నూలు మృదువుగా, మెరిసేలా ఉంటుంది. దీనికి ప్రత్యేక మెరుపు కనిపిస్తుంది. నిజమైన పట్టును గుర్తించడానికి సిల్క్ మార్క్ అనే అధికారిక గుర్తింపు చూసుకోవడం మంచిది. బెనారస్ చీరల ప్రత్యేకత వాటిలోని చక్కటి జరీ డిజైన్. ఇది సాధారణంగా బంగారం లేదా వెండి పూతలు వేసిన దారంపై నేసి ఉంటుంది. నిజమైన జరీ ఉన్న చీరలలో వెండి మీద బంగారు పూత ఉంటుంది. కొన్నిసార్లు రాగి దారంపై పూత వేస్తారు. అయితే తక్కువ ధరల్లో దొరికే చీరలలో నకిలీ జరీ వాడతారు. చీరను వెనుకకు తిప్పి చూడండి. ముందు భాగంలో ఉన్న డిజైన్ అలాగే వెనుకవైపు కనిపిస్తే అది చేతితో నేసిన హ్యాండ్ లూమ్ చీర అవుతుంది.

బెనారస్ చీరలు చాలా ప్రత్యేకమైన చేతితో నేసే పద్ధతితో తయారు చేస్తారు. మెషీన్ పనిలా కాకుండా చేతి పని వల్ల కొద్దిగా తేడా కనిపిస్తుంది. ఇది అసలైనదని చెబుతుంది. ఈ చీరలలో జాలా లేదా జాక్వర్డ్ అనే ప్రత్యేక పద్ధతిని ఉపయోగించి ముఖ్య భాగాల్లో అంచులపై అందమైన డిజైన్లు నేసి ఉంటాయి. స్వచ్ఛమైన పట్టు మెరిసే జరీ వాడటం వల్ల ఈ చీరలు ఇతర పట్టు చీరల కంటే కొంచెం బరువుగా కనిపిస్తాయి. మీ చేతిలో చీరను పట్టుకుని చూసినప్పుడు బరువుగా అనిపిస్తే అది నాణ్యమైన పట్టు చీరే. తక్కువ నాణ్యత ఉన్న చీరలు మృదువుగా, వదులుగా ఉంటాయి. బాగా నేసిన చీరలు నాణ్యతలో మంచి విలువ కలిగి ఉంటాయి. ఒక మంచి పట్టు చీరను తయారు చేయడానికి సమయం, నైపుణ్యం ఖరీదైన పదార్థాలు అవసరం. అందుకే అసలైన పట్టు చీరలకు ధర కూడా ఎక్కువగా ఉంటుంది. చాలా తక్కువ ధరకు దొరికే చీరలు సాధారణంగా కలిపిన పట్టు లేదా కృత్రిమ నూలుతో తయారై ఉంటాయి. మీరు ఎంచుకునే చీరకు సిల్క్ మార్క్ సర్టిఫికేట్ ఉండేలా చూసుకోవాలి. చాలా నమ్మకమైన షాపుల నుండి మాత్రమే కొనడం ఉత్తమం. నకిలీ చీరల నుంచి దూరంగా ఉండటానికి ఇది మంచి మార్గం. ఈ సూచనలు గుర్తుంచుకుంటే.. మీరు అసలైన, నాణ్యమైన, అందమైన పట్టు చీరను సులభంగా ఎంచుకోగలరు.పట్టు చీర కొనే ఆలోచనలో ఉన్నారా..? అయితే ఈ విషయాలు తప్పక తెలుసుకోండి..! పట్టు చీర కొనే ఆలోచనలో ఉన్నారా..? అయితే ఈ 5 విషయాలు తప్పక గమనించండి..! బెనారస్ లేదా కాంచీపురం.. ఏ పట్టు చీర కొనేటప్పుడైనా కొన్ని ముఖ్యమైన విషయాలు గమనించకపోతే మోసపోవచ్చు. మంచి నాణ్యమైన చీర ఎంచుకోవాలంటే ముందుగా వాటికి సంబంధించి పూర్తి వివరాలను తెలుసుకోవాలి.

## 200 డిగ్రీల వేడి నీళ్ల నది.. దిగితే అంతే సంగతులు.. ఎక్కడ ఉందంటే.?







ప్రకృతి మనిషికి ఇచ్చిన గొప్ప వరం నదులు. ప్రపంచ వ్యాప్తంగా చిన్న పెద్ద అనేక నదులున్నాయి. నదుల ఒడ్డున అనేక ప్రఖ్యాత నగరాలు . ప్రముఖ క్షేత్రాలు వెలిశాయి. ఎక్కడ నీరు సమృద్ధిగా లభిస్తుందో.. అక్కడ నాగరికత వెల్లువిరుస్తుందనేది అందరికీ తెలిసిన విషయమే.. ఇక నదులు.. వాటి సోయగాలు మనిషికి ఎప్పుడు ఆనందం కలిగిస్తాయి. కెనడా ప్రపంచంలోనే అత్యంధికంగా నదులు కలిగిన దేశంగా గుర్తింపు పొందింది. కానీ అన్ని నదుల విశిష్టతలను తలదాన్నెలా ఒక నది విశిష్టతను కలిగి ఉంది.. ఆ నదిలో నీరు 24 గంటలూ మరుగుతూనే ఉంటుంది. ఈ బాయిలింగ్ నది ఎక్కడ ఉన్నదో తెలుసా! అమెరికాలో అమెజాన్ ప్రదేశంలోని 'పెరు' దేశంలో మయంటుయాకు ప్రాంతంలో ఒక విచిత్రమైన నదిని కనుగొన్నారు శాస్త్రవేత్తలు. కెనడా ప్రపంచంలోనే అత్యంధికంగా నదులు కలిగిన దేశంగా గుర్తింపు పొందింది. కానీ అన్ని నదుల విశిష్టతలను తలదాన్నెలా ఒక నది విశిష్టతను కలిగి ఉంది.. ఆ నదిలో నీరు 24 గంటలూ మరుగుతూనే ఉంటుంది. ఈ బాయిలింగ్ నది ఎక్కడ ఉన్నదో తెలుసా%ొ%! అమెరికాలో%ొ% అమెజాన్ ప్రదేశంలోని 'పెరు' దేశంలో మయంటుయాకు ప్రాంతంలో ఒక విచిత్రమైన నదిని కనుగొన్నారు శాస్త్రవేత్తలు.

అమెజాన్ ప్రదేశంలోని 'పెరు' దేశంలో మయంటుయా ప్రాంతంలో సముద్ర తీరంలో ఒక విచిత్ర నది ఉంది. ఆ నది నీరు 24 గంటలు వేడిగానే ఉంటుంది. అందుకనే ఈ నదిని "బాయిలింగ్ రివర్" అని అంటారు. ఈ నది అడవి మధ్యన ఉంటుంది.. అమెజాన్ ప్రదేశంలోని 'పెరు' దేశంలో మయంటుయా ప్రాంతంలో సముద్ర తీరంలో ఒక విచిత్ర నది ఉంది. ఆ నది నీరు 24 గంటలు వేడిగానే ఉంటుంది. అందుకనే ఈ నదిని "బాయిలింగ్ రివర్" అని అంటారు. ఈ నది అడవి మధ్యన ఉంటుంది..





అయినా నీరు 200 డిగ్రీల ఉష్ణోగ్రతతో నిత్యం మరిగిపోతూంటుంది. ఈ నదిని 2011 లో కనుగొన్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద థర్మల్ నది దాదాపు నాలుగు మైళ్ళ వరకు వేడిగా ప్రవహిస్తుంది. దాని వెడల్పు వద్ద 80 అడుగులు లోతు వద్ద 16 అడుగులు ఉంటుందని శాస్త్రజ్ఞులు చెప్పారు. అయినా నీరు 200 డిగ్రీల ఉష్ణోగ్రతతో నిత్యం మరిగిపోతూంటుంది. ఈ నదిని 2011 లో కనుగొన్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద థర్మల్ నది దాదాపు నాలుగు మైళ్ళ వరకు వేడిగా ప్రవహిస్తుంది. దాని వెడల్పు వద్ద 80 అడుగులు లోతు వద్ద 16 అడుగులు ఉంటుందని శాస్త్రజ్ఞులు చెప్పారు.

ఈ నదిలో నీరు ఏ కాలమైన వేడిగా ఉంటుందని.. ఏ జంతువు ఈ నీటిలో పడినా బతకడం కష్టం అని అంటున్నారు. ఈ నదిలో నీటితో వంట కూడా చేసుకోవచ్చుట.. ఇలా నీరు ఇంతవేడిగా ఉండడానికి కారణం బహుశా నది అడుగున అగ్ని పర్వతం ఉండి ఉంటుంది అని శాస్త్రజ్ఞులు చెబుతున్నారు. ఈ నదిలో నీరు ఏ కాలమైన వేడిగా ఉంటుందని.. ఏ జంతువు ఈ నీటిలో పడినా బతకడం కష్టం అని అంటున్నారు. ఈ నదిలో నీటితో వంట కూడా చేసుకోవచ్చుట.. ఇలా నీరు ఇంతవేడిగా ఉండడానికి కారణం బహుశా నది అడుగున అగ్ని పర్వతం ఉండి ఉంటుంది అని శాస్త్రజ్ఞులు చెబుతున్నారు.

ఏది ఏమైనా ప్రకృతిపై మనిషి పై చేయి సాధించాను అని భావించినప్పుడల్లా.. ఇదిగో ఈ వింత చూడు.. అని మనిషికి ప్రకృతి సవాల్ విసురుతూనే ఉంటుంది అని కొందరు వ్యాఖ్యానిస్తున్నారు. మీరు 'పెరు' వెళ్తే మాత్రం దీన్ని కచ్చితంగా సందర్శించండి. ఏది ఏమైనా ప్రకృతిపై మనిషి పై చేయి సాధించాను అని భావించినప్పుడల్లా.. ఇదిగో ఈ వింత చూడు.. అని మనిషికి ప్రకృతి సవాల్ విసురుతూనే ఉంటుంది అని కొందరు వ్యాఖ్యానిస్తున్నారు. మీరు 'పెరు' వెళ్తే మాత్రం దీన్ని కచ్చితంగా సందర్శించండి.

## మన దేశంలో ప్రకృతి అందాల మధ్య యోగా సాధనకు బెస్ట్ ప్లేసెస్ ఇవే..















ప్రతి సంవత్సరం జూన్ 21వ తేదీ అంతర్జాతీయ యోగా దినోత్సవంగా జరుపుకుంటారు. కనుక మీరు కూడా మొదటిసారి యోగా సాధన చేయబోతున్నా లేదా క్రమం తప్పకుండా చేయబోతున్నా.. ఈ రోజు భారతదేశంలోని కొన్ని ప్రశాంతమైన , సహజ సౌందర్య ప్రదేశాల గురించి తెలుసుకుందాం.. ఈ ప్రదేశాల్లో యోగా చేయడం ద్వారా శాంతిని పొందుతారు. అంతేకాదు శరీరానికి కూడా మరింత ప్రయోజనకరంగా ఉంటుంది. యోగా ప్రియుల కోసం భారతదేశంలో చాలా అందమైన ప్రదేశాలు ఉన్నాయి. వాటిని అన్వేషించి అక్కడ యోగా సాధన చేయవచ్చు. ఇక్కడ యోగా కూడా నేర్చుకోవచ్చు. అంతేకాదు బిజీ జీవితం నుంచి కొంత సమయం కేటాయించి అంతర్జాతీయ యోగా దినోత్సవం రోజున అనేక యోగాసనాలను సాధన చేయవచ్చు. యోగా సాధన మీ శరీరానికి కూడా ప్రయోజనం చేకూరుస్తుంది. భారతదేశంలో సందర్శించడానికి చాలా ప్రదేశాలు ఉన్నాయి. ఇక్కడ సహజ సౌందర్యాన్ని చూడవచ్చు. అంతేకాదు ఈ ప్రదేశాలు సాహస కార్యక్రమాలకు ఎంతో ప్రసిద్ధి చెందాయి. ఇంట్లో లేదా దగ్గర్లోని పార్కులో యోగా చేయడం ఎవరికైనా విసుగు తెప్పిస్తే.. ఈ యోగా దినోత్సవం రోజున భారతదేశంలోని కొన్ని అందమైన ప్రదేశాలను సందర్శించవచ్చు. పర్వతాలు, చుట్టూ ఉన్న పచ్చదనం అందమైన దృశ్యాలను చూడటంతో పాటు మీరు యోగా చేయగల ప్రదేశాలను ఎంచుకుని ఈ ప్రదేశాలను అన్వేషించవచ్చు.

అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం జూన్ 21న జరుపుకుంటారు. ఎందుకంటే 2014 డిసెంబర్ 11న, జూన్ 21న అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని జరుపుకోవాలనే ప్రతిపాదనను ఐక్యరాజ్య సమితిలోని 177 మంది సభ్యులు ఆమోదించారు. భారతదేశం చేసిన ఈ ప్రతిపాదనను 90 రోజుల్లో ఆమోదించారు. 2014 సెప్టెంబర్ 27న భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఐక్యరాజ్యసమితి సర్వసభ్య సమావేశంలో తన ప్రసంగంలో ప్రపంచ సమాజానికి ఈ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని స్వీకరించాలని విజ్ఞప్తి చేశారు. అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం జూన్ 21న జరుపుకుంటారు. ఎందుకంటే 2014 డిసెంబర్ 11న, జూన్ 21న అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని జరుపుకోవాలనే ప్రతిపాదనను ఐక్యరాజ్యసమితిలోని 177 మంది సభ్యులు ఆమోదించారు. భారతదేశం చేసిన ఈ ప్రతిపాదనను 90 రోజుల్లో ఆమోదించారు. 2014 సెప్టెంబర్ 27న భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఐక్యరాజ్యసమితి సర్వసభ్య సమావేశంలో తన ప్రసంగంలో ప్రపంచ సమాజానికి ఈ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని స్వీకరించాలని విజ్ఞప్తి చేశారు.



రిషికేశ్, ఉత్తరాఖండ్: రిషికేశ్‌ను యోగా రాజధాని అని పిలుస్తారు. గంగా నది ఒడ్డుకు వెళ్లి ఇక్కడ యోగా చేయవచ్చు. అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని కూడా ఇక్కడ జరుపుకుంటారు. దీనికి దేశ, విదేశాల నుంచి ప్రజలు వస్తారు. రిషికేశ్‌లో యోగా నేర్చుకోవాలనుకుంటే.. ఇక్కడ పరమార్థ నికేతన్, శివానంద్ ఆశ్రమం, సాధన మందిరం, హిమాలయ యోగా ఆశ్రమం వంటి కొన్ని ప్రదేశాలు ఉన్నాయి. రిధర్మశాల, హిమాచల్ ప్రదేశ్: హిమాలయాల ఒడిలో ఉన్న ధర్మశాల యోగాకు సరైన ప్రదేశం. ఇక్కడ ప్రశాంతమైన వాతావరణం ధ్యానానికి ఉత్తమమైనది. ధర్మశాలలోని సహజ సౌందర్యాన్ని ఆరాధించడం వల్ల యోగా ఆనందం మరింత పెరుగుతుంది. ఇక్కడ భాగ్సు యోగా సెంటర్, సిద్ధి యోగా, యూనివర్సల్ యోగా సెంటర్, యోగా ఇండియా వంటి కొన్ని ప్రసిద్ధ యోగా కేంద్రాలు ఉన్నాయి. ఇక్కడ యోగా నేర్చుకోవచ్చు. గోవా: యోగాకు గోవా ఉత్తమైంది. గోవాలోని ప్రకృతి సౌందర్యం, బీచ్‌లు పార్టీలకు మాత్రమే కాదు యోగాకు కూడా ఉత్తమమైనవి. ఇక్కడ యోగా నేర్చుకునే అనేక యోగా కేంద్రాలు ఇక్కడ ఉన్నాయి. త్రిమూర్తి యోగా సెంటర్, లోటస్ నేచర్, కేర్, బాంబూ యోగా రిట్రీట్, హిమాలయన్ యోగా వ్యాలీ వంటి అనేక రిట్రీట్‌లు, యోగా కేంద్రాలు గోవాలో ఉన్నాయి.

గోవా: యోగాకు గోవా ఉత్తమైంది. గోవాలోని ప్రకృతి సౌందర్యం, బీచ్‌లు పార్టీలకు మాత్రమే కాదు యోగాకు కూడా ఉత్తమమైనవి. ఇక్కడ యోగా నేర్చుకునే అనేక యోగా కేంద్రాలు ఇక్కడ ఉన్నాయి. త్రిమూర్తి యోగా సెంటర్, లోటస్ నేచర్, కేర్, బాంబూ యోగా రిట్రీట్, హిమాలయన్ యోగా వ్యాలీ వంటి అనేక రిట్రీట్‌లు, యోగా కేంద్రాలు గోవాలో ఉన్నాయి.

కేరళ: కేరళ దాని సహజ సౌందర్యానికి మాత్రమే కాదు ఆయుర్వేద చికిత్స , యోగాకు కూడా ప్రసిద్ధి చెందింది. యోగా ప్రియులకు ఇంతకంటే ప్రశాంతమైన , అందమైన ప్రదేశం మరొకటి ఉండదు. ఈ నగరంలో శివ ఋషి యోగా, ఏకం యోగ శాల, ??ఋషికేశ్ యోగాపీఠ్ వంటి అనేక యోగా కేంద్రాలు ఉన్నాయి, ఇక్కడ ఎవరైనా సరే ఆసక్తి ఉంటే యోగాలో శిక్షణ పొందవచ్చు.

పాండిచ్చేరి: చేయడానికి ప్రశాంతమైన ప్రదేశం కోసం చూస్తున్నట్లయితే.. తమిళనాడులోని పాండిచ్చేరి నగరం ఉత్తమమైనది. పాండిచ్చేరి ఆశ్రమాలు యోగా, ధ్యానానికి ప్రసిద్ధి చెందాయి. ఇక్కడ అనేక రకాల యోగాసనాలు నేర్పించే అనేక శిక్షణా కేంద్రాలు ఉన్నాయి. చందు ఆశ్రమం, తిరుమూలర్ యోగా కేంద్రం, ఆనందమయ యోగా కేంద్రంలో ప్రశాంతంగా యోగా చేయవచ్చు.

ఈ అంతర్జాతీయ యోగా దినోత్సవం నాడు ఇంట్లో లేదా తోటలో యోగా చేయడానికి బదులుగా భారతదేశంలోని 5 అందమైన ప్రదేశాల్లోని అందమైన దృశ్యాలను చూస్తూ యోగా చేయవచ్చు. రిషికేశ్ నుంచి గోవా వరకు, యోగాను సులభంగా నేర్చుకోగల అనేక యోగా శిక్షణా కేంద్రాలు ప్రతిచోటా ఉన్నాయి.

## ఆరోగ్యానికి ఏది మంచిది..? నిపుణులు ఏం చెబుతున్నారు..?

చికెన్ అంటే చాలా మందికి ఇష్టం. మార్కెట్ లో తక్కువ ధరలో దొరికేది బ్రాయిలర్ చికెన్ అయినా.. ఆరోగ్యపరంగా దీనికి తక్కువ మార్కులే వేయాలి. ఇది త్వరగా పెరిగేలా మందులు వాడుతారు. కానీ మన పాత కాలపు నాటుకోడి మాత్రం ఆరోగ్యానికి చాలా మంచిదని పేరు పొందింది. బ్రాయిలర్ చికెన్ తక్కువ ధరలో దొరుకుతుంది. కానీ ఇది కృత్రిమంగా పెరుగుతుంది. దాని పెంపకం సమయంలో హార్మోన్లు, యాంటీబయాటిక్స్ వంటివి ఎక్కువగా వాడతారు. దీని వల్ల దీన్ని తరచుగా తినేవారికి కొలెస్ట్రాల్ పెరగడం, తక్కువ రోగనిరోధక శక్తి, హార్మోన్ల సమతుల్యం కాకపోవడం, బ్యాక్టీరియా ఇన్ఫెక్షన్లు వంటి అనేక ఆరోగ్య సమస్యలు వచ్చే ప్రమాదం ఉంటుంది. నాటుకోడి సహజంగా పెరుగుతుంది. గ్రామీణ ప్రాంతాల్లో స్వేచ్ఛగా తిరుగుతూ పెరిగే ఈ కోడి శరీరానికి శక్తిని ఇస్తుంది. ఇది ఎలాంటి మందులు లేకుండా పెరిగే కోడి. ఆరోగ్యానికి చాలా మంచిది.

నాటుకోడిలో ప్రొటీన్లు అధికం

కొందరికి అవసరమైన తక్కువ కొవ్వు

శరీరం పెరుగుదలకు సాయపడుతుంది

బరువు తగ్గాలనుకునేవారికి ఇది మంచి ఎంపిక

రోగనిరోధక శక్తికి సహాయపడుతుంది

నాటుకోడి మాంసం శరీరానికి అవసరమైన పోషకాలను ఇస్తుంది. ఇది రోగనిరోధక శక్తిని పెంచడంలో సాయపడుతుంది. అలసట తగ్గించి శక్తినిస్తుంది. ఇంకా జీర్ణవ్యవస్థను మెరుగుపరచడంలో ఇది ఉపయోగపడుతుంది. నాటుకోడిలో ఉండే



విటమిన్ డి, కాల్షియం, బీ12 విటమిన్లు వంటి పోషకాల వల్ల

నరాలు బలపడతాయి

ఎముకలు గట్టిగా అవుతాయి

శారీరక శ్రమ తగ్గి శక్తి పెరుగుతుంది

ఆడవారికి, గర్భిణీ స్త్రీలకు నాటుకోడి

నాటుకోడి గుడ్లలో ఉన్న ప్రొటీన్, కాల్షియం గర్భిణీ స్త్రీలకు, వారి కడుపులోని శిశువులకు అవసరమైన పోషకాలను ఇస్తుంది. పురుషుల్లో నరాల బలహీనత, వీర్యం నాణ్యతకు సంబంధించిన



సమస్యలను కూడా తగ్గించడంలో ఇది సహాయపడుతుంది నాటుకోడి ఆరోగ్యానికి మంచిదైనా బీపీ లేదా కొలెస్ట్రాల్ ఉన్నవారు ఎక్కువగా తినకూడదు. వేయించి తినడం కన్నా కూరగా చేసుకుని గ్రిల్ చేసిన రూపంలో తినడం మంచిది. ఎక్కువ నూనె వాడితే దాని ఆరోగ్య ప్రయోజనాలు తగ్గిపోతాయి. ధర పరంగా బ్రాయిలర్ చికెన్ చవకైనా, ఆరోగ్యానికి హానికరం కావచ్చు. నాటుకోడి అయితే ఖరీదైనా, సహజమైన శక్తిని, పోషకాలను అందించే గొప్ప ఆహారం. క్రమం తప్పకుండా సరైన పద్ధతిలో తీసుకుంటే శరీరానికి ఆరోగ్యం, శక్తిని అందించే మంచి ఎంపిక ఇది.

## ఉద్యోగం కావాలంటే 14 రౌండ్లు క్లియర్ చేయాల్సిందే.. వైరల్ అయిన మహిళా ఉద్యోగి పోస్ట్



ఉద్యోగం అనేది ప్రతి ఒక్కరికీ ఓ ఎమోషన్. కష్టపడి చదివి మంచి జీతంతో కూడిన ఉద్యోగం సంపాదించాలని ప్రతి ఒక్కరూ కోరుకుంటారు. అయితే కలల ఉద్యోగం పొందాలంటే 14 రౌండ్లు ఇంటర్వ్యూలో క్లియర్ చేశానని ఓ మహిళా ఉద్యోగి ఇన్‌స్టాలో పోస్ట్ పెట్టింది. అయితే ఈ పోస్ట్ వైరల్ అయ్యింది. కొందరు ఆమెకు మద్దతుగా నిలుస్తుంటే మరికొందరు మాత్రం అన్ని రౌండ్ల ఇంటర్వ్యూ ఏ కంపెనీ చేయదని వాదిస్తున్నారు. ఉద్యోగానికి దరఖాస్తు చేసుకోవడం అనేది ఓ పరుగు పందెంలా ఉంటుంది. ఎందుకంటే కంపెనీలు ఇంటర్వ్యూ రౌండ్ల పేరుతో అనేక అడ్డంకులను సృష్టిస్తాయి. రిక్రూటర్లు తరచుగా ఇంటర్వ్యూలను నిర్వహించడానికి వారి సొంత మార్గాన్ని కనుగొంటారుబీ లెక్కలేనన్ని ప్రశ్నలతో ఇంటర్వ్యూకు వచ్చిన వారిని విసిగిస్తూ ఉంటారు. ఒక మహిళ తన "కలల" ఉద్యోగాన్ని పొందే ముందు 14 రౌండ్ల ఇంటర్వ్యూలను క్లియర్ చేసినట్లు ఇన్‌స్టాలో పోస్ట్ చేసిన తర్వాత ఇంటర్నెట్‌లో ఓ కొత్త చర్చ మొదలైంది. అయితే ఈ పోస్ట్ వైరల్ అవ్వడంతో సదరు ఉద్యోగి ఈ పోస్ట్‌ను డిలీట్ చేసింది. ఆ మహిళ విప్రో క్యాంపస్‌లో తన కొత్త కంపెనీలో గర్వంగా పోజులిచ్చిన ఫోటోలను షేర్ చేసింది. కంపెనీ భవనం, దాని ప్రాంగణంలో సెల్ఫీలతో పాటు తన కొత్త ఉద్యోగానికి రుజువుగా అందిస్తూ తన ఆఫీస్ ఐడి కార్డ్ చిత్రాన్ని కూడా షేర్ చేసింది. ఒక ఫోటోలో ఆమె పెద్ద విప్రో లోగో ముందు నిలబడింది. ఇంటర్వ్యూలో 14 రౌండ్లు క్లియర్ చేసిన తర్వాత చివరకు నేను 'విప్రో'లో 'డెవలపర్' పాత్రకు ఎంపికయ్యాను. ఇప్పుడు నేను నా సొంత కాళ్లపై నిలబడతాను. కలలు అంటే మీరు నిద్రలో చూసేవి కావు. కలలు అంటే మిమ్మల్ని నిద్రపోనివ్వవు అనే క్యాప్షన్‌తో ఇన్‌స్టాలో పోస్ట్ చేసింది. అయితే 14 రౌండ్ల ఇంటర్వ్యూల గురించిన ప్రత్యేక అంశం ట్రోలింగ్‌కు కారణమైంది. చాలామంది ఆమె వాదనలను కూడా వ్యతిరేకించారు. మాజీ విప్రో ఉద్యోగి ఒకరు గరిష్టంగా విప్రో ఉద్యోగానికి 4 నుంచి 5 రౌండ్ల ఇంటర్వ్యూలు ఉంటాయని స్పష్టం చేయగా.. విప్రో హెచ్‌ఆర్‌గా పని చేసిన మరొకరు "విప్రోలో 14 రౌండ్లు? హెచ్‌ఆర్ డిస్కషన్ రౌండ్‌తో సహా గరిష్టంగా నాలుగు రౌండ్లు ఉన్నాయి" పేర్కొన్నారు. మరికొందరు కూడా గరిష్టంగా 4%-%5 రౌండ్ల ఇంటర్వ్యూలు ఉంటాయని చెప్పారు. డెవలపర్ ఉద్యోగం కోసం ఏకంగా 14 రౌండ్ల ఇంటర్వ్యూలా అని కొందరు ఆశ్చర్యం వ్యక్తం చేశారు. అయితే విప్రో డెవలపర్ తన వాదనలపై ఉన్న గందరగోళాన్ని ఇంకా స్పష్టంగా చెప్పలేదు. అయితే సదరు ఉద్యోగి గతంలో బజాజ్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్‌లో ఉద్యోగం చేసి బెంగళూరులో స్థిరపడ్డారు.

## తిరువనంతపురంలో యూకే ఫైటర్ జెట్ అత్యవసర ల్యాండింగ్.. ఎందుకంటే..



ఇదిలా ఉండగా, అహ్మదాబాద్ విమాన ప్రమాదంలో మరణించిన 19 మందిని గుర్తించారు. వారిని పరీక్ష ద్వారా వారిని గుర్తించారు. నమూనా పరీక్ష ఇంకా కొనసాగుతుంది. గుర్తించిన వ్యక్తులు గుజరాత్, మధ్యప్రదేశ్, జస్థాన్ కు చెందినవారు. తిరువనంతపురం విమానాశ్రయంలో బ్రిటిష్ యుద్ధ విమానం అత్యవసరంగా ల్యాండ్ అయింది. 100 నాటికల్ మైళ్ల దూరంలో ఉన్న యుద్ధ నౌక నుండి బయలుదేరిన 35 విమానం తిరువనంతపురంలో ల్యాండ్ అయినట్లు సమాచారం. ఈ సంఘటన నిన్న రాత్రి జరిగింది. సముద్రం అల్లకల్లోలంగా ఉండటం వల్ల విమానం విమానాశ్రయానికి తిరిగి రాలేకపోయింది. ఆ తర్వాత అది తిరువనంతపురం విమానాశ్రయంలో ల్యాండ్ అయింది. ఇంధనం తక్కువగా ఉండటం నిన్న రాత్రి 9.30 గంటల ప్రాంతంలో సురక్షితంగా ల్యాండ్ అయింది. విమానంలో ఒకే ఒక్క పైలట్ ఉన్నట్టు సమాచారం. భారత సైన్యం అనుమతి పొందిన తర్వాత విమానానికి ఇంధనం నింపుతారు. వైమానిక దళం కూడా తనిఖీ చేస్తుంది. రక్షణ శాఖ విధివిధానాలు పూర్తి చేసిన తర్వాత విమానం వెళ్లేందుకు అనుమతి ఇస్తారు. ప్రస్తుతం విమానం డొమెస్టిక్ బేలో ఉందని తెలుస్తోంది.

### 19 మందిని గుర్తించారు.

ఇదిలా ఉండగా, అహ్మదాబాద్ విమాన ప్రమాదంలో మరణించిన 19 మందిని గుర్తించారు. వారిని పరీక్ష ద్వారా వారిని గుర్తించారు. నమూనా పరీక్ష ఇంకా కొనసాగుతుంది. గుర్తించిన వ్యక్తులు గుజరాత్, మధ్యప్రదేశ్, రాజస్థాన్‌కు చెందినవారు. కొంతమంది విదేశీయులను కూడా గుర్తించారు. గుర్తించిన మృతదేహాలను వారి బంధువులకు అప్పగిస్తారు. గుజరాత్‌కు చెందిన పూర్ణిమ పటేల్ మృతదేహాన్ని ఆమె బంధువులకు అప్పగించారు. ఆమె మృతదేహాన్ని దహనం చేశారు. తన కొడుకును కలవడానికి లండన్‌కు బయలుదేరుతుండగా పూర్ణిమ ప్రమాదంలో చిక్కుకుంది.

## భారత్‌లో స్మార్ట్‌గా ఫోన్ల తయారీ



**యాపిల్, సామ్‌సంగ్‌ల నుంచి డిమాండ్**
**కలిసొస్తున్న ఎగుమతులు**
**గ్లోబల్ మార్కెట్‌లో చైనాకు గట్టి పోటీ**
**కౌంటర్‌పాయింట్ తాజా నివేదిక**

స్మార్ట్‌ఫోన్ల తయారీలో భారత్ దూసుకుపోతున్నది. ప్రపంచవ్యాప్తంగా స్మార్ట్‌ఫోన్ల ఉత్పత్తిలో ఎప్పట్నుంచో ముందున్న దేశాలకు సైతం లేని గిరాకీ ఇప్పుడు భారత్‌కు ఉంటున్నది మరి. ఈ క్రమంలోనే ఈ ఏడాది మొదలు ఇప్పటిదాకా గ్లోబల్ స్మార్ట్‌ఫోన్ మాన్యుఫ్యాక్చరింగ్ ఔట్‌పుట్ క్షీణిస్తున్నా.. భారత్‌లో మాత్రం అందుకు భిన్నమైన పరిస్థితులు కనిపిస్తున్నాయి. ఫలితంగా 2025 బిగ్ విన్నర్‌గా ఇండియానే కాగలదన్న విశ్వాసాన్ని ఓ తాజా నివేదిక వెలిబుచ్చింది. కౌంటర్‌పాయింట్ రిసెర్చ్ ఈ రిపోర్టును విడుదల చేసింది. గ్లోబల్ స్మార్ట్‌ఫోన్ మాన్యుఫ్యాక్చరింగ్ అల్లోకేషన్ ట్రాకర్ ప్రకారం ఈ నివేదిక రూపొందింది.

### బడా సంస్థల దన్ను

దేశంలో స్మార్ట్‌ఫోన్ల తయారీ వెనుక యాపిల్, సామ్‌సంగ్‌లే ప్రధానంగా కనిపిస్తున్నాయి. ఇతర దేశాల్లో ఈ ఫోన్లకున్న డిమాండ్.. ఎగుమతులకు దోహదం చేస్తున్నది. ఆయా కంపెనీల స్మార్ట్‌ఫోన్లు భారత్‌లో తయారై విదేశాలకు ఎగుమతి అవుతున్నాయి. ఈ నేపథ్యంలోనే ఈ ఏడాది గ్లోబల్ స్మార్ట్‌ఫోన్ మాన్యుఫ్యాక్చరింగ్ ఔట్‌పుట్ గత ఏడాదితో పోల్చితే 1% పడిపోవచ్చని అంచనాలున్నా.. ప్రపంచ ఉత్పత్తిలో రెండంకెల వృద్ధితో 20 శాతం వాటాను భారత్ సొంతం చేసుకోగలదన్న ఆశాభావం వ్యక్తమవుతున్నది. నిజానికి నిరుడు 4% వృద్ధి నమోదైంది. కానీ అమెరికా ప్రతీకార సుంకాలు, ఇండస్ట్రీలో మందగమనం.. తయారీని ప్రభావితం చేస్తున్నది.

### చైనా, వియత్నాంలలో..

గత ఏడాది ప్రపంచవ్యాప్తంగా తయారైన స్మార్ట్‌ఫోన్లలో 90 శాతానికిపైగా చైనా, భారత్, వియత్నాంలలోనే ఉత్పత్తి అయ్యాయి. ఇందులో భారత్ ఆకర్షణీయమైన వృద్ధిరేటును కనబర్చింది. ఇక ఈ ఏడాది ట్రంప్ టారిఫ్‌లతో చైనాలో స్మార్ట్‌ఫోన్ల తయారీకి ఇబ్బందులు ఎదురవుతున్నాయి. సుంకాల భారం, భయాలతో యాపిల్, సామ్‌సంగ్‌సహా చాలా కంపెనీలు ఆ దేశంలో ఉత్పత్తిని తగ్గించి ప్రత్యామ్నాయంగా భారత్‌ను ఎంచుకుంటున్నాయి. వియత్నాం పరిస్థితి కూడా ఇంచుమించుగా చైనా తరహాలోనే ఉన్నది. దీంతో భారత్‌లో స్మార్ట్‌ఫోన్ల తయారీ ఊపందుకున్నదని కౌంటర్‌పాయింట్ రిసెర్చ్ సీనియర్ అనలిస్ట్ ఇవాన్ లామ్ అన్నారు. కాగా, అంతర్జాతీయంగా ఉన్న సంప్రదాయ ఎలక్ట్రానిక్స్ మాన్యుఫ్యాక్చరింగ్ సర్వీసెస్ (ఈఎంఎస్) దిగ్గజ సంస్థలు భారత్‌లో తమ పెట్టుబడుల్ని కొనసాగిస్తున్నాయని, స్థానిక ఈఎంఎస్ కంపెనీలూ వీటికి తోడవడంతో భారత్‌లో తయారీ ప్రమాణాలు గతంతో పోల్చితే ఎంతో మెరుగయ్యాయని కౌంటర్‌పాయింట్ రిసెర్చ్ సీనియర్ విశ్లేషకుడు ప్రచిర్ సింగ్ అన్నారు.

# స్వల్పంగా దిగి వచ్చిన పసిడి, వెండి ధరలు.. నేడు తెలుగు రాష్ట్రాల్లో ఎలా ఉన్నాయంటే..





భారతీయులకు బంగారానికి అవినావభావ సంబంధం ఉంది. బంగారం నగలు అలంకారానికి మాత్రమే కాదు.. ఆర్థిక భరోసాగా కూడా భావిస్తారు. అందుకనే ప్రతి ఒక్కరూ ఏ చిన్న సందర్భం వచ్చినా శక్తి కొలదీ బంగారం, వెండి వంటి లోహాలను కొనుగోలు చేయడనికి ఆసక్తిని చూపిస్తారు. గత కొంత కాలంగా పసిడి, వెండి లోహాలను మంచి పెట్టుబడిగా భావిస్తున్నారు. దీంతో ఈ లోహాలకు భారీ డిమాండ్ నెలకొంది. అయితే గత కొన్ని రోజులుగా అంతర్జాతీయ మార్కెట్ పరిస్తితులను బట్టి దేశీయంగా బంగారం ధరలు చుక్కలను తాకుతూ దుసుకుపోతున్నాయి. ఈ నేపథ్యంలో ఈ రోజు (జూన్ 16వ తేదీ) సోమవారం బంగారం, వెండి ధరలు ఎలా ఉన్నాయో తెలుసుకుందాం.. భారతీయుల జీవితంలో బంగారం, వెండి లోహాలు కాదు.. అవి కష్ట సమయంలో ఆదుకునే ఆర్థిక భద్రత.. దీంతో పండగలు, పర్వదినాలు, శుభ సందర్భాల్లో ఏ సమయం, ఏ సందర్భంలోనైనా పసిడిని కొనుగోలు చేస్తారు. అందుకనే అంతర్జాతీయంగా ధరలు పెరిగినా.. దేశీయంగా పసిడి ధర ఆల్ టైం హైకి చేరుకున్నా.. బంగారానికి ఉన్న డిమాండ్ ఎప్పుడూ తగ్గదు. అయితే ఇప్పుడు బంగారం కొనాలనుకునే వారికి నిజంగా ఇది షాకింగ్ విషయమే.. ఎందుకంటే బంగారం ధరలు చుక్కలను తాకుతూ పెరిగాయి. ప్రపంచవ్యాప్తంగా నెలకొన్న రాజకీయ అనిశ్చితి, ఇరాన్-ఇజ్రాయెల్ యుద్ధం వంటి పరిస్థితుల ప్రభావంతో బంగారం ధరలు ఆకాశానికి చేరుకున్నాయి. దీని వల్ల సహజంగానే బంగారం ధరలు విపరీతంగా పెరుగుతున్నాయి. గత వారం దేశీయంగా బంగారం ధరలు భారీగా పెరుగుతూ.. లక్షకు పైగా చేరుకున్నాయి. ఇప్పటికే గరిష్ట స్థాయికి పసిడి, వెండి ధరలు చేరుకున్నాయి. ఈ నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ సహా దేశ వ్యాప్తంగా ఉన్న ప్రధాన నగరాల్లో సోమవారం (జూన్ 14వ తేదీ) ధరలు ఎలా ఉన్నాయో తెలుసుకుందాం.. గత నాలుగు రోజుల్లో ఏకంగా రూ. 3750 పెరిగిన బంగారం ధర నేడు స్వల్పంగా తగ్గింది. ఈ నేపథ్యంలో హైదరాబాద్ నగరంలో ప్రస్తుతం 22 క్యారెట్ల పుత్తడి ధర స్వల్పంగా తగ్గి తులం (10 గ్రాములు) రూ.93,190 వద్ద ఉంది. 24 క్యారెట్ల స్వచ్ఛమైన బంగారం ధర తులం రూ.1,01,670 వద్ద ట్రేడవుతోంది. ఇవే ధరలు తెలుగు రాష్ట్రాలలోని ప్రధాన నగరాలైన విజయవాడ, విశాఖ పట్నం, పొద్దుటూరు, రాజమండ్రి, వరంగల్ లో కూడా కొనసాగుతున్నాయి.

### దేశ వ్యాప్తంగా ప్రధాన నగరాల్లో నేటి పసిడి ధరలు

దేశంలో బంగారం ధరలు ప్రపంచ బంగారం ధరలపై ఆధారపడి ఉంటాయి, ద్రవ్యోల్బణం, కేంద్ర బ్యాంకు బంగారు నిల్వ, వడ్డీ రేట్లలో హెచ్చుతగ్గులు, ఆభరణాల మార్కెట్లు వంటి అనేక అంతర్జాతీయ అంశాలపై ప్రభావితం అవుతాయి. దేశ రాజధాని ఢిల్లీలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 1,01,820కు చేరుకుంది. 10 గ్రాముల బంగారం ధర 22 క్యారెట్ల ధర రూ. 93,340 గా ఉంది. దేశ ఆర్థిక రాజధాని ముంబైలో 10 గ్రాముల బంగారం ధర 22 క్యారెట్ల ధర రూ. 93,190లు ఉండగా.. 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,01,670లకు చేరుకుంది. ఇవే ధరలు దేశంలో ప్రధాన నగరాలైన చెన్నై, ముంబై, కోల్‌కతా, బెంగళూరు, కేరళలలో కూడా కొనసాగుతున్నాయి.

### వెండి ధరలు ఎలా ఉన్నాయంటే..

భారతదేశంలో వెండి ధర అంతర్జాతీయ ధరలపై ఆధారపడి ఉంటుంది. డాలర్‌తో పోలిస్తే రూపాయి కరెన్సీ కదలికపై కూడా వెండి ఆధారపడి ఉంటుంది. డాలర్‌తో పోలిస్తే రూపాయి పడిపోతే, అంతర్జాతీయ ధరలు స్థిరంగా ఉంటే వెండి మరింత ఖరీదైనదిగా మారుతుంది. అయితే బంగారం బాటలోనే వెండి నడుస్తూ నేడు స్వల్పంగా తగ్గింది. ఈ రోజు కిలో వెండి ధర వంద రూపాయల మేర తగ్గి రూ. 1,09,900లగా కొనసాగుతోంది. దేశ ప్రధాన నగరాలతో పాటు, తెలుగు రాష్ట్రాల్లో ప్రధాన నగరాల్లో కూడా ఇవే ధరలు కొనసాగుతున్నాయి.

# అదిరిపోయే జియో ఆఫర్.. కేవలం రూ.10తో ప్రతీ రోజు 2.5% డేటా అన్ లిమిటెడ్ కాలింగ్! పూర్తి వివరాలు..




రిలయన్స్ జియో తన 470 మిలియన్లకు పైగా వినియోగదారులకు రూ. 3,599 ధరతో 365 రోజుల వాలిడిటీతో కూడిన ప్రత్యేకమైన వార్షిక ప్లాన్‌ను ప్రవేశపెట్టింది. రోజుకు 2.5% డేటా, అపరిమిత కాల్స్, 100 లు, 90 రోజుల జియోసినిమా ప్రీమియం సబ్‌స్క్రిప్షన్, జియోటీవీ యాక్సెస్ లాంటి ప్రయోజనాలు ఈ ప్లాన్‌లో ఉన్నాయి. డేటా ఎక్కువగా వాడే వారికి ఇది అదిరిపోయే ఆఫర్ అని చెప్పొచ్చు. ప్రతీ రోజు 2.5 జీబీ డేటాతో పాటు అన్‌లిమిటెడ్ కాలింగ్, ఇంకా ఓటీటీ సబ్స్క్రిప్షన్ కూడా ఫ్రీ వస్తుంది. ఈ ఆఫర్ జియో అందిస్తోంది. జస్ట్ రోజుకు రూ.10 కంటే తక్కువ ఖర్చుతో ఈ బెనిఫిట్స్ పొందవచ్చు. బట్ వన్ కండీషన్.. ఏడాది సరిపడా రీఛార్జ్ ఒకేసారి చేయించుకోవాలి. ఆ ప్లాన్ వివరాలు మీకోసం.. 470 మిలియన్లకు పైగా వినియోగదారులతో భారతదేశపు అతిపెద్ద టెలికాం సర్వీస్ ప్రొవైడర్ అయిన రిలయన్స్ జియో, రూ. 3,599 ధరతో విలువైన 365 రోజుల రీఛార్జ్ ప్లాన్‌ను ప్రవేశపెట్టింది. నెలవారీ రీఛార్జ్‌లతో విసిగిపోయిన వినియోగదారులకు ఈ ప్లాన్ బెస్ట్ ఆప్షన్ అని చెప్పవచ్చు. కేవలం ఒక రీఛార్జ్‌తో అపరిమిత కాలింగ్, రోజువారీ డేటా ప్రయోజనాలు, సబ్స్క్రిప్షన్ కూడా అందిస్తుంది. ముఖ్యంగా ఇటీవల మొబైల్ రీఛార్జ్ టారిఫ్‌లు పెరిగిన తర్వాత, లాంగ్-వాలిడిటీ ప్లాన్‌లు ప్రజాదరణ పొందడంతో జియో ఈ ఆఫర్ తీసుకొచ్చింది. జియో వార్షిక ప్లాన్ బహుళ డిజిటల్ ప్రయోజనాలను కలిపి తరచుగా రీఛార్జ్ చేయవలసిన అవసరాన్ని తొలగిస్తుంది.

3,599 జియో ప్లాన్‌తో బెనిఫిట్స్..

3599 జియో ప్రీపెయిడ్ ప్లాన్ పూర్తి 365 రోజుల చెల్లుబాటు

అన్ని నెట్‌వర్క్‌లలో అపరిమిత వాయిస్ కాలింగ్

రోజుకు 100 లు

రోజుకు 2.5% హై-స్పీడ్ డేటా (మొత్తం: సంవత్సరానికి 912.5%)

అర్హత ఉన్న వినియోగదారులకు అపరిమిత 5% డేటా

రోజువారీ డేటా వినియోగాన్ని పోస్ట్ చేయండి: వేగం 64కి తగ్గుతుంది.

ఈ వార్షిక ప్లాన్‌తో జియో ప్రత్యేకమైన యాడ్-ఆన్‌లను కూడా అందిస్తోంది

ఈ ప్లాన్ జియో సినిమా ప్రీమియం (గతంలో హాట్‌స్టార్) కు 90 రోజుల సబ్‌స్క్రిప్షన్‌తో వస్తుంది.

లైవ్ టీవీ, వినోదం కోసం జియో టీవీకి యాక్సెస్

50% ఉచిత నిల్వ

మీరు నెలవారీ రీఛార్జ్ ఒత్తిడిని తగ్గించుకుంటూ తగినంత డేటా, ప్రోత్సాహకాలను పొందాలనుకుంటే, ఈ రూ. 3,599 వార్షిక ప్లాన్ బెస్ట్. ఇది ఏడాది పొడవునా స్ట్రీమింగ్, పని, వినోదం కోసం మొబైల్ డేటాపై ఆధారపడే వినియోగదారులకు ప్రత్యేకంగా ఉపయోగపడుతుంది. పెరుగుతున్న మొబైల్ టారిఫ్‌లు, బండిల్ చేసిన సేవలకు పెరుగుతున్న డిమాండ్ నేపథ్యంలో జియో రూ. 3,599 వార్షిక ప్లాన్ బెస్ట్ అని చెప్పొచ్చు.

# ఎఫ్‌డీ రేట్లు తగ్గాయ్



### సంప్రదాయ డిపాజిటర్లకు నిపుణుల సూచనలేంటి?

ఈ ఏడాది మొదలు ఇప్పటిదాకా రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) ప్రతీ ద్రవ్యసమీక్షలోనూ వడ్డీరేట్లను తగ్గిస్తూనే ఉన్నది. గత మూడు ద్వైమాసిక ద్రవ్యపరపతి విధాన సమీక్షల్లో రెపో రేటును 100 బేసిస్ పాయింట్లు (1 శాతం) తగ్గించింది. ఇటీవలి ద్రవ్యసమీక్షలోనైతే ఒకేసారి 50 బేసిస్ పాయింట్లు (అర శాతం) కోత పెట్టింది. దీంతో బ్యాంకులూ రుణాలపై వడ్డీరేట్లను తగ్గించేస్తున్నాయి. పైగా తాజా ద్రవ్యసమీక్షలో నగదు నిల్వల నిష్పత్తి (సీఆర్ఆర్)ని 1 శాతం తగ్గిస్తున్నట్టు ఆర్బీఐ ప్రకటించింది. ఈ నిర్ణయం బ్యాంకింగ్ వ్యవస్థలోకి అదనంగా రూ.2.5 లక్షల కోట్ల నిధులు వచ్చేలా చేస్తున్నది. ఫలితంగా ఇప్పుడు బ్యాంకులకు నగదు కొరతనే లేకుండా పోతున్నది. దాంతో ఫిక్స్‌డ్ డిపాజిట్ల (ఎఫ్‌డీ)కు అధిక వడ్డీరేట్లు ఇవ్వాల్సిన పరిస్థితి బ్యాంకులకు లేదనే చెప్పొచ్చు. అటుఇటుగా అన్ని బ్యాంకులూ తమ ఎఫ్‌డీలపై వడ్డీరేట్లను సవరిస్తూపోతున్నాయిప్పుడు. ఇప్పటికే ఎఫ్‌డీలపై వడ్డీరేట్లు 30-70 బేసిస్ పాయింట్లు తగ్గాయని ఎస్బీఐ రిసెర్చ్ నివేదిక చెప్తున్నది.

### ఇదీ సంగతి..

ఫిక్స్‌డ్ డిపాజిట్ ఇన్వెస్టర్లు తమ రాబడులు వేగంగా తగ్గిపోతున్నాయన్నది గుర్తుంచుకోవాలి. రెపో రేటు 5.50 శాతానికి దిగింది. గత ఏడాది వరకు ఇది 6.50 శాతంగా ఉండేది. నిజానికి ద్రవ్యోల్బణం ఇప్పుడు ఆర్బీఐ ఆమోదయోగ్య స్థాయికి దిగువనే ఉన్నది. ఈ క్రమంలో జీడీపీ బలోపేతంపైనే ఆర్బీఐ దృష్టి పెడుతుందన్నది ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. దీంతో రాబోయే ద్రవ్యసమీక్షల్లోనూ రెపో రేటు మరింతగా తగ్గే వీలు లేకపోలేదు. ఇదే జరిగితే ఎఫ్‌డీలపై పెట్టుబడులు నిరర్థకమే. ముఖ్యంగా సంప్రదాయ ఇన్వెస్టర్లు, సురక్షిత పెట్టుబడులను ఆశించే సీనియర్ సిటిజన్లకు ఇది ఇబ్బందికరమే. సేవింగ్స్ అకౌంట్లపైనా వడ్డీరేట్లు 2.7 శాతానికి దిగజారిపోయాయి. ఈ నేపథ్యంలో ఎఫ్‌డీలపైనా ఇంచుమించుగా ఇదే స్థాయిలో వడ్డీరేట్లు స్థిరపడే అవకాశాలున్నాయి. మరి నిపుణులు ఏం చెప్తున్నారు.

### ఇప్పుడే త్వరపడాలి

కొన్ని చిన్న ఫైనాన్స్ బ్యాంకులు ఇప్పటికీ ఎఫ్‌డీలపై 8 శాతం, అంతకన్నా ఎక్కువ వడ్డీరేటును ఆఫర్ చేస్తున్నాయి. దీర్ఘకాలిక పెట్టుబడులకు దిగేవారు ఈ బ్యాంకుల్లో తమ నగదును డిపాజిట్ చేసుకోవచ్చు. అయితే డిపాజిట్ ఇన్సూరెన్స్ అండ్ క్రెడిట్ గ్యారంటీ కార్పొరేషన్ (డీఐసీజీసీ) రూ.5 లక్షల కవరేజీకి అనుగుణంగా మీ ఎఫ్‌డీలు ఉండేలా చూసుకోవాలి. అధిక వడ్డీరేట్లకు ఆశపడి ఎక్కువ మొత్తంలో డిపాజిట్లు చేస్తే సదరు బ్యాంకులు ఒకవేళ బోర్డు తిప్పేస్తే రిస్కులో పడుతారు. కనుక అన్నిరకాలుగా ఆలోచించి తగు నిర్ణయం తీసుకోవడం వివేకం. సీనియ ర్ సిటిజన్ల పేరిట ఎఫ్‌డీలు చేసినా అధిక వడ్డీరేట్లను పొందవచ్చు. ఆయా బ్యాంకు లిస్తున్న స్పెషల్ ఎఫ్‌డీలనూ పరిశీలించండి.

### చిన్న చిన్న ఎఫ్‌డీలుగా

డిపాజిటర్లు తమ దగ్గర పెద్ద ఎత్తున నగదు నిల్వలుంటే వాటిని చిన్న చిన్న ఎఫ్‌డీలుగా మదుపు చేయడం తెలివైన పని. సింగిల్ డిపాజిట్ల కంటే మల్టీపుల్ డిపాజిట్లు ఎంచుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. అలాగే ఒకే టెన్యూర్‌పై కాకుండా రకరకాల టెన్యూర్స్‌లో వీటిని డిపాజిట్ చేయడం వల్ల మన అవసరాలకు అనుగుణంగా తిరిగి పొందవచ్చు. లేకపోతే ముందస్తు విత్‌డ్రాలతో జరిమానాలు పడి వడ్డీ లాభాలను కోల్పోవాల్సి వస్తుంది.

### లాంగ్ టర్మ్

చిన్న మొత్తాలను దీర్ఘకాలిక వ్యవధులకు ఫిక్స్‌డ్ చేసుకుంటే లాభదాయకం. 2-3 ఏండ్ల టెన్యూర్‌కు బదులుగా, అంతకంటే ఎక్కువ టెన్యూర్‌ను ఎంచుకొంటే వడ్డీరేట్ల హెచ్చుతగ్గుల నుంచి లబ్ధి పొందవచ్చు.

## పవన్, విజయ్, నితిన్..

# జులై 4న వచ్చేదెవరు?



టాలీవుడ్ లో ఇప్పటికే తెరకెక్కుతున్న వివిధ సినిమాల మేకర్స్.. ఇంకా తమ చిత్రాల రిలీజ్ డేట్స్ విషయంలో ఫుల్ కన్ఫ్యూజన్ లో ఉన్నారని చెప్పడంలో ఎలాంటి డౌట్ అక్కర్లేదు.

టాలీవుడ్ లో ఇప్పటికే తెరకెక్కుతున్న వివిధ సినిమాల మేకర్స్.. ఇంకా తమ చిత్రాల రిలీజ్ డేట్స్ విషయంలో ఫుల్ కన్ఫ్యూజన్ లో ఉన్నారని చెప్పడంలో ఎలాంటి డౌట్ అక్కర్లేదు. అందుకు రకరకాల కారణాలు ఉన్నా.. ఆడియన్స్ మాత్రం విడుదల తేదీ కోసం ఎదురుచూస్తున్నారు. ఎప్పుడెప్పుడు సినిమా చూస్తామా.. అంటూ వెయిట్ చేస్తున్నారు. మరో మూడు రోజుల్లో అంటే జూన్ 12న రిలీజ్ కావాల్సి ఉన్న పవన్ కళ్యాణ్ హరిహర వీరమల్లు మూవీ.. వాయిదా పడిన విషయం తెలిసిందే. సీజీ వర్క్ ఇంకా పెండింగ్ ఉండడంతో తప్పని పరిస్థితుల్లో మరోసారి పోస్ట్ పోన్ చేశారు. ట్రైలర్ రిలీజ్ చేసి విడుదల తేదీని అనౌన్స్ చేస్తామని చెప్పారు. కానీ ఆ డేట్ కోసం ఇంకా నిర్ణయానికి రాలేకపోతున్నారు. %శూ్రీంశీ =ఝుం% - పూజా హెగ్డే హెూమ్ సిక్ రెమెడీ ఏంటో తెలుసా? నిజానికి.. జూన్ 20న కుబేరా.. 27న కన్నప్ప రిలీజ్ లు ఉన్నాయి. ఆ తర్వాత డేట్.. జూలై 4. ఆ రోజే వీరమల్లు రిలీజ్ అవుతుందని రీసెంట్ గా టాక్ వినిపించింది. కానీ అది కూడా డౌటేనని ఇప్పుడు వార్తలు వస్తున్నాయి. అయితే జూలై 4న విజయ్ దేవరకొండ కింగ్ డమ్ సినిమా విడుదల అవ్వాల్సి ఉంది. గౌతమ్ తిన్ననూరి దర్శకత్వం వహిస్తున్న ఆ సినిమా ఇప్పుడు చివరి దశలో ఉంది. దీంతో మూవీని వాయిదా వేసే ఆలోచనలో లేమని నిర్మాత నాగవంశీ రీసెంట్ గా తెలిపారు. ఒకవేళ పవన్ మూవీ డేట్ ఫిక్స్ అయితే అప్పుడు ఆలోచిస్తామని అన్నారు. కానీ వీరమల్లు.. జూలై 4న కూడా ప్రేక్షకుల ముందుకు వచ్చినట్లు కనపడడం లేదు. %శూ్రీంశీ =ఝుం% - రష్మిక 2025లోనూ మ్యాజిక్ చేస్తుందా? అలా అని కింగ్ డమ్ రిలీజ్ కు లైన్ క్లియర్ అయిందనుకుంటే పొరపాటే. ఎందుకంటే ఆ సినిమా ప్రమోషన్స్ ఇంకా స్టార్ట్ అవ్వలేదు. ఒక టీజర్, సాంగ్ తప్ప మరో కంటెంట్ ను రిలీజ్ చేయలేదు. జూలై4కు నెల కన్నా తక్కువ సమయం ఉంది. పాన్ ఇండియా మూవీ కనుక భారీ స్థాయిలో ప్రమోషన్స్ చేపట్టాల్సిందే. మరో ట్విస్ట్ ఏంటంటే.. అనిరుధ్ రవిచందర్ తన బ్యాక్ గ్రౌండ్ స్కోర్ వర్క్ ను పూర్తి చేయలేదట. మరికొద్ది రోజుల్లో ఆయన కంప్లీట్ చేయనున్నారట. అయితే అన్ని అనుకున్నట్లు అయితే.. కింగ్ డమ్ వచ్చేయనుంది. కానీ కాస్త స్పీడ్ గా ప్రమోషన్స్ చేపట్టాలి. ఒకవేళ పోస్ట్ పోన్ అయితే.. నితిన్ తమ్ముడితో వచ్చేందుకు రెడీ అవుతున్నారని టాక్. ఇప్పటికే ఆ సినిమా షూటింగ్ అండ్ వర్క్స్ పూర్తి అయ్యాయని తెలుస్తోంది. దీంతో విజయ్ దేవరకొండ తప్పుకుంటే నితిన్ తమ్ముడు థియేటర్స్ లో సందడి చేయాలని చూస్తున్నారట. మొత్తానికి ఇప్పుడు జూలై 4వ తేదీన పవన్, విజయ్, నితిన్ లో ఎవరు వస్తారనేది క్లారిటీ లేదు. చూడాలి మరి ఏం జరుగుతుందో.

# 'కుబేర' హైప్‌కి కారణం తనేనా?

**తమిళ వెర్సటైల్ స్టార్ ధనుష్ హీరోగా నటించిన ఎమోషనల్ డ్రామా కుబేర.**

**తెలుగులో ధనుష్ నటించిన రెండవ సినిమా ఇది.**



తమిళ వెర్సటైల్ స్టార్ ధనుష్ హీరోగా నటించిన ఎమోషనల్ డ్రామా తెలుగులో ధనుష్ నటించిన రెండవ సినిమా ఇది. సెన్సిబుల్ మూవీస్‌తో దర్శకుడిగా ప్రత్యేక గుర్తింపుని సొంతం చేసుకున్న శేఖర్ కమ్ముల ఈ మూవీని డైరెక్ట్ చేశారు. ఇందులో నేషనల్ క్రష్ రష్మిక హీరోయిన్‌గా నటించగా, కథకు కీలకమైన క్యారెక్టర్‌లో కింగ్ నాగార్జున నటించడం గమనార్హం. ఉత్తరాది మార్కెట్ కూడా దృష్టిలో పెట్టుకుని హిందీ నటులని కూడా కీలక పాత్రల కోసం తీసుకున్నారు. %శూ్రీంశీ =ఝుం% - పూజా హెగ్డే హెూమ్ సిక్ రెమెడీ ఏంటో తెలుసా? ఓ బిచ్చగాడికి ఓ అపర కోటీశ్వరుడికి మధ్య సాగే సమరం నేపథ్యంలోనే ఈ సినిమా ఉంటుందని, బిచ్చగాడుగా ధనుష్, కోటీశ్వరుడిగా కింగ్ నాగార్జున నటిస్తున్నారని, వరిద్దరి క్యారెక్టర్స్ సినిమాకు ప్రధాన హైలైట్‌గా నిలుస్తాయని ప్రచారం జరుగుతోంది. ఇప్పటికే ప్రచార చిత్రాలతో ప్రేక్షకుల్లో ఆసక్తిని రేకెత్తిస్తున్న ఈ మూవీ ఈ నెల 20న భారీ స్థాయిలో పాన్ ఇండియా మూవీగా ఐదు భాషల్లో రిలీజ్ కాబోతోంది. ఇప్పటికే ప్రమోషన్స్ ప్రారంభించిన టీమ్ సినిమాపై అంచనాల్ని పెంచేస్తున్నారు. రష్మిక 2025లోనూ మ్యాజిక్ చేస్తుందా? అయితే సినిమా రిలీజ్ దగ్గరపడుతున్న నేపథ్యంలో ఈ సినిమాపై క్రేజ్ మరింతగా పెరుగుతూ వస్తోంది. మరో విశేషం ఏంటంటే ఈ సినిమా ఆంధ్రా హక్కులను భారీ మొత్తంలో కోట్ చేయడంతో తెలుగు రాష్ట్రాల్లో ఈ మూవీ థియేట్రికల్ బిజినెస్ రికార్డు స్థాయికి చేరుకునే అవకాశం ఉందని ఇండస్ట్రీ వర్గాల కథనం. గతంలో ధనుష్ సినిమాలకు తెలుగు రాష్ట్రాల్లో పెద్దగా హైప్ ఉండేది కాదు. కానీ కు మాత్రం విపరీతమైన హైప్ క్రియేట్ అవుతోంది. బోయపాటిని మలీనేని కొట్టేలా ప్లాన్ చేసాడా! దీనికి ప్రధాన కారణం కింగ్ నాగార్జున అని తెలుస్తోంది. ఇందులో నాగార్జున కీలక పాత్రలో నటించిన విషయం తెలిసిందే. అదే ఈ సినిమాకు తెలుగు రాష్ట్రాల్లో హైప్‌ని, బిజినెస్ పరంగా భారీ క్రేజ్‌ని క్రియేట్ చేసినట్టుగా తెలుస్తోంది. బిజినెస్ పరంగా భారీ క్రేజ్‌ని సొంతం చేసుకున్న ఈ మూవీ ఫలితం విషయంలో అక్కినేని అభిమానులు చాలా కన్ఫిడెంట్‌గా ఉన్నారట. దీనికి తోడు %-%రఘువరన్ బీటెక్%-%, సార్ వంటి సినిమాలతో ధనుష్ కూడా తెలుగులో మంచి మార్కెట్‌ని క్రియేట్ చేసుకోవడం, వీరిద్దరి స్టార్ ఇమేజ్‌కు శేఖర్ కమ్ముల క్రేజ్ కూడా తోడవ్వడంతో %కుబేర షూర్ షాట్ హిట్ అని అంతా ఆశాభావాన్ని వ్యక్తం చేస్తున్నారు. అంతా అనుకున్నట్టుగా జరిగితే ఈ సినిమా వసూళ్ల పరంగా రికార్డులు సృష్టించడం ఖాయం అని ఇన్ సైడ్ టాక్. ప్రీ రిలీజ్ బజ్ పతాక స్థాయికి చేరిన ఈ మూవీ జన్ 20న అంతా ఆశించినట్టుగానే బ్లాక్ బస్టర్ అనిపించుకుంటుందా? అనేది వేచి చూడాల్సిందే.

## రష్మిక 2025లోనూ

# మ్యాజిక్ చేస్తుందా?

**ఇక ఇదే హవాని కొనసాగిస్తూ రష్మిక నంటించిన కూడా రూ.800 కోట్లు రాబట్టడం విశేషం.**





తెలుగులో వరుస క్రేజీ ప్రాజెక్ట్‌లతో నేషనల్ క్రష్‌గా పేరు తెచ్చుకున్న రష్మిక మందన్న గత ఏడాది వరుసగా భారీ బ్లాక్ బస్టర్లని దక్కించుకుని హీరోయిన్‌గా పాన్ ఇండియా సినిమాలతో సరికొత్త రికార్డుల్ని సొంతం చేసుకుంది. ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ నటించిన పాన్ ఇండియా మూవీ పుష్ప 2 వరల్డ్ వైడ్‌గా ఏ స్థాయి సంచలనాలు సృష్టించిందో అందరికి తెలిసిందే. వరల్డ్ వైడ్‌గా ఈ మూవీ దాదాపుగా రూ.1800 కోట్లు రాబట్టి సంచలనం సృష్టించింది. పూజా హెగ్డే హెూమ్ సిక్ రెమెడీ ఏంటో తెలుసా? ఇక ఇదే హవాని కొనసాగిస్తూ రష్మిక నంటించిన కూడా రూ.800 కోట్లు రాబట్టడం విశేషం. విక్కీ కౌశల్ హీరోగా ఛత్రపతి శివాజీ మహారాజ్ తనయుడు శంభాజీ జీవిత కథ ఆధారంగా తెరకెక్కిన ఈ సినిమా దేశ వ్యాప్తంగా సంచలనం సృష్టించింది. వసూళ్ల పరంగా సరికొత్త రికార్డులు నమోదు చేసి రష్మిక కెరీర్‌లో తిరుగులేని సినిమాగా నిలిచింది. ఈ రెండు పాన్ ఇండియా సక్సెస్‌ల తరువాత రష్మిక సింకిందర్ తోనూ ఇదే ఫీట్‌ని రిపీట్ చేస్తుందని అంతా భావించారు కానీ అది జరగలేదు. సల్మాన్ ఖాన్ హీరోగా మురుగదాస్ డైరెక్ట్ చేసిన ఈ మూవీ బాక్సాఫీస్ వద్ద డిజాస్టర్‌గా నిలిచి షాక్ ఇచ్చింది. బోయపాటిని మలీనేని కొట్టేలా ప్లాన్ చేసాడా! ఇదిలా ఉంవటే 2025లో నాలుగు క్రేజీ ప్రాజెక్ట్‌లతో ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. ఇందులో ముందుగా రిలీజ్ అవుతున్న మూవీ. ధనుష్ హీరోగా నటించిన ఈ సినిమాలో నాగార్జున కీలక పాత్ర పోషించారు. ఇప్పటికే అంచనాలు నెలకొన్న ఈ మూవీ జూన్ 20న పాన్ ఇండియా సినిమాగా భారీ స్థాయిలో ఐదు భాషల్లో రిలీజ్‌కు సిద్ధమవుతోంది. దీనిపై రష్మిక భారీ అంచనాలే పెట్టుకుంది. దీని తరువాత రష్మిక మరో క్రేజీ ప్రాజెక్ట్ చేస్తోంది. అదే స్త్రీ, ముంజ్యా, స్త్రీ 2 వంటి బ్లాక్ బస్టర్లని అందించిన మడ్డోక్ ఫిల్మ్స్ ఈ మూవీని నిర్మిస్తోంది. 'సూపర్ హీరో' చిత్రాలు.. అప్ కమింగ్ ప్రాజెక్టులు ఇవే.. అతీంద్రియ శక్తుల నేపథ్యంలో సాగే రొమాంటిక్ కామెడీ ఇది కు దర్శకత్వం వహించిన ఆదిత్య సర్పోత్దార్ దీనికి దర్శకత్వం వహిస్తున్నారు. ఆయుష్మాన్ ఖురానా, నవాజుద్దీన్ సిద్ధిఖీ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఇప్పటికే భారీ హైప్ క్రియేట్ అయిన ఈ సినిమా స్త్రీ 2 తరహాలో బాక్సాఫీస్ వద్ద భారీ వసూళ్లని రాబడుతుందని బాలీవుడ్ వర్గాలు అంచనాలు వేస్తున్నాయి. షూటింగ్ దశలో ఉన్న ఈ మూవీని దీపావళికి రిలీజ్ చేయాలని ప్లాన్ చేస్తున్నారు. కి సునీల్ నారంగ్ రాజీనామా వెనక ఏం జరిగింది? అయితే స్త్రీ 2, ముంజ్యా సినిమాల్లో కామెడీ, హారర్ ప్రధానంగా ప్రేక్షకుల్ని ఎట్రాక్ట్ చేసి ఆ సినిమాలు బాక్సాఫీస్ వద్ద భారీ విజయాలతో పాటు రికార్డు స్థాయి వసూళ్లని రాబట్టడంతో ప్రధాన పాత్ర పోషించాయి. అయితే మాత్రం అలా కాదు అతీంద్రియ శక్తులని ప్రధానంగా చూపిస్తూ ఓ రొమాంటిక్ కామెటీ లవ్ డ్రామాగా తెరకెక్కుతోంది. హారర్ అంశాలు అంతగా లేని...స్త్రీ 2, ముంజ్యాల స్థాయిలో ప్రేక్షకుల్ని ఆకట్టుకోవడం కష్టమనే కామెంట్‌లు వినిపిస్తున్నాయి. తాజా కామెంట్‌ల నేపథ్యంలో కుబేర, లతో ఈ ఏడాది రష్మక మళ్లీ మ్యాజిక్ చేస్తుందా? అన్నది తెలియాలంటే వేచి చూడాల్సిందే.

## రూ. 2400 బిస్కెట్స్ తింటూ ఎంజాయ్ చేస్తున్న టాలీవుడ్ హీరోయిన్





ఈ టైటిల్ చూసి ఒక్కసారి ఉలిక్కిపడి ఉంటారు. ఎంత స్టార్ హీరోయిన్ అయిన కూడా రూ. 2400 బిస్కెట్స్ అంటే గుండెల్లో రైళ్లు పరుగెత్తడం ఖాయం. అయితే ఈ ధర మనదేశంలో కాదులేండి. భారత్‌లో అత్యంత చవకైన ఆహార పదార్థంగా, ప్రతి ఇంట పిల్లలు, పెద్దలు అత్యంత ఇష్టంగా తినే పార్లే జీ బిస్కెట్లు మన దేశంలో కేవలం లో 5 రూపాయలకు దొరుకుతాయి. అయితే బిస్కెట్ ప్యాకెట్ ద్రవ్యోల్బణం పతాక స్థాయికి చేరిన గాజాలో 500 రెట్లు ఎక్కువగా రూ. 2,400కి పెరిగి అది కూడా అత్యంత కష్టంగా లభ్యమవుతున్నది. రీసెంట్‌గా ఓ వ్యక్తి పార్లేజీ బిస్కెట్ ప్యాకెట్‌ను 24 యూరోలకు పైగా(రూ. 2,342) చెల్లించి కొన్నానని తెలిపాడు.ఇప్పుడు అదే బిస్కెట్‌ని పూజా హెగ్డే తింటుంది. తాజాగా విహార యాత్రలో ఉన్న ఈ ముద్దుగుమ్మ పార్లేజీ బిస్కెట్స్ తింటూ కనిపించింది. తాజాగా ఈ భామ చిన్ననాటి జ్ఞాపకాలు షేర్ చేస్తూ పార్లేజీ బిస్కెట్స్ ముంచుకొని తింటున్న వీడియో షేర్ చేసింది. చిన్నతనాన్ని గుర్తుచేసుకుంటున్నా అంటూ పూజా షేర్ చేసిన ఈ వీడియో ఇప్పుడు వైరల్ గా మారింది. ఈ అమ్మడికి పార్టెజీ బిస్కెట్స్ అంత ఇష్టమా అని కొందరు కామెంట్స్ చేస్తున్నారు. పూజా హెగ్గే కెరీర్ పీక్స్ లో ఉన్నప్పుడు అల్లు అర్జున్, జూనియర్ ఎన్టీఆర్, మహేష్ బాబు, ప్రభాస్, రామ్ చరణ్, పవన్ కళ్యాణ్ తదితర తెలుగు స్టార్ నటులందరితోనూ స్క్రీన్ షేర్ చేసుకుంది. కానీ దురదృష్టం కొద్ది గత మూడు సంవత్సరాలుగా పూజా హెగ్డే ఒక్క తెలుగు సినిమాలో కూడా నటించలేదు. వరుసగా హిట్ సినిమాలు, బ్లాక్ బస్టర్లు ఇచ్చిన ఆ నటి ఇప్పుడు చేతిలో ఒక్క తెలుగు సినిమా కూడా లేదు! ఇటీవలే సూర్య హీరోగా నటించిన రెట్రో సినిమాలో హీరోయిన్ గా నటించిన ఈ సినిమా ఆశించిన స్థాయిలో పేక్షకులను ఆకట్టుకోలేక పోయింది.దీంతో పూజా హెగ్డేకి నిరాశే ఎదురైంది. పూజా హెగ్డే హీరోయిన్ గా చేసిన రాధేశ్యామ్, బీస్ట్, ఆచార్య, సిర్కస్, కిసీ కా భాయ్ కిసీ కి జాన్, దేవా రీసెంట్ గా వచ్చిన రెట్రో ఇలా వచ్చిన సినిమాలన్నీ ప్రేక్షకులను నిరాశపరచడంతో ఈ అమ్మడి భవిష్యత్ ప్రశ్నార్థకంగా మారింది. ప్రస్తుతం దళపతి విజయ్ హీరోగా నటిస్తున్న జననాయగన్ సినిమాలో హీరోయిన్ గా నటిస్తుంది. ఈ సినిమా షూటింగ్ ఇటీవలే పూర్తయ్యింది. ఈ చిత్రం విజయం సాధిస్తే పూజా నిలబడుతుంది. లేదంటే ఈ అమ్మడి పరిస్థితి దారుణం అంటున్నారు నెటిజన్స్.

Editor, printed and owned by Bommarboyina Venkanna, Associate Editor K Rajendra Prasad "office: Amber Nagar, Parshigutta, Secundrabad, Cell.no: 099592 36324, 9912824332